Vol. II

No. 3

6th March, 1981.
(Friday)
15 Phalgun, 1902 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 217 |
| Matters Under Rule 329: | |
| (1) Concessions to Students of Drought affected areas. | .. 248 |
| (2) Lay-off in Sirsilk limited. | .. 249 |
| Presentation of Petition: | |
| re: Representation of Harijans of Gootallangalapuram of Srikakulam District. | .. 254 |
| Papers Laid on the Table. | .. 254 |
| Annual Financial Statement (Budget) for 1981-82. | .. 256 |
| Non-official Business: | |
| (a) Non-official Bill: | |
| The Prevention of Mis-appropriation of Public Property Bill, 1981. | .. 268 |
| (b) Non-official Resolutions: | |
| re: (1) Making Rickshaw-pullers, the Owners of Rickshaws | .. 268 |
| re: (2) Remunerative prices for the Agricultural Produce of the Peasents. | .. 281 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1982

## THE
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

### PRINCIPAL OFFICERS

**Speaker:** .. Sri Kona Prabhakara Rao.

**Panel of Chairmen:** ..

1. Sri A. Eswara Reddy.
2. Sri Koratala Satyanarayana.
3. Sri V. Sobhanadreeswara Rao.
4. Sri N. Yetiraja Rao.
5. Smt. Jeevaratnam Naidu.
6. Sri B. Sitaramaiah.

**Secretary:** .. Sri E. Sadasiva Reddy.

**Joint Secretary:** .. Sri D. L. Narasimham.

**Deputy Secretary:** .. Sri M. Ramanadha Sastry.

**Assistant Secretaries:** ..

1. Sri S. Purnananda Sastry.
2. Sri Md. Ghouse Khan.
3. Sri T. L. Balaram.
4. Sri M. Viswanatham.
5. Sri J. V. Ramana Murthy.
6. Sri P. Bashaiah.
7. Sri A. V. G. Krishna Murthy.
8. Sri M. Hanumantha Rao.
9. Sri K. Seshaiah.

**Chief Reporter:** .. Sri Habeeb Abdur Rahman.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Ninth Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 6th March, 1981

The House met at Nine of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Payment of Salaries direct to Teachers Working in Private Colleges

85—

* 4529-Q.—Sri B. Ramasubba Reddy (Kanigiri) :—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to pay salaries direct to the teachers working in the private colleges;

(b) if so, whether the teachers working in the private schools also will be paid directly; and

(c) whether any Management or Associations have protested in this regard ?

(శ్రీ బి. వెంకట్రాంరెడ్డి) :— విద్యాశాఖ మంత్రి (ఎ), (బి) జీతాలు సకాలంలో, పూర్తిగా చెల్లించబడేటట్లు చేసే ఉద్దేశంతో, పూర్తి సహాయం పొందుతున్న పాఠశాలలు, కళాశాలల్లోని సిబ్బందికి బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించే నిమిత్తం విద్యాశాఖ 18-3-1980 తేదీ ఎం.ఎస్. నెం. 226 జి.ఓ.లోను, 28-7-1980 తేదీ ఎం.ఎస్. నెం. 566 జి.ఓ.లోను ఉత్తరువులు జారీచేయడం జరిగింది. అయితే, యాజమాన్యానికి సిబ్బందికి మధ్య ఒప్పందాలు చేసుకునే పద్ధతికి స్వస్తి చెప్పుతూ విద్యాశాఖ 25-2-1981 తేదీ ఎం.ఎస్. నెం. 214 జి.ఓ. లోను 2-3-1981 తేదీ ఎం.ఎస్. నెం. 246 జి ఓ లోను పథకంలో మార్పు చేసింది.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

అంతేకాకుండా, 3-2-1981 తేదీన జి.ఓ. నెం. 257 జి.ఓ.లో ప్రభుత్వం, ఈ పథకాన్ని పాక్షికంగా సహాయంపొందే అంటే 50 శాతం ఉద్యోగాలకు ప్రభుత్వ సహాయం అందుతున్న కాలేజీలకు గూడా వర్తింపచేసింది. ఈ పథకం 1-4-1981 నుండి అమల్లోకి వస్తుంది.

(సి) అవునండీ.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపురం):— బ్యాంకుల ద్వారా నేరుగా డ్రా చేసుకొనే విధానానికి విఘాతం కలిగింది. పది మాసాలకు సరిపోయే జీతాలు మీరు ఇస్తే రెండు మాసాలకు సరిపోయేటు వనరులు మేనేజిమెంటువారు సమకూర్చుకోవాలని జి.వో. వుందని మేనేజిమెంటువారు చెబుతున్నారు. అది వాస్తవమా?

శ్రీ బి. వెంకటారాంరెడ్డి:— అది సరయిన సమాచారము కాదు. మామూలుగా ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చేప్పుడు ఇది మినహాయింపు చేసుకొని ప్రభుత్వ రేట్లపై మినహాయింపు చేసుకొని ఇవ్వడం, ప్రయివేటు సంస్థలు అంతకన్నా ఎక్కువ వసూలుచేయడం వున్నది. జీతాలు ఇచ్చే విషయంలో ఏ విధమైన ఇబ్బంది వుండదు, ఇందుకు ఇదివరకు జి. వో. ను కూడా మోడిఫై చేసి ఇస్యూ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):— ప్రయివేటు రెండు నెలల జీతాలు ఎడ్జస్టు చేయడం లేదు కనుక రెండు నెలల జీతాలు సక్రమంగా అందించటానికి ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి?

శ్రీ బి. వెంకటారాంరెడ్డి:— మేనేజిమెంటు నుండి ఒక ఎగ్రిమెంటు తీసుకోవడం జరిగింది. ఒకవేళ ఎవరైనా ఏ కారణంవల్ల అయినా రెమిట్ చేయకపోతే నిర్దిష్టమైన చర్య తీసుకోవటానికి జి. వో. వుంది.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (నాగర్ కర్నూలు):— ఉపాధ్యాయుల చిరకాల వాంఛను నెరవేర్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. వారి ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తారా?

శ్రీ బి. వెంకటారాంరెడ్డి:— గౌరవసభ్యుల సహాయ సహకారాలతో తప్పకుండా పరిష్కరిస్తాము.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):— వారు చేసిన జి. వో. చేసిన కాపీ టేబుల్ మీద పెట్టించాలని కోరుతున్నాను. ప్రయివేటు మేనేజిమెంటువారు ఒక ఎగ్రిమెంటు వ్రాసి ఇవ్వాలనే పదతి పెట్టారు, అరవ రూలులో Acquisition and disposal immovable property అని పెట్టారు. ఏమి వుంచుకోటానికి వీలులేదు. అలాగే క్లాజు 11 లో Taking part in strikes and demonstrations banned అని పెట్టారు. అంటే ఏ సమస్య మీదా వారు స్ట్రయిక్ చేయటానికి వీలులేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా లేని రిస్ట్రిక్షన్స్ పెట్టారు. వాటిని ఉపాధ్యాయులు వ్యతిరేకించారు, ఇప్పుడు ఆ ఎగ్రిమెంటు అమలులో వున్నదా, రద్దు చేశారా?

శ్రీ బి. వెంకటాం్రంరెడ్డి :—వారి చేసిన జి. వో. సభముందు పెట్టటానికి అభ్యంతరం లేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు ఎగ్రిమెంటు కాదు. కోడ్ ఆఫ్ కాండక్టు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ప్రభుత్వోద్యోగులకు ఎలా వున్నదో అదే విధంగా వర్తింపచేశాము. ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉపాధ్యాయ ప్రతినిధులతో చర్చించి చేయడం జరిగింది.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల) :—ప్రయివేటు మేనేజిమెంటువారు ఎక్విలెన్స్‌లో చేసే జీతం కన్నా చేతికి తక్కువ ఇస్తున్నట్లుగా ప్రభుత్వదృష్టికి వచ్చిందా అటువంటివాటిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

శ్రీ బి. వెంకటాం్రంరెడ్డి :—గౌరవసభ్యులు చెప్పినట్లు కొన్ని ప్రయివేటు సంస్థలలో వున్న మాట వాస్తవమే. అలాంటి పరిస్థితి రాకుండా వుండటానికి నిర్దిష్టమైన చర్య తీసుకోవడం జరిగింది. ఒకవేళ గౌరవసభ్యులదృష్టిలో అలాంటి ఇన్‌స్టిట్యూషన్స్ వుంటే నా దృష్టికి తీసుకువస్తే పటిష్టమైన చర్య తీసుకుంటాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్):— గ్రాంటు ఇవ్వని ప్రైవేటు పాఠశాలల్లో జీతాలు ఇవ్వకపోతే వాటి రికగ్నిషన్ రద్దు చేస్తారా?

శ్రీ బి. వెంకటాం్రంరెడ్డి :— అలాంటి ఫిర్యాదులు వచ్చిన వాటిలో కొన్నిటికి రికగ్నిషన్ రద్దుచేయడం, కొన్నిటికి రద్దుచేస్తామని నోటీసు ఇవ్వడం జరిగింది. ఏ చర్యలు తీసుకోవాలో అటువంటి చర్యలు తీసుకొనడము జరుగుతున్నది.

శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె):— నెలల తరబడి జీతాలు ఇవ్వని కాలేజీలు వున్నాయి. బి.జె.పి.ఎన్. కాలేజీ వుంది. కొన్నిచోట్ల మూతపడినవి కూడా వున్నాయని మంత్రిగారికి తెలుసా? ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా ఖాతరు చేయటం లేదు. అటువంటి మేనేజిమెంట్లు తక్షణం చర్య తీసుకొని ఎరియర్సుతో సహా ఇప్పిస్తారా?

శ్రీ బి. వెంకటాం్రంరెడ్డి:— అలాంటి కాలేజీలు ఎన్ని వున్నా వాటిపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పిన కాలేజీ విషయంలో కూడా అదే చర్యలు తీసుకొనడం జరుగుతుంది. జీతాలు ఇచ్చే విషయంలో ఎవరు పొరబాటు చేసినా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి (విశాఖపట్నం):— జీతాలు సరిగా ఇవ్వని ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం తీసుకునే ఆలోచన వున్నదా?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏమీ అనుకోకపోతే వారు ప్రయివేటు విద్యాలయాలు నడుపుతున్నారేమో, లేక వారి స్నేహితులు వున్నారేమో తెలియదు, గవర్నమెంటు యిచ్చే జీతాలు యీ నిమిషానికి సక్రమంగా అందాయని యింతకు ముందు సమాధానం చెప్పి వున్నాను. ఎక్కడయినా యినిస్టిట్యూట్‌లో అంది వుండకపోతే గౌరవ సభ్యులు తెలిపితే తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—జూన్ నుండి జీతాలు యివ్వలేదు.

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—గౌరవ సభ్యులకు నేటి సమాచారం తెలిసి వుండదు, ఫండ్సు రిలీజు చేయబడినవి. 28-2-81 వ తేదీకి అందరికి డిస్బర్స్‌మెంటుకు ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అనకాపల్లిలో ఒక పాలిటెక్నికల్ పుల్లీ ఎయిడెడ్ యినిస్టిట్యూట్ వుంది. అయినప్పటికి ప్రభుత్వానికి తగినటువంటి నోటీసు యివ్వకుండా టీచర్సుకు టర్మినేషను నోటీసు యిచ్చి ఏ అరేంజ్‌మెంట్ చేయకుండా గాలిలో వదలివేశారు. ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను, దానిపైన చర్య తీసుకుంటారా ?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—అది సెపరేట్ క్వశ్చన్.

## Extension of Service Benefits of Government Teachers to Teachers Working in Abhyudaya Patashalas

86—

*6327-Q.-Sri A. Mohan Reddy (Patapatnam) :—Will the Minister for Education be pleased to state :

whether there is any proposal before the State Government to extend to the teachers of Abhyudaya Patasalas all the service benefits being enjoyed by the teachers working in Government school ?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—వైద్యరాయితీలు, గృహనిర్మాణ, మోటారు సైకిలు రుణం సెలవు ప్రయాణరాయితీ తప్ప ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలన్నింటినీ అభ్యుదయ ప్రాథమిక విద్యా సంస్థ క్రింది గల ఆదర్శ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు కూడ వర్తింప జేశారు. పైన పేర్కొన్న 4 రాయితీలను వర్తింప చేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ యం. శ్రీనివాసరావు:—ప్రభుత్వపరంగా విద్యాభివృద్ధి జరుగాలనేది మరి ప్రాథమిక విద్యకు సంబంధించి రాష్ట్రప్రభుత్వ బాధ్యత వుంది. రాజ్యాంగ పరంగా కూడా ఆ విధంగా వుంది. అయితే ఉపాధ్యాయులలో అటు ప్రభుత్వ వుద్యోగులు అని యిటు పంచాయితీరాజ్ వుద్యోగులు అని తెగలు పెట్టడమువల్ల లేనిపోని తగాదాలు వస్తున్నవి. ఈ సంస్థలలో వారిని సెపరేట్ కేటగరీగా చేస్తే యింకా తీవ్రమైనటువంటి అనర్థాలకు దారి తీస్తుంది. ఏ యినిస్టిట్యూషను క్రింద పనిచేసినా వుపాధ్యాయులందరిని ప్రభుత్వోద్యోగులుగా ఒకే కేటగరిగాచేయడానికి ఆలోచించి తక్షణం చర్య తీసుకుంటారా ?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—గౌరవ సభ్యుల అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. మౌలికంగా అది నిజమే. అయితే వనరుల దృష్ట్యా పంచాయతీరాజ్‌లో పనిచేసేవారికి ప్రభుత్వ టీచర్సుకు మధ్యన వున్న తేడాలను వీలయినంతవరకు బ్రిడ్జు చేయాలని ఒకటే చేయాలని ప్రభుత్వం చూస్తున్నది.

పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రొవిజన్ లైజ్ చేయాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని తమకు తెలుసు. ఇలాంటి అంశాలను కలియితే మొత్తం తొలగించాలని ప్రభుత్వం పరిశీలన చేసోంది. ఆ కుష ఉడియ కొరకు వే వున్నాము.

శ్రీ యం. శ్రీనివాసరావు:— ఈ కేటగిరీలకు అన్నింటికి డబ్బు యిచ్చేది ప్రభుత్వం నూటికి నూరుపాళ్లు- అలాంటప్పుడు అ తి త్వ ర లో యాతను తీసుకుంటారా?

శ్రీ బి. వెంకటాగ్రింరెడ్డి:— సజెషన్ యీజ్ నోటెడ్. 9.10 a.m

శ్రీ కె. వెంకటాగ్రిమయ్య (గుత్తి):— గత ప్రభుత్వంలో యీ అభ్యుదయ పాఠశాలలు ఏర్పాటుచేయబడినవి. వాటివల్ల విద్యార్థులలో నైతిక విలువలు పెరిగి అవి అభ్యుదయకరమైన పంథాలో జరుగుతున్నాయి. ఆ స్కూల్సులో పనిచేసేవారికి యీ సౌకర్యాలు ఎక్స్టెండ్ చేయకుండా డిస్క్రిమినేటరీ యాటిట్యూడ్ మంచిది కాదు. అటువంటి స్కూల్సులు ఎక్కువ విద్యార్థులు కోతు న్నారు. అటువంటి అభ్యుదయ పాఠశాలలు ఎక్కువ చేస్తారా? లేకపోతే యింతటితో ఆపుతారా?

శ్రీ బి. వెంకటాగ్రింరెడ్డి:—ఉన్నవి బాగుపరిచిన తరువాత మిగతావాటిని విస్తృతపరిచే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అక్కడ వుండేవారు చిన్న పిల్లలు. ప్రొద్దున్నే ఆసనాలు వేయించడం, చీకటిలో వురుకుమనడం పెద్ద సమస్యగా వుంది. రెసిడెన్సియలు స్కూలులో మాదిరిగా అక్కడే తిండి పెట్టే ఏర్పాటు చేస్తారా? ప్రభుత్వము చర్య తీసుకుంటుందా?

శ్రీ బి. వెంకటాగ్రింరెడ్డి:— అంత అవకాశం వనరుల దృష్ట్యా కష్టం. కాని ఉదయం లేచి ఆ రకంగా ఎక్సర్ సైజు చేయుడం మంచి అలవాటు. దాని వల్ల విద్యార్థులు ఉల్లాసపడుతున్న విషయం వుంది కొన్నిచోట్ల యిబ్బందులు ఏమైనా రాఘవరెడ్డిగారి దృష్టికి వచ్చాయేమో తెలియదు. వారు అవి అన్ని సమగ్రంగా పరిశీలించిన తరువాత సూచన చేస్తే తప్పకుండా ఆ సూచనను పరిగణలోకి తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్):— అభ్యుదయ పాఠశాలలు ఏ ధ్యేయముతో అయితే ఏర్పాటు చేయబడినవో ఆ విధంగా నడవడంలేదు. అవి సక్రమంగా పనిచేయడం లేదు. సకాలములో విద్యార్థులు, టీచర్సు రావడము లేదు. అందుకని ప్రభుత్వ పాఠశాలల టైమింగ్సు వాటికి కూడ పెట్టి ఆ విధంగా నడపడానికి మంత్రిగారు పునఃపరిశీలన చేస్తారా?

శ్రీ బి. వెంకటాగ్రింరెడ్డి:— గౌరవ సభ్యులు యిచ్చినటువంటి యిన్ఫర్మేషను—అన్ని స్కూల్సులో యీ రకంగా జరుగుతుందనేమాట న్యాయం కాదు. ఒకవేళ ఎక్కడైనా ఆ విధంగా జరుగుతుందనేది వారి దృష్టికివస్తే తెలపినట్లయితే తప్పకుండా విచారణచేసి సక్రమంగా వుండేట్లు చూస్తాను. టైమింగ్సు మార్చే దానికి అవకాశం వుందా అరగంట యిటో అటో మార్పించడానికి ఆలోచించ

వచ్చు. ఉదయం విద్యార్థులు లేచి ఎక్సర్ సైజు చేయడం అనేది విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా అవసరమని ఏర్పాటు చేసినటువంటిది. మామూలుగా తొమ్మిదిన్నర, పది గంటలకు లేచి వచ్చేటు వుంటే అది మంచి పద్ధతి కాదు. విద్యార్థులలో సరైనటువంటి అలవాట్లు వచ్చేందుకు యీ స్కీం ఏర్పాటుచేయడం జరిగింది. కాబట్టి అలాంటి విషయాలలో ప్రాక్టికల్‌గా ఏమైనా యిబ్బందులు వుంటే గౌరవ సభ్యుడు ప్రభుత్వ దృష్టికి తెస్తే తప్పకుండా ఆలోచన చేస్తాం. అంతేగాని టైమింగ్సు మార్చే అవకాశం లేదు.

శ్రీ బి. సమ్మయ్య:— ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే వుపాధ్యాయులతో సమానంగా అభ్యుదయ పాఠశాలలో వున్న ఉపాధ్యాయులకు కొన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. కాని అభ్యుదయ పాఠశాలలో పని చేసే వుపాధ్యాయులు, వారికి యిదివరకున్న ట్రేనింగుకాక స్పెషల్ ట్రేనింగు యిచ్చి అదనంగా పనిచేయవలసిన అవసరం ఏర్పడుతున్నది స్కూల్సులో. అటువంటి వుపాధ్యాయులకు యిప్పుడు యిచ్చే సౌకర్యాలే గాకుండా అదనంగా కల్పించ డానికి ప్రభుత్వం యోచన చేస్తుందా?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి:— న్యాయంగా రావలసినటువంటి కనీస సౌక ర్యాలు ముందు ఏర్పాటు చేసి ఆ తరువాత అదనంగా యింకా ఏమైనా చేయ డము అనే విషయం ఆలోచన చేస్తాం.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు ST):— అధ్యక్షా, అభ్యుదయ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఎక్సర్ సైజు చేస్తున్నారు. మంచిదే. కాదనను. కాని ఉదయం సత్యసాయిబాబా భజనలు చేయిస్తున్నారు. అది కొంత నాస్తికులు అయిన విద్యార్థులకు బాధాకరంగా వుంటుంది. ఆ భజన కార్యక్రమాలను మాన్పించేందుకు ఆలోచన చేస్తారా?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి:— అనేక దఫాలు యీ సభలో మనవిచేశాను. విద్యాలయాలలో సెక్యులరిజం కాపాడడం ధ్యేయంగా పెట్టుకుంటామనే మాట. భజనలు యిష్టం లేని పద్ధతిలో చేయడం, ఎవరిపైన కూడ ఎన్‌ఫోర్స్ చేస్తే సహించే విషయం కాదు. గౌరవసభ్యుల వద్ద ఏదైనా నిర్దుష్టమైన సమాచారం వుంటే నాకు అందజేస్తే తగిన చర్య తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— అభ్యుదయ పాఠశాలలో కొన్ని పోకడలు ఉండి విద్యార్థులు వుదయం లేవడం పరిశ్రమ చేయడం బాగానే వుంది. మిగతావి, పాఠాలు చెప్పడం ఉపాధ్యాయులు రావడం యితర స్కూల్సులాగా వుంది. అభ్యుదయ పాఠశాలలోని అభ్యుదయ మార్గాలను మిగతా పాఠశాలకు వర్తింపజేస్తే రాష్ట్రములో విద్యావిధానములో రెండు ధోరణులులేకుండా ఒక క్రమాన్ని ఏర్పాటు చేసి ఏకీకృతం చేస్తారా?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి:— ఈ సంస్థ ప్రారంభించిన నాటినుండి ఈనాటి వరకు జరిగినటువంటి పరిస్థితినంతటిని సమగ్రంగా రెవ్యూచేసి సరైనటువంటి నిర్ణయం తీసుకోవాలి. గౌరవ సభ్యులు సూచించింది కూడ ముఖ్యమైనదే.

ఐయితే ఇప్పటివరకు జరిగిన ఎక్స్పీరియన్సు ఏమిటి అనేది జేరీజ్ వేయాలని ఒక కమిటీద్వారా రెవ్యూ చేస్తున్నాము. వీలయితే లెజిస్లేటర్సును కొంత మందిని యింటరెస్టు ఉండేవారిని వేసి వారి అభిప్రాయాలు తీసుకోవాలనే వుద్దేశం వుంది.

మిస్టర్ స్పీకర్ :—వీలయితే ఎందుకు ?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—వీలు చేసుకొని, థ్యాంక్యూ ఫర్ యువర్ కరెక్షన్ సర్. పరిశీలన చేసిన తరువాత అందరం కలిసి ఒక నిర్ణయానికి వస్తాము.

శ్రీమతి యం. స్వరాజ్యం (తుంగతుర్తి) :—పాఠశాలలు పెట్టారు. మంచిదే కాని యీ ఆదర్శ పాఠశాలలకు సగం ప్రజలు కంట్రిబ్యూషను యివ్వాలనిఎందుకు పెట్టారు ? దానిని ఎత్తివేస్తారా ? ఆ విధంగా అయితే స్కూలు బిల్డింగ్సువుండవు స్కూళ్ళు వుండవు. దానిని ఎత్తివేసి ప్రభుత్వమే ఆ పాఠశాలలను పెట్టించడానికి ఏర్పాటు చేస్తుందా ?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినటువంటి ఇబ్బంది కొన్ని చోట్ల వున్న మాట వాస్తవమే. కొన్నిచోట్ల పాఠశాల అంటే ఇష్టముండి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన సంఘటనలు లేక బిల్డింగు కట్టించి ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. పబ్లిక్ ఇన్వాల్వ్మెంటు ఎంతవరకు వీలయితే అంతవరకు చేద్దామని ఆ విధంగా చేయడం జరిగింది. స్థానికులు ముందుకు రాని పక్షంలో స్కూలు మూసివేసే పరిస్థితి ఉండదు. ప్రభుత్వమే దానికి చర్య తీసుకొంటుంది.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :—నా నియోజకవర్గంలో రెండు స్కూల్సు ఏర్పాటు చేసారు. అక్కడ ఎవరూ డొనేషను ఇచ్చే పరిస్థితి లేదు. బిల్డింగ్సు కట్టించే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకర్ :—మీరు విడిగా వ్రాయండి, వారు చూస్తారు. 9.20 a.m.

## Enquiry into Irregularities of Board of Management of Railway Colony High School, Chilkalaguda

87—

*6436-Q.–Sarvasri M. Omkar, K. Stayanarayana and Smt. G. Dhanasuryavathi (Nidumrolu) :—Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Deputy Director of School Education Sri Ramachandra Pillai conducted an enquiry in the month of October, 1979 into the irregularies of the Board of management of Railway Colony High School, Chilakalaguda, Secunderabad run by private management ;

(b) if so, what are his findings; and

(c) whether the report be placed on the table of the House ?

శ్రీ బి. వెంకట్రాం రెడ్డి :— అధ్యక్షా, ఈ విషయంలో ఇటీవల కొంత మంది ఉపాధ్యాయులు నిరాహార దీక్ష పూనిన సందర్భంగా వారిని సంప్రదించి కూలంకషంగా విషయాలన్నింటిని చర్చించిన తరువాత సమస్య పరిష్కారం చేయడం జరిగింది, నిరాహార దీక్ష విరమించడం జరిగింది.

## Discontinuance of Supply of Dairy Industrial Equipment by D.D.C, of India

88—

*6840-Q.—Sri B. Sammaiah :—Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether it is a fact that the Dairy Development Coporation of India (IDC) has stopped the supply of Dairy Industrial Equipment which has to be supplied under the second phase of Dairy Development Scheme in the State ;

(b) if so, the reasons therefor ;

(c) the persons in the A.P. Dairy Development Corporation who are responsible for this discontinuance ;

(d) the action proposed to be taken against them by the Government ; and

(e) the manner in which the equipment required for the Dairy Industry will be obtained again from Dairy Development Corporation of India ?

పశు సంవర్ధన శాఖ మంత్రి (శ్రీ బి. రామ్‌దేవ్) :— లేదండీ. కేంద్ర పాడి సంస్థ ఆంధ్ర ప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థకు సాధనాల సరఫరాలను నిలిపివేయలేదు. బి.సి.డి.ఇ. ఇవి ఉత్పన్నం కావు.

శ్రీ బి. సమ్మయ్య :— పాడి పారిశ్రామిక సాధన సామాగ్రి సరిగా సప్లయి కాలేదనే విషయం మేము పేపర్లలో చూడడం జరిగింది. నేను ఆ తేదీతో సహా కావాలంటే చెబుతాను. ఇది ఎంతవరకు నిజం ? మంత్రిగారు కాదని చెప్పారు. ఇప్పుడు దానికి సంబంధించిన విషయం ఏమైనా చెబుతారా ?

శ్రీ బి. రామ్‌దేవ్ :— 1980 సెప్టెంబరు నెలలో పేపర్లలో వచ్చిన మాట నిజమే. తరువాత దానిని గురించి అసెంబ్లీలో కాలింగు అటెన్షను మోషనువస్తే నేను స్టేట్‌మెంటు కూడా ఇచ్చాను. ఇప్పుడుకూడా అదే స్టేట్‌మెంటు,

## Construction of Bus Depot at Miryalagudem

89—

*6316 Q.—Sarvasri N. Raghava Reddy and A. Lakshminarayana (Miryalaguda) :—Will the Minister for Trancsort be pleased to state :

(a) the stage at which the proposed construction of the bus depot at Miryalagudem stands at present ; and

(b) the reasons for discontinuing the construction of bus depot after constructing the bus repairing shed only ?

రవాణా శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :—(ఏ) నల్గొండ జిల్లా లోని మిర్యాలగూడ వద్ద స్థలాన్ని ఖరారు చేసిన తరువాత సిబ్బంది వసతి సహా పూర్తి సౌకర్యాలతో కూడిన ఒక బస్సు డిపోను నిర్మించాలని రోడ్డు రవాణా సంస్థ తలపెట్టింది.

(బి) ప్రస్తుతం మిర్యాలగూడ వద్ద ఉన్న రోడ్డు రోడ్డు రవాణా సంస్థకు చెందిన చిన్న డిపో తాలూకు షెడ్డు. ఇదివరకే తెలియజేసినట్లు అన్ని అన్ని సౌకర్యాలతో కూడిన పెద్ద బస్సు డిపోను నిర్మించ తలచారు. కనుక డిపో నిర్మాణాన్ని విరమించడానికి పెర్కొనే సమస్య ఉత్పన్నంకాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— పెద్ద డిపో నిర్మించ దలిచారు కనుక ఉన్న ఆపి పెట్టారు. ఉన్నచెవంటి వత్తిడిని ప్రభుత్వం గుర్తించి ఇది ఎప్పుడు తలపెట్టారు? ఆ తలపెట్టడం ఇప్పుడు ఏదశలోవుంది. ఎప్పుడు మొదలు పెడతారు?

శ్రీ కె. రోశయ్య:— ఎప్పుడు మొదలు పెడతాము అనేవిషయం స్పష్టంగా చెప్పలేము. ఇప్పుడు ఉన్న మినిడిపో స్థలం 4½ ఎకరాలు. దానిలో ఇప్పుడు బస్ స్టేషన్ కూడాఉంది. దానికిపోనూ ఉన్నటువంటి స్థలం ఫుల్ ప్లెడ్జిడు డిపోకు చాలదు. దాని వెనకాల 1½ ఎకరాల స్థలంఉంది. అది తీసుకుంటే కూడా చాలకుండాఉంది. ఇప్పుడు 4, 5 ఎకరాలకు తక్కువ లేకుండా ఉన్నస్థలం చూస్తున్నారు. అక్కడ ఫుల్ ప్లెడ్జిడు డిపో కట్టుటకు 10 లక్షలు అవుతుంది దానికి ఫండ్స్ కూడా కావాలి. అప్పుడే అది సాధ్యమవుతుంది. ఫలానారోజున మొదలు పెడతాము అని చెప్పే పరిస్థితిలేదు.

## Pension to Farm Labourers in A.P.

90—

*6381 Q.—Sri Poola Subbaiah :—Will the Minister for Labour and Civil Supplies be pleased to state :

(a) whether pension scheme for farm labourers in Andhra Pradesh is contemplated by Government ; and

(b) if so, what would be the quantum of pension ?

కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ టి. వెంకటస్వామి) :—(ఏ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. సుబ్బయ్య:— ముఖ్యమంత్రిగారు పేపర్లలో ప్రకటించారు. వ్యవసాయ కార్మికులకు పెన్షను ఇస్తామని ప్రకటించారు. కాని ఇప్పుడు మంత్రిగారు లేదని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పింది వారికి తెలియదా? లేకపోతే డిపార్టుమెంటు పంపించిన జవాబే చదువుతారా? కేరళ రాష్ట్రం వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నది. అది మనం ఎందుకు అనుసరించకూడదు?

శ్రీ జి. వెంకటస్వామి:— ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ లేబరు బిల్లులో ఈ పెన్షను బిల్లు తీసుకొని రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తరఫునుంచ ప్రయత్నం జరుగుతున్నది. మన ముఖ్యమంత్రిగారు కేంద్రంలో లేబరు మినిష్టరుగా ఉన్నప్పుడు లేబరు మినిష్టరు కాన్ఫరెన్సు జరిగింది. అందులో ఈ విషయం చర్చకు వచ్చింది. అప్పుడు మీరు వేరే అగ్రికల్చరల్ లేబరు బిల్లు ఎందుకు తీసుకొని వస్తారు, మేము ఇక్కడ ప్రయత్నం చేస్తున్నాము, ఆగండి అన్నారు. అందుకు ఆగాము. దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, కాగత ప్రభుత్వం తొందరలో తీసుకొని రాకపోతే మేము డిమెండు చేస్తామని హామీఇస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— పరిశీలనలో ఉందని మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘాలు కూడా ఉన్నాయి. ఆ సంఘాల నాయకులతో సమావేశంచేసి వారి అభిప్రాయాలు తీసుకొని మీరు ఈచట్టాన్ని తయారుచేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి:-తప్పకుండా.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇది రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన సమస్య. కేంద్రప్రభుత్వంనుంచి అవసరమైన సహాయం తీసుకోవచ్చు కాని చట్టంచేయటంలో కేంద్రం ఆదేశంకోసం చూడవలసిన అవసరంలేదు. ముఖ్యమంత్రిగారు అఖిలపక్ష కార్యవర్గ సమితి సమావేశంను ఏర్పాటుచేశారు. అందులో వ్యవసాయ కార్మికులకు పూర్తిగా పనిచూపించడం కాని పనులులేని రోజులలో కుటుంబానికి కిలో బియ్యం లేకపోతే ఒక రూపాయి అయినా ఇవ్వడం కాని లేకపోతే కుటుంబానికి 50 రూపాయలు ఇవ్వడమనేది కాని మేము ఆలోచిస్తామని సమాధానం చెప్పారు. ఇప్పుడు అది ఏస్టేజిలో ఉంది?

9-30 a. m. శ్రీ జి. వెంకటస్వామి :—నేను మనవిచేశాను. స్టేట్ గవర్నమెంటు ప్రయత్నము చేస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఎప్పటివరకు ?

శ్రీ జి. వెంకటస్వామి :—అక్టోబరువరకు.

## Starting of I.T.I. Courses in A.G. Technological Institute at Vuyyuru

91—

*6415 Q.—Sri V. Shobhanadreeswara Rao (Vuyyuru) :—Will the Minister for Labour and Civil Supplies be pleased to state ;

(a) whether it is a fact that the Government have permitted the A.G. Technological Institute at Vuyyuru for starting I.T.I. courses in 1974 ;

(b) if so, the reasons for not starting the said training classes so far ?

ఉపాధికల్పన శాఖ స్టేట్ మంత్రి (శ్రీ జనార్ధనరెడ్డి):-(ఎ) ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్‌ను ప్రయివేటుగా ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి అవసరం లేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

Construction of Agricultural Warehouses near Market Yards

31—

06515 Q.—Sri M. Jayaramulu (Wanaparthy);—Will the Minister for Marketing be pleased to state :

Whether there is any scheme before the Government to construct agricultural warehouses near market yards ?

మార్కెటింగు శాఖ మంత్రి (శ్రీ చేబ్రోలు హనుమయ్య) :-(ఎ) లేదండి.

శ్రీ ఎం, జయరాములు:—రైతులు మార్కెటుకి ధాన్యం తీసుకువస్తారు. మార్కెటులో షావుకారు కొనడు, అప్పుడు ఆ రైతుల ఆ ధాన్యం ఎక్కడ పెట్టుకోవాలి ? గోడౌన్సు మార్కెట్లు యార్డు ఉంటే అక్కడ పెట్టుకొని ధర వచ్చిన తరువాత అమ్ముకోవడంగాని బ్యాంకులనుంచి లోను తెచ్చుకోడానికి గాని అవకాశం ఉంటుంది. ఎందుకు ఈ అవకాశం రైతుకి కల్పించరో శలవిస్తారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—మార్కెటింగ్ కమిటీ 74 వేల మెట్రిక్ టన్నులకు సరిపోయే గోడౌన్సు నిర్మిస్తున్నది. కన్‌స్ట్రక్షనులో ఉన్నాయి.

శ్రీ వి. రంగారావు (బందరు) :—రైతులకు సహాకరించడంలో ఇది కూడా ప్రధానమైనది. ధరలు లేనప్పుడు ఇవి వారికి చాల బాగ ఉపయోగపడతాయి. గవర్నమెంటు పోలసీ కూడా అదే. అందుచేత ఎక్కడైతే యార్డు ఉందో అక్కడ రైతులకు సరిపడ్డ గిడ్డంగులు మీరు నిర్మిస్తారా ? అటువంటి పథకం ఏమైనా గవర్నమెంటులో ఉందా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—రూరల్ డెవలప్‌మెంటులో ఈ మధ్య 8000 గోడౌన్సు కడతామన్నారు. వాటిని మార్కెటింగ్ కమిటీకి దగ్గరగా ఏర్పాటుచేయమని మేము ఆ డిపార్టుమెంటుని రిక్వెస్టు చేస్తున్నాము.

శ్రీ ఎస్.వి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :—జిల్లా కేంద్రాలలోకూడా ఈ గోడౌన్సు కడతారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :— అలాగే.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇటువంటివాటికి వరల్డు బ్యాంకువారు లోన్సు ఇస్తారు. ఆ పథకమును మంత్రిగారికి తెలుసా ? తెలిస్తే వివరాలు తెలియజేస్తారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—ఆ విషయం తెలిసే నేను చెబుతున్నాను వారు 3000 గోడౌన్సు కట్టబోతున్నారని. మార్కెటు కమిటీకి ద్వారగా కట్టమని ఆ డిపార్టుమెంటుకి రిక్వెస్టు చేస్తామని చెప్పాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఈ విషయంలో ప్రత్యేకంగా మీ డిపార్టుమెంటువారు సెంట్రల్ నుంచి సహాయము తీసుకొని మార్కెటు యార్డులలో ప్రత్యేకించి ఇటువంటి గోడౌన్సు నిర్మించే పథకం ఏమైనా మీరు తయారుచేస్తారా? దాని రూపురేఖలు ఏమిటి ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—చాల మార్కెటింగు యార్డులలో ఇప్పటికే గోడౌన్సు కట్టాము. ఇంకా చాలా చోట్ల కట్టబోతూ ఉన్నాము డిటేల్సు కావాలి అంటే ఇంకొక ప్రశ్న పంపిస్తే డిటేల్సు పంపిస్తాను.

శ్రీ కె. వెంకటరామయ్య :—గుత్తిలోను, గుంతకల్లులోను మార్కెటు యార్డులు సగమువరకు నిర్మించి సిమెంటు లేక ఆపుచేశారు. వాటికి సిమెంటు ఇప్పించి వాటిని పూర్తి చేయిస్తారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—ఇప్పిస్తాము. వెంటనే ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి (అముదాలవలస) :—మార్కెటు యార్డులో గోడౌన్సు కనస్ట్రక్టు చేస్తే రైతులు పండించిన పంటలు ధర వచ్చేవరకు అక్కడ స్టోరు చేసుకోడానికి వీలుంటుంది. మొన్న మా దగ్గర జ్యూట్ ఉండిపోతే గోడౌన్సు లేక రెఫ్యూజు చేశారు. అందుచేత ఫైనాన్షియల్ పొజిషను బాగా లేకపోయినప్పటికీ కూడా ఇది చాల అవసరం కనుక గోడౌన్సు కట్టేదానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—ఫండ్సు ఉన్నా లేకపోయినా అవసరమైతే లోన్సు అయినా తెచ్చి చేయడానికి మేము సిద్ధముగా ఉన్నాము.

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనపర్తి) :—తూర్పు గోదావరి జిల్లాలో రాయవరము తాలూకాకి ప్రత్యేకించి మార్కెటు కమిటీ గాని యార్డు గాని ఏర్పాటు చేయలేదు. వెంటనే మార్కెటు కమిటిని నియమించి మార్కెటు యార్డుకి ఏర్పాట్లు ఏమైనా చేస్తారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—ప్రతి తాలూకాకి ఒక మార్కెటు కమిటీ తప్పక ఉంటుంది. ఒక తాలూకాలోనే ఎక్స్ట్రా ఏమైనా కావలసి ఉంది అన్నా అక్కడ యార్డు నిర్మించడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. జయరాములు :—పెద్ద గోడౌన్సు కాకపోయినా చిన్నవి అయినా ప్రతిచోట కడితే రైతులకు అవకాశం ఏర్పడుతుంది, అందుచేత మార్కెటింగు ఫండ్సు నుంచి గోడౌన్సు కట్టేందుకు మీరు సిద్ధముగా ఉన్నారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—సిద్ధముగానే ఉన్నాము.

Conducting of Elections to Co-op. Sugar Factories

93—

*7769 Q.—Sri Pydi Sriramamurthy:—Will the Minister for Sugar Industries be pleased to state:

(a) whether elections to the co-operative sugar factories will be conducted;

(b) whether any dates are fixed for such election;

(c) if not, the reasons therefor ; and

(d) whether there is any proposal to nominate on the Boards?

చక్కెర పరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి (శ్రీ టి. బాలగౌడ్) (ఎ) అవునండీ.

(ఎ) అవునండీ.

(బి) ఇంకా నిర్ణయించ లేదండీ. 9-40 a.m

(సి) ఈ బోర్డులోని 50 శాతం సభ్యత్వాలను బలహీన వర్గాల షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతుల—సభ్యుల కిచ్చి భర్తీ చేయా అని ప్రభుత్వం నిర్ణయించి ది. దీనికోసం, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల నియమావళిలోనూ సంఘాల నిబంధనావళిలోనూ కొన్ని నిబంధనలను సవరించాల్సివుంది. ఈ విషయం పరిశీలనలో ఉంది.

(డి) ప్రస్తుతానికి లేదండీ.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—78 వ సంవత్సరం వరకు ఉప్పుడు ఉన్నటు వంటి ఎలెక్టెడ్ బాడీస్‌ని కంటిన్యూ చేశారు. తరువాత ఆఫీసరు ఇన్‌ఛార్జితో జరుపుతున్నారు. తొందరగా ఎన్నికలను జరపండి అంతవరకు ఆ పరియాలో ఉన్నటువంటి నాన్ అఫీషియల్ మెంబర్సుని అయినా పెట్టండి. ఎన్నికలు తొందరగా చేయండి లేకపోతే కనీసం నామినేటెడ్ మెంబర్సుని అయినా పెడతారా ?

శ్రీ టి. బాలాగౌడ్ :—సభ్యులు అడిగిన విషయాన్ని మేము ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వరచౌదరి :—క్రషింగు సీజను జరిగేప్పుడు ఎన్నికలు జరగడానికి వీలు ఉందా ? అట్లా వీలు లేని పరిస్థితిలో ఇప్పుడు శ్రీరామమూర్తి గారు అన్నట్లు నామినేటెడ్ బాడీ ఏర్పాటు చేసే పరిస్థితి కల్పిస్తారా ?

శ్రీ టి. బాలాగౌడ్ :—క్రషింగు సీజనులో ఎన్నికలు జరపడానికి వీలు లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎన్నికలు జరగనందువల్ల చాల ఇబ్బందులు వస్తున్నాయి. ఎన్నో ఫ్యాక్టరీలు లాస్‌లో ఉన్నాయి. కొన్ని మూతబడే పరిస్థితి కూడా వచ్చింది. మీరు కోపరేటివ్ డిపార్టుమెంటుకి వ్రాశాము అని

అన్నారు. ఎప్పుడు వ్రాశారు ? సమాధానము వచ్చిందా ? మీరు కోపరేటివ్ మినిష్టరు మీరు మిగతావారు ఒక జాయింటు మీటింగు కాల్‌ఫర్ చేసి ఈ ఎలక్షన్సుకి ఒక నిర్దుష్టమైన డేటు ప్రకటిస్తారా ?

శ్రీ టి. బాలగౌడ్ :—ఈ విషయంలో కోపరేటివ్ డిపార్టుమెంటుకి వ్రాసిన డేటు ప్రస్తుతానికి నా దగ్గర లేదు. కోపరేటివ్ మినిష్టరుగారితో మాట్లాడి దీనిని తొందరగా ఎలక్షన్సు అయ్యేటట్లు చేస్తామని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—శాసనసభ కార్యక్రమాలు ముగిసేలోపల ఈ సంప్రదింపులు జరిపి ఫలానా అప్పుడు చేస్తామని హామీ ఇస్తారా ?

శ్రీ టి. బాలాగౌడ్ :—ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :—రిజర్వేషన్సు పెట్టాము. అవి అమలు పరచడానికి మూడేళ్ళు ఎందుకు పట్టింది ? ఆ కారణాలు ఏమిటి ? ఎందుకు అమలుచేయలేకపోయారు వివరంగా చెబితే సభవారు సంతోషిస్తారు.

శ్రీ టి. బాలగౌడ్ :—చట్టం సవరించాలి. కోపరేటివ్ డిపార్టుమెంటులో అది పెండింగులో ఉంది.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి) :—చట్టం సవరించవలసిన అవసరం లేదు, రూల్సు సవరణ చేయాలి. కోఆపరేటివ్ మంత్రితో చర్చించి, ఈ రోజు నిర్ణయం తీసుకొని, సవరణ తీసుకువచ్చి రూల్సు ఎమెండ్ చేసి, ఎన్నికలు ఏప్రిల్‌లో పెట్టే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ టి బాలాగౌడ్ :—కోపరేటివ్ మంత్రితో తొందరలో సంప్రదించి తొందరగా చేసే ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

( L. A. Q. No. 94 postponed. )

## Trained Senior Technicians to Operate E.E.G. Machine in Orthopaedic Hospital, Hyderabad.

95—

*6818 Q.— Sri K. Govinda Rao;— Will the Minister for Health & Medical be pleased to state;

(a) whether there is any trained senior technician to operate E.E.G. machine in Orthopaedic Hospital in Hyderabad;

(b) if so, his scale of pay?

Minister for Health and Medical (Sri A. Madan Mohan):—

(a) Yes, Sir.

(b) Rs. 450-15-660-20-700.

శ్రీ కె. గోవిందరావు :— మన రాష్ట్రంలో అనేక ఆస్పత్రులలో ఉన్న ఎక్విప్ మెంట్ కు తగినటువంటి ఆపరేటర్స్ లేక నడపడం లేదన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ? వారికి సరైన జీతపు స్కేల్సు ఇవ్వనందున వారు మంచి జీతం వచ్చేచోటికి వెళ్ళిపోతున్నారు.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇప్పుడు ఇక్కడ పోస్టుచేసినవారు లండనులో ట్రైనింగ్ పొంది వచ్చినవారు. అటువంటి ఇబ్బంది ఏమీ లేదు.

శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి :—ఆర్థోపెడిక్ ఆస్పత్రిలో వెంకటేశ్వర్లు అనే సీనియర్ టెక్నీషియన్ను పోస్టు చేస్తూ 1978 లో జి.ఓ. ఇచ్చారు. ఆయనకు స్కేలు ఇవ్వాలి ఆయనకు ఆ స్కేలు ఇచ్చారా ? ఊరికే పనిచేయిస్తున్నారా ? మంత్రి శాసన సభ్యులు వ్రాసిన లెటర్ కు కూడా ఎప్పుడూ జవాబు ఇవ్వరు. ఆయన డైరెక్టర్ నెంబర్ టూ. వెంకటేశ్వర్లుగారికి జి.ఓ. అమలు చేశారా ?

Sri A. Madan Mohan :—I do not know Sir. I will look into it

Mr. Speaker :—Please look into it.

శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి :— నేను ఏప్రిల్ లో వ్రాశాను. ఫైల్ చూడమనండి, నా లెటర్ ఉంటుంది.

(జవాబు లేదు)

## Giving of Dettol to the Children instead of Medicine in S D. Eye Hospital

96—

*6678 Q.— Sultan Salahuddin Owaisi (Charminar)— Will the Minister for Health and Medical be pleased to state;

(a) whether it is a fact that on 17 June, 1980 in Sarojini Devi Eye Hospital six Children were given dettol instead of medicine by a nurse and thereby serious situation has arisen; and

(b) if so, the action taken by the Government thereon?

Sri A. Madan Mohan :—(a) The incident occured on 16.6.1980 and not on 17.6.1980. Immediately first aid was given to all the 7 children and the children vomitted the dettol. No un-to-ward incident happened and the children are in good health.

(b) two Staff Nurses who were responsible for the incident have been suspended immediately. Foul-proof arrangements have been made for labelling all the drugs. After an enquiry by the Enquiry Officer, and based on recommendation of the Enquiry Officer, they were reinstated into service on 5.12.1980. Separate Cup-boards have been opened for poisonous and costly drugs. The Resident Medical Officer and Nursing superintendent of the Hospital have been

instructed to check very often the administration of drugs to the patients, Instructions have also been issued to all staff Nurses to be more careful in administering the drugs especially to the Children in Paediatric Ward.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఇరువురు పిల్లలకు మందు బదులు డెట్టాల్ ఇచ్చారు. ఇచ్చినవారిని సస్పెండ్ చేశారు, సరే విచారణ జరిపి రీఇన్‌స్టేట్ చేశారు. ఇంతకు ముందు ఒక కన్ను బదులు మరొక కన్ను తీసివేశారు. ఇది సరోజినీదేవి ఆస్పత్రిలో ఏమన్నా కావచ్చు. సస్పెండు చేసినవారిని వెంటనే రీఇన్‌స్టేట్ చేయడం న్యాయం అవుతుందా? మందు బదులు డెట్టాల్ ఇవ్వడం ఎంతవరకు సబబు. వారి మీద తీవ్రమైన చర్య తీసుకోవాలి. వారికి తీవ్రమైన శిక్ష ఇవ్వకపోతే ఇలాంటివి ఇంకా జరుగుతాయి.

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఇది కావాలని చేసిన తప్పు కాదు. విటమిన్స్, టించరు అని లేబిల్సు ఉన్న సీసాలు ఉండటం దానితో నర్సు పొరపాటున చేసినమాట వాస్తవం. వెంటనే వారిని సస్పెండ్ చేసి, సెన్స్ ఆఫ్ ఫియర్, సెన్స్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీ చూపడం జరిగింది. ఇన్‌టెన్సిటీ ఆఫ్ అఫెన్స్‌ను బట్టి శిక్ష వేస్తారు. కూరగాయలు దొంగతనం చేశాడని ఉరిశిక్ష వేయమంటే ఎలా? ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేసినప్పుడు? వారు ఇచ్చిన తీర్పుతో మనం బద్ధులమై ఉండాలి.

شری سلطان صلاح الدین اوسی :— بڑے افسوس کی بات ھیکه آپ نے نہایت آسانی سے ایسا جواب دیدیا ۔ اس کے پہلے اس ھاسپٹل میں نسرین بانو کی آنکھ ضائع کردی گئی ۔ اب ایک آدمی اسمبلی کے باھر کھڑا ھوا که نلگنڈہ سے آیا ھوا ۔ اس کی آنکھ بھی خراب کردی گئی ۔ کیا لوگوں کو اندھا بنانے کیلئے منسٹری قائم کی گئی ھے ۔ اب اس کے متعلق بھی آپ نے آسانی سے جواب دیدیا ۔ معلوم ھوتا ھے کہ آپ کی صحت اچھی ھے تو گویا سب لوگوں کی صحت بھی اچھی ھے ۔

شری مدن موھن :— میں اپنے معزز دوست کے سنٹیمنٹس کی قدر کرتا ھوں لیکن یه کہنا چاھتا ھوں که اگر کسی کی جانب سے غلطی ھو تو اس کی تائید کرنے میں ھمکو دلچسپی نہیں ھے ۔ ھم کسی کی بھی تائید نہیں کرینگے ۔ صرف سزا کے وہ مستحق تھے انہیں وہ سزا دی گئی ھے ۔

శ్రీ బి. సీతారామయ్య (సూ[illegible]నగర్) :— సీరియస్ కాన్‌సీక్వెన్సెస్ రాలేదనేది ప్రధానం కాదు. సస్పెండ్ చేశాము, విచారణ జరిపి రీఇన్‌స్టేట్ చేశాము అంటే సరిపోదు. అక్రమం, అన్యాయం అనుకోకపోతే ఒక ఇంక్రిమెంటు ఆపడం, సెన్స్యూర్ ఇచ్చి సర్వీసు బుక్కులో వ్రాయడం చేస్తే బాగుంటుంది. అది ఆలోచిస్తారా?

Sri A. Madan Mohan :—The Hon'ble Member is a lawyer like you and me. He knows about the Conduct Rules. If we have to make any overture into the report of the Enquiry Officer, that clears a case of action and she or he may go to Tribunal. So, we will have to function within the limitations. I hope you will appreciate it.

శ్రీ కె. వెంకట్రామయ్య :– డాక్టర్లు గానీ ఆస్పత్రులు గానీ చాలా ముఖ్యమైన పరిస్థితుల్లో ప్రజల్లో పని చేస్తాయి. టాన్సిల్స్ ఆపరేట్ చేయడానికి నాలుక తీసెయ్యడం, ఒక కన్ను తీసెయ్యడానికి మరొక కన్ను తీసెయ్యడం–అలాంటి సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి–అటువంటి చట్టబద్ధమైన కండిషన్సు పెట్టి, కాండక్టు రూలు పెట్టి, ఉద్యోగం నుంచి తీసివేస్తామని పెడితే బాగుంటుంది. అలా చేయడానికి ఆలోచిస్తారా ? 9.50 a.m.

Sri A. Madan Mohan : I do not know Sir. If that come to that the entire Medical Department has to be segregated from the General Administration and a new code of conduct has to be evolved. That remains to be seen. If the wisdom of the House recommends that, I have no objection in getting it done.

శ్రీ వి. రంగారావు :—మంత్రివర్యులు చాలా స్వల్పమైన కేసు అంటున్నారు. అదే హాస్పిటల్‌లో ఒక కన్నుకు ఒక కన్ను, ఒక నాలుకకు, ఒక నాలుక తీసేసారు. కేసు స్వల్పమైనది కావచ్చు కాని ప్రమాదమైన మందు యిచ్చి ఉంటే ఆ ఆరుగురు పిల్లలు చచ్చిపోయేవారు కదా. ఇలా ఒకటి రెండు కేసులు జరిగినప్పుడు అక్కడివారు బాధ్యత గుర్తించకుండా డ్యూటీ చేస్తున్నారు కాబట్టి సరయిన పనిష్‌మెంట్ ఇవ్వకపోయినట్లయితే వారు ఇలాగే ఉంటారు. వారు తమ బాధ్యత గుర్తించి పనిచేయడానికి దోహదము కావడానికి తిరిగి ఆలోచనచేసి సరయిన పనిష్‌మెంటు ఇస్తారా ?

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (పెందుర్తి) :—ఒక ఎంక్వయిరీ ఆఫీసరును వేశాము వారి రిపోర్టును బట్టి ఇంతకన్నా ఎక్కువ పనిష్‌మెంటు ఇవ్వలేము అంటే It is totally wrong. It is a bad precedent. ఎంక్వయిరీ ఆఫీసరు రిపోర్టు బైండింగు కాదు. పనిష్‌మెంటు ఇచ్చేది గవర్నమెంటు. ఎంక్వయిరీ ఆఫీసరు రిపోర్టును బట్టి తగిన పనిష్‌మెంటు ఇచ్చిన సంఘటనలుకూడా ప్రభుత్వంలో లేవు. ఇది తరచుగా జరుగుతూ ప్రాణాలతో చెలగాటమాడడం జరుగుతూఉంది. డెటాల్ ఇచ్చారు కాని వారు ఇచ్చినది పాయిజన్ మందు అయితే చచ్చిపోయి ఉండేవారు కదా ! కొబ్బరికాయ దొంగతనం చేసినా లేక 10 రూపాయలు దొంగతనం చేసినా ఆ దొంగతనానికి విలువ కట్టాలి. అందుచేత ఈ విధముగా జరిగినప్పుడు ప్రభుత్వం తీవ్రమైన చర్య తీసుకొని ఇటువంటివి ఇకముందయినా జరక్కుండా చూడడం ప్రభుత్వ ధర్మం. ఆ ధర్మాన్ని నిర్వర్తించడానికి మంత్రిగారు ప్రయత్నము చేస్తారా ?

Sri A. Madan Mohan :—The famous legal dictum of 'mens rea' the intention of the person has to be judged, is there. ఇది బుద్ధిపూర్వకంగా ఇచ్చారా, చంపాలని ఇచ్చారా, పొరపాటున ఇచ్చారా

అనేది చూడాలి. అది కాస్ట్ అప్రోచ్ ఎంక్వయిరీ ఆఫీసరు రిపోర్టును బట్టి ఈ పనిష్మెంటు సరిపోతుంది అంటున్నారు. గౌరవసభ్యులు సరిపోదు అంటున్నారు. కాబట్టి తిరిగి దానిలో ఏమిచేయగలము అనేది మేము వినాలనుకున్నాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు.— ఇది జరిగినప్పుడు మిస్సీరియా ఉందా లేదా అంటున్నారు. వారి ఎంక్వయిరీలో నెగ్లిజెన్సు ఉందని స్పష్టముగా ఋజువైంది. ఆఫీసరు ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా చేయపోతే వారు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళతారనే ధోరణిలో మంత్రిగారు తీసుకుంటే ఒక ఏవో ఎంక్వయిరీ జరుగుతుంది. ఏవో ప్రైడింగ్సు ఇస్తారు-మంత్రిగారు చెప్పారు కదా! ఇది సీరియస్ ఇష్యూ. నెగ్లిజెన్సు ఉందని రుజువయింది. మూడు నెలల పనిష్మెంటు కాదు. తిరిగి ఈ విషయాన్ని పునరాలోచించి చర్య తీసుకుందుకు మంత్రిగారు సిద్ధముగా ఉన్నారా?

శ్రీ ఎ. మదన్ మోహన్:— నెగ్లిజెన్సు కాదని, లేదని నేను అనలేదు. Whether it is a wilful default or negligence I do concede that there has been an amount of negligence on the part of those who are discharging their duties, I am not defending them. Negligence and wilful default are at variance. It is not a wilful default. If the Hon'ble Member says it is a wilful default, I certainly will not spare my Officers. We could not recommend a greater punishment than the offence committed. I will certainly look into it, I take the sentiments of the House. I will look into it again as to what extent the punishment may be awarded to enforce fear in them

మిస్టర్ స్పీకర్:— ముఖ్యమైన విషయము ఏమిటంటే డాక్టరునో, నర్సునో పనిష్ చేయాలనే ఉద్దేశముతో చెపుతున్నది కాదు. రోజు రోజుకు ఇటువంటివి జరుగుతున్నాయి. ఇప్పుడు ఇది అంత సీరియస్ కాకపోయినా డెటాల్ బదులు వేరే ఏదయినా స్ట్రాంగు పాయిజన్ ఇచ్చి ఉంటే ఆ ఆరుగురు పిల్లలు చచ్చిపోయి ఉండేవారు కదా! ఇటువంటివి జరక్కుండా ఉండడానికి ఒక మెడిసన్ కి ఇంకో మెడిసన్ ఇస్తే చచ్చిపోతారు, కాళ్ళు పోతున్నాయి, కళ్ళు పోతున్నాయి మందులు తక్కువగా ఇస్తే ప్రాణాలు పోతున్నాయి. ఇది జరక్కుండా ఉండడానికి, నెగ్లిజెన్స్ లేకుండా ఉండడానికి మీరు తీసుకునే చర్యలు ఏమిటి అని చెపుతున్నారే తప్ప పనిష్మెంటు తీసుకోవాలనే అభిప్రాయముతో చెపుతున్నది కాదు ఇది. మొత్తము అసెంబ్లీలో ఉన్న సభ్యులు బాధపడేది ఏమంటే రోజురోజుకు ఇటువంటి కేసులు వస్తూవుంటే మనము ఎప్పటికప్పుడు నెగ్లిజెన్స్ వల్ల జరిగిందా లేదా అనే అభిప్రాయముతో పోవడం కాకుండా మీరు, మీ డాక్టర్సు, స్టాఫ్-అంతా కూర్చొని ఇటువంటివి ఇకముందు జరగకుండా ఉండడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి అని ఆలోచించవలసిన అవసరం ఉంది. అవి తీసుకుంటే....

Sri A. Madan Mohan :—I take the sentiments of the House Sir

శ్రీమతి జి. ధనసూర్యావతి —నా నియోజకవర్గములో ఇందిరమ్మ అనే గవర్నమెంటు హాస్పిటల్ డాక్టరు మూడు నెలల కడుపుతో ఉన్న స్త్రీకి బిడ్డతో

సహా, ఉపాధ్యాయులు చేశారు. ఇక్కడిగానే ఉంది, ఆయన చెప్పారు. అటువంటి నెగ్లిజెంట్ పనులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి అటువంటివి జరక్కుండా మంత్రిగారిని చర్య తీసుకోమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— ప్రతి సభ్యులూ వారి మనస్సులో ఉన్న బాధ అంతా చెబుతున్నారు.

( ఇంటరప్షన్స్ )

Every Member has got a right to put his question and expect an answer. But the entire right is controlled subject to the availability of the time and answering the other questions. We will go to the next question.

L.A. Qs. Postponed from 15.2.81.

Demands of the Auxiliary Nurse Midwives and Health Visitors

15—

*6400–Sri Ch. Lakshmayya (Luxettipet) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that fifty five M.L.As., submitted a joint representation on 3—3—1980 listing out therein some of the demands of the Auxiliary Nurse Midwives & Health Visitors of the State Medical and Health Department.

(b) if so, the stage at which the matter stands now; and

(c) the number of demands agreed to and implemented?

Sri A. Madan Mohan :—

(a) Yes, Sir.

(b) & (c) One of the demand viz. sanction of Ration Allowance on par with staff nurses, is under consideration along with the recommendations of the Allowance Rationalisation Committee constituted for the purpose. The other demand is about Uniform Allowance. The Uniform Allowance for Auxlliary Nurse Midwives was enhanced from Rs. 40 to Rs. 100 per annum and the washing allowance to Rs. 10 per mensum. The Association demanded further enhancement of Uniform Allowance to Rs. 180 per annum. This was also considered by the Allowance Rationalisation Committee and its recommendation is being examined. The third demand is for creation of promotional avenues. This was considered and orders have been issued in G.O.Ms. No, 1084 M & H. dt. 23–12–1980 providing promotional avenues to Auxiliary Nurse Midwives to Health Visitors' posts. The fourth demand is regarding removal of dual control over Primary Health Centre. Orders have been issued in G. O. Ms. No. 48 (P. R.) dt. 15—2—1980 where by the Block Development Officers were asked

to delegate powers to the Medical Officers of Primary Health Centres to operate upon funds by creating a separate head of account. The Medical Officers of Primary Health Centres are also empowered to exercise disciplinary control over all the members of staff in the Primary Health Centre in the case of Government staff. In the case of non-government staff the Medical Officer is authorised to initiate disciplinary action and refer the same to the Block Development officer for imposing suitable punishment.

10.00 a.m. శ్రీ యం. శంకర్ :— అధ్యక్షా, ... ఇచ్చిన రిప్రజెంటేషన్. ... ఇచ్చి ... సంవత్సరం దాటుతున్నది. 55 మంది శాసన సభ్యులు కాక నంతకు 300 మంది శాసన సభ్యులు ఇస్తేనే దానికి విలువ వుంటుందేమో నాకు అర్థం కావడం లేదు. వాళ్ళ డిమాండ్సులో ఒక్కటి మాత్రం అంగీకరించలేదు. Removal of Block Development Officer control over ANMs and HVs at Primary Health Centre level. అదీ ఒక్కటి తప్ప మిగతావి ఏవి లేవు కదా. నేను తమద్వారా అడుగుతున్న ప్రశ్న ఏమిటంటే ఇప్పటికే బ్రాంచ్ లెవెల్లో వున్న 10 కేటగిరీల వారు వుంటే 8 కేటగిరీలకు సంబంధించి డిమాండ్సు పూర్తి చేశారు. కేవలం ఎ.ఎన్.ఎం. లు మరియు హెల్తు విజిటర్సు —కు సంబంధించి కాటగిరీల వారివే కదా. చేయండి. ఇది కూడా ఏమిటంటే యూనిఫాం అలవెన్సు మిగతావారికి 180 రూపాయలు ఇస్తుంటే వీళ్ళకు 100 రూ.లు ఇస్తున్నారు. దానిని 80 రూపాయలు పెంచమన్నాం. అట్లాగే ... అలవెన్సు 75 రూపాయలు చొప్పున మిగతా వాళ్ళకు ఇచ్చినట్లుగా వారికి కూడా ఇవ్వమని అంటున్నారు. కాబట్టి అపరిష్కృతంగా వుండిపోయిన వాళ్ళ కోర్కెలు మూడు వున్నాయి అవి ఏమిటంటే

(1) Sanction of equal uniform allowance of Rs. 180 per year on par with other categories of Branch II Nursing ;

(2) Sanction of equal ration (food) allowance of Rs. 75 per month on par with other categories of Branch II Nursing ;

(3) Providing regular promotional channel to all ANMs and HVs on both medical and public health sides.

ఎందుకు వీటిని ఇప్పటివరకు వారికి ఇవ్వకుండా అపుతున్నారు ? ఇప్పటి వరకు వాటి విషయంలో ఎందుకుచర్యలు తీసుకోలేదు ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :- యూనిఫాం అలవెన్సు విషయంలో డిపార్టుమెంటువారు ఫెవరేబుల్ డిసిషన్ తీసుకొన్నారు. It has been referred to Finance Department Unless Finance clears it, I will not be able to commit it on the floor of the House. It would be amounting to committing myself. ప్రమోషన్ ఛానల్స్ వాళ్ళకు లేవని కాదు. అడహాక్ రూల్స్ ఫ్రేమ్ చేస్తున్నాం. ఎ.ఎన్.ఎంస్. ను హెల్త్ విజిటర్స్ గా ప్రమోట్ చేయవచ్చు. హెల్తు విజిటర్స్ సిక్ నర్సింగ్ కోర్స్ పూర్తి చేస్తే నర్స్ సూపరింటెండెంట్ గా పోవచ్చు. ఈ పోస్టు స్కేలు 650–1000. అక్కడ నుండి డిస్ట్రిక్ట్ ఎక్స్టెంషన్

ఎడ్యుకేటర్‌గా పోవచ్చు. దాని స్కేలు 700–1100. ఆ తరువాత పబ్లిక్ హెల్త్ నర్సు ఇనిస్ట్రక్టరుగా పోవచ్చు. ఆ పోస్టు స్కేలు 750–1300. తరువాత 950–1500 స్కేలులో పబ్లిక్ హెల్త్ నర్సు సూపర్ వైజరుగా కూడా పోవచ్చు. ప్రమోషనల్ ఎవెన్యూస్ వీళ్లకు ఆపడం అని కాదు. వీళ్ళకు కూడా ఎవెన్యూస్ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. All these things are under consideration of the Government we are framing rules.

శ్రీ కె. గోవిందరావు :— ఇవి ఒక సంవత్సరం నుంచి అపరిష్కృతంగా వున్నాయి. మెమొరెండం సంవత్సరం క్రితం ఇవ్వబడింది. కాబట్టి ఇప్పటికైనా దీనికి ఒక టైమ్ లిమిట్ పెట్టి పరిష్కరించడం మంచిది.

Sri A. Madan Mohan :—Right now they are in the finance Department. From our side we have not taken so much time. We have also recommended to the Finance Department. I will not be able to commit myself unless it is cleared by the Finance.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—3–8–80 వ 55 మంది శాసన సభ్యులం కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చాం. అంతేకాకుండా మంత్రిగారిని స్వయంగా కలిసి కూడా చెప్పాం. ఈ విషయం శాసన సభలో వస్తుందని మంత్రిగారికి తెలుసు. అప్పాంటప్పుడు దానిని ఫైనాన్స్ డిపార్టుమెంటుకు పంపించాం. అక్కడ పరిశీలనలో వుంది అనే రకంగా చెప్పే పద్ధతి బాగాలేదు. అలా చెప్పే బదులు ఆరోగ్యశాఖా మంత్రిగారు ఫైనాన్స్ మినిస్టరుగారితోనూ, ఫైనాన్స్ సెక్రటరీగారితోనూ మాట్లాడవచ్చుకదా, వారితో ఎందుకు మాట్లాడలేదు కనీసం ఇప్పటికైనా ఫైనాన్స్ సెక్రటరీగారితోనూ, మినిస్టరుగారితోనూ చర్చించడానికి ప్రయత్నం చేయండి. సుమారు 55 మంది శాసన సభ్యులు విజ్ఞప్తి చేసినప్పుడు దానిని సీరియస్‌గా తీసుకోవాలి. ఇప్పటికైనా ఫైనాన్స్ సెక్రటరీగారితో మాట్లాడి అడ్డంకు లేమైనా వుంటే ఓవర్‌కం చేసి వీలైనంత త్వరలో దీనిని పరిష్కరించడానికి పూనుకొంటారా?

శ్రీ ఎ. మదన్ మోహన్:—సీరియస్‌గానే తీసుకొన్నాను. గౌరవ సభ్యులంటే నాకు ఎంత గౌరవం వుందో వారికి కూడా తెలుసు. వారు చెప్పిన సబ్జక్టు మాటర్‌కు ఇంపార్టెన్స్ ఉన్నా లేకపోయినా కూడా గౌరవ సభ్యులు చెప్పినందువల్ల చాలా చురుకుగా పని చేస్తాను. ఫైనాన్స్ సెక్రటరీ గారితో మాట్లాడతాను.

## Enquiry Report on the Wrong Operation of Nasreen Bhanu in S.D. Eye Hospital

16—

*6464–Sri Ch. Kasaiah (Kothagudem) :—Will the Minister for Health & Medical be pleased to state :

(a) wether it is a fact that the enquiry report regarding the wrong operation of Nasreen Banu in Sarojni Devi Eye Hospital over ;

(b) if so, a copy of the report will be placed on the Table of the House ; and

(c) the action taken on the concerned doctors ?

Sri A, Maden Mohan :—

(a) No Sir.

(b) Does not arise.

(c) The concerned doctors of the hospital were kept under suspension. An Enquiry Officer has been appointed to conduct departmental enquiry against the Doctors and report to Government. But the concerned doctors have filed a Representation petition in the Andhra Pradesh Administrative Tribunal against the oppointment of Enquiry Officer. The Andhra Pradesh Administrative Tribunal granted interim stay orders. Hence enquiry could not be conducted. The case is pending in Andhra Pradesh Administrative Tribunal. Further action in this regard will be taken soon after Representation Pettion is disposed off.

Minister for Law (Sri E. Ayyapu Reddy) :—I would only request the Members to note Rule 43 sub rule (xxii) it shall not ordinarily ask about matters pending before any statutory tribunal or statutory authority performing any judicial or quasi-judical functions or any Commisssion or Court of Enquiry appointed to enquire into or investigate any matter but may refer to matters concerned with procedure or subject or stage of cnpuiry if it is not likely to prejudice the consideration of the matter by the Tribunal or Commission or Court of enquiry or before a Court or a competent authority.

Sri M. Venkaiah Naidu :—There was a ruling from the Chair. I would like to bring to the notice of the new Speaker. We are not going into the merits. సబ్జక్ట్ మాటర్ యొక్క మెరిట్స్, డిమెరిట్స్‌లోకి పోకుండా ఏదైనా ఇన్‌ఫర్మేషన్ ఎలిసిట్ చేయవచ్చు. కాబట్టి ఇప్పుడు నేను మెరిట్స్‌లోకి పోవడం లేదు. ఈ ఎంక్వయిరీ రిపోర్టు ఆలస్యం అయిపోయింది. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇంటరిమ్ స్టే ఇచ్చింది. ఆ ఇంటరిమ్ స్టే ఆర్డరు ఇచ్చినప్పుడు దానికి గవర్న మెంట్ ప్లీడర్ అబ్జక్షన్ చెప్పి విత్‌డ్రా ఎందుకు చేయించలేదు? ఇంతకు ముందు గవర్న మెంట్ ప్లీడర్ ఆ అబ్జక్షన్ పెట్టకపోతే ఇప్పుడైనా దానిని విత్‌డ్రా చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— గవర్నమెంట్ ప్లీడర్ కంటెస్ట్ చేయడం జరిగింది. స్టే వచ్చిన తరువాత ఎక్స్‌పెడైట్ చేయడానికి కూడా వారు ప్రయత్నం చేస్తున్నారు. In fact the Government pleader has already addressed to the Tribunal asking for speedy disposal of the case.

మిస్టర్ స్పీకర్ :—స్టే ఆక్కడ వుందా?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— నో ఇన్‌ఫర్మేషన్.

Sri E. Ayyapu Reddy:—Matter was posted before the Tribunal I think the Advocate General was also asked to appear on behalf of the Government.

శ్రీ యం. ఓంకార్ :— దురదృష్టకరమైన విషయం ఏమిటంటే చట్టం యొక్క ముసుగులో పెద్ద పెద్ద నేరస్థులు తప్పించుకొంటున్నారు. ఇప్పుడు అయ్యపురెడ్డిగారు చెప్పిన విషయాలనూ, వారి అబ్జర్వేషన్‌నూ నేను క్వశ్చన్ చేయడం లేదు. వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లుగా దానియొక్క మెరిట్స్‌లోకి పోకుండా ఇన్‌ఫర్మేషన్ ఎలిసిట్ చేయవచ్చు. ఇక్కడ పాయింట్ ఏమిటంటే ఒక కన్ను ఆపరేషన్ చేసే బదులు రెండు కన్ను ఆపరేషన్ చేసారు, ప్రపంచమంతా సెన్సేషన్ క్రియేట్ అయింది. విచారణకోసం ఆఫీసరును వేస్తే విచారణ జరగకుండా స్టే తేవడం అనేది మామూలు పద్ధతిలో జరగదు. ప్రభుత్వం తరపు నుంచే ప్రభుత్వ ప్లీడర్ వెళ్లే కన్వెంషన్ అనేది వుందా లేదా? ఇప్పుడు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ స్టే ఇవ్వడం, తరువాత అప్పల్యూట్ చేయడం జరిగింది. అంటే గవర్నమెంటు ప్లీడరు పాల్గొనకనైనా వుండి వుండాలి లేదా పాల్గొన్న తరువాత పట్టీ పట్టనట్టు అయినా ఊరుకొని వుండి వుండాలి. కాబట్టి వాస్తవం చెపుతారా?

Sri A. Madan Mohan: -I refute such allegations. But Government did contest, and the Government Pleader did appear. We have requested the Advocate General to apper because the matter is so important.

Results in X Class Examination in Z.P. High School at Jarasangam, Zaheerabad Tq.

18—

+6611 —Sri Ch. Vittal Reddy(Narsapur): —Will the Minister for Education be pleased to state:

(a) whether it a fact that during the last 15 years, not a single student has passed in the 10th Class Examinations, from the Z. P. High School at 'Jarasanghani' in Zaheerabad taluk of Medak district; and

(b) whether orders will be issued for a thorough enquiry into the matter and for taking necessary action in the matter?

శ్రీ బి. వెంకటరాం రెడ్డి:—(ఎ) కాదండి. 1974, 1976, 1977, 1978, 1979 సంవత్సరాలలో జరిగిన పరీక్షలలో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాని మాట నిజం.

(బి) ఈ విషయమై ఒక విచారణ జరిగింది. దీనికి సంబంధించిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ విషయంలో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ ... ప్. ... రెడ్డి ... ... అడుగుతున్నారు. తరువాత పాస్ కాలేదు అన్నారు. లేదు, ... ... ఏమి ... ... ఉన్నదో మీరే నిర్ణయం చేయవలసి ఉన్నది. 15 సంవత్సరాల నుంచి కాకపోతే 7, 8 సంవత్సరాల నుండి వరుసగా ఒక పిల్లవాడు కూడా పాస్ కాని స్కూలు హెడ్ మాస్టర్‌ను, ఇంకా టీచర్స్‌ను యథావిధిగా అక్కడే ఉంచడ అంటే హెడ్ మాస్టర్‌కి ఇతరులకు సంబంధం వున్నదా ... హెడ్‌మాస్టర్ ... ... ... ణాలు చెప్తారా ?

శ్రీ పి. వెంకటరాంరెడ్డి :— మొట్టమొదట లేదు అనడానికి కారణం వారి ప్రశ్నలో 15 సంవత్సరాలు అని వ్రాసిన దానికి లేదు అని. ఎక్కువైతే జీరో వున్నదో ఆ సంవత్సరాలు చెప్పడం జరిగింది. హెడ్‌మాస్టర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసే విషయం పంచాయితీరాజ్‌కు సంబంధించిన విషయం. వారికి వ్రాయడం జరుగుతూ వున్నది. ఈ సంవత్సరం వచ్చిన రిజల్ట్స్‌లో నిల్ రాలేదు. అంతకుముందు ఆ స్కూల్‌లో 1970, 71, 72, 73 సంవత్సరాలలో సెంట్ పర్సెంట్, 61.8 పర్సెంట్ యిట్లా రిజల్ట్స్ వచ్చి 1974 తరువాత రిజల్ట్సు పడిపోవడం జరిగింది. కాబట్టి ఆ హెడ్‌మాస్టర్‌ను బదిలి చేసే విషయం పంచాయితీ రాజ్ డిపార్ట్ మెంట్‌కు వ్రాసి తప్పకుండా చూస్తాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అంతకుముందు బాగా రిజల్ట్సు వస్తున్నాయి. 1974 నుంచి కొన్ని సంవత్సరాలలో జీరో రిజల్టు వచ్చినది. స్కూల్ యినస్పెక్టర్స్, డి ఇ. ఓ. పీరియాడికల్‌గా యినస్పెక్షన్ చేయడం జరిగిందా ? జరిగితే ఎన్ని సార్లు జరిగింది. ఇంత పూర్ రిజల్ట్సు వస్తున్నప్పుడు ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు చెప్తున్నారా లేదో ఆలోచించడం ఆ యినస్పెక్టర్, డి.ఇ.ఓ, బాధ్యత కాదా ? వారు బాధ్యత నిర్వహించారా ?

శ్రీ పి. వెంకటరాంరెడ్డి :— స్కూల్ యినస్పెక్టర్ ఎన్నిసార్లు వెళ్లా రనేది చెప్పలేను గాని పీరియాడికల్‌గా యినస్పెక్షన్ జరిగింది. నేను సేకరించిన సమాచారం బట్టి ఆ స్కూల్ యింటీరియర్ ప్లేస్‌లో ఉండడంబట్టి ఉపాధ్యాయులు ఎప్పాయింట్ చేసిన తరువాత శెలవు పెట్టడం, వేరే ప్లేసెస్‌కు వెళ్ల డానికి ప్రయత్నం చేయడంవల్ల యిలాంటి పరిస్థితి రావడం జరిగింది. ఇలాంటి స్కూల్స్ ఎక్కడైనా ఉంటే వాటినన్నిటిని సమీక్ష చేసి వీటి స్టాండర్డ్స్ యింప్రూవ్ చేసే విషయం పరిశీలన చేసి రిపోర్టు యివ్వమని కోరడం జరిగింది, అది త్వరలోనే వస్తుంది. నెక్స్టు ఎకడమిక్ యియర్‌లో యిలాంటి స్కూల్స్‌లో ఏ విధంగా చేస్తే పరిస్థితులు మెరుగు పరచాలని ఆలోచించి చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :— మొదటిది, హెడ్‌మాస్టర్ పొరపాటు ఉండాలి. రెండవది, టీచింగ్ స్టాఫ్ పొరపాటు. మూడవది, అసలు మేనేజిమెంట్, సెక్రటరి, జిల్లా పరిషత్. ఈ ముగ్గురిపైన ఏ చర్యలు తీసుకొన్నారు ? సెక్రటరి, జిల్లా పరిషత్ 1974 నుంచి యిప్పటివరకు—ఈ సంవత్సరం తీరో 18 పర్సెంట్

వచ్చినది అనుకోండి - పూర్ రిజల్ట్స్ రావడానికి కారణాలు ఏమిటని గవర్నమెంట్ భావిస్తున్నది. ఆ కారణాలు రెక్టిఫై చేసేవానికి ఏ చర్యలు తీసుకుంటున్నది ?

శ్రీ వి. వెంకటరాంరెడ్డి :— నేను మనవిచేశాను. ఇద్దరు సీనియర్ ఆఫీసర్స్ పంపించడం జరిగింది. వి. స్కూల్‌లో ఉండే పరిస్థితి గురించి నివేదిక యివ్వమని చెప్పడం జరిగింది. ఆ నివేదిక పరిశీలనలో వున్నది. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. మీరు చెప్పినట్లు యిలాంటి పూర్ రిజల్ట్ వచ్చే స్కూల్స్ ఉన్నాయి. వాటన్నిటి సమీక్ష చేసి చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి :— ఆ హెడ్ మాస్టర్ ఎన్ని సంవత్సరాల నుంచి అక్కడ పని చేస్తున్నారు. ఆ జిల్లా పరిషత్‌కు సంబంధించినది నాకు సంబంధించినది కాదు అని మంత్రిగారు అంటున్నారు. జిల్లా పరిషత్‌కు సంబంధించినది అయినప్పటికి ఎన్ని సంవత్సరాల నుంచి హెడ్‌మాస్టర్ అక్కడ పని చేస్తున్నారు ? వెంటనే బదిలీ చేసి వేరేవాళ్ళను నియమించేటందుకు చర్య తీసుకుంటారా ?

శ్రీ వి. వెంకటరాంరెడ్డి :— ఆయన 5-7-74 నుంచి 9-12-80 వరకు అక్కడ ఉన్నాడు. ఎన్నోసార్లు యిన్స్‌పెక్టింగ్ ఆఫీసర్స్ అక్కడ యిన్స్‌పెక్ట్ చేయడం, అడ్మినిస్ట్రేటివ్, ఎకడమిక్ మెజర్స్ ఏమేమి తీసుకోవలసింది అనేకమైన సజెషన్స్ యివ్వడం, జిల్లా పరిషత్ అథారిటీస్‌కు వ్రాయడం జరిగింది. జరిగిన తరువాత కూడ ఈ రకంగా హెడ్‌మాస్టర్ యినెఫిషియంట్‌గా మేనేజ్ చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. తగిన చర్య తీసుకోడానికి జిల్లా పరిషత్‌కు వ్రాస్తాము. ట్రాన్స్‌ఫర్ అనేది - చాల బాడ్‌గా చేసినటువంటి ఆయనను యింకో స్కూల్‌కు బదిలీ చేయడం అనేది న్యాయం కాదు. ఏమి చేయడం అనే విషయం ఆలోచన చేస్తాము. Transfer cannot be a punishment for improving his efficiency. We will see that he gives up his inefficiency.

మిస్టర్ స్పీకర్ :— మినిట్స్ బుక్ ఆఫ్ రికార్డ్సులో ఎక్కడానికి ఎన్ని సంవత్సరాలు యిట్లా చేస్తే ఎక్కుతారు ? 10-20 a.m.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : పి.డబ్ల్యు.డి లో పని చేసేవారికి ఎ.ఇ., ఇ.ఇ. ప్రమోషన్ యిచ్చినట్లుగా ఈ హెడ్‌మాస్టరుకు కూడ ప్రమోషన్ యిస్తారా?

## Starting of Private Colleges in the State

20—

*6805—Sri D. Chinnamallaiah (Indurthy) : —Will the Minister for Technical Education be pleased to state :

(a) the number and the places where private Engineering Colleges where permitted to start functioning from this year;

(b) whether the rule of reservation for S. Cs. and S. Ts. will be applicable to these colleges; if not the reasons therefor;

(c) the conditions for admission into these colleges ; and

(d) the reasons for not according permission to start privat Engineering College at Warangal ?

సాంకేతిక విద్య, భారతీయ వైద్య శాఖ మంత్రి (శ్రీ టి. హాయగ్రీవాచారి):—(ఎ) ఈ సంవత్సరం అనగా 1980–81 లో ఈ క్రింది చోట్ల ప్రవేట యాజమాన్యం క్రింద 8 ఇంజనీరింగు కళాశాలలు ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

1. భీమవరము 2. గరవిడి 3. కడప 4. హైదరాబాదు 5. వరంగల్లు 6. మచిలీపట్టణం 7. తాడేపల్లి 8. విశాఖపట్టణం.

(బి) అవునండి.

(సి) సంస్థలలో చేర్చుకోవడానికి వాటిని నడపడానికి నిర్ణయించి ప్రామాణిక సూత్రాల వివరణ సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

(డి) 1980–81 లో వరంగల్లులోని ఏకశిలా విద్యా సంఘం యాజమాన్యం క్రింద వరంగల్లులో ఇంజనీరింగు కళాశాలను ప్రారంభించడాని ప్రభుత్వం ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

Statement placed on the table in reply to (c)

1. The intake into each Institution shall ordinarily be is 120 seats per year in any disciplines offered in the College. In any case, the intake in a College shall not exceed 200 in all when additional courses in other disciplines are started.

2. 70% of the seats in each discipline should be filled on merit-cum-capitation fee basis and the rest of the seats may be filled at the discretion of the management by following the rules and procedures of admission.

3. The age limits and minimum entry qualifications for admission to the institutions shall be as in the case of the Engineering Colleges/Polytechnics under the administrative control of the affiliating University/State Board of Technical Education.

4. Admissions shall be made into the Institutions only after the approval of the selection by the Director of Technical Education.

5. The Government shall have the right to alter the percentage of seats reserved for the merit-cum-capitation fees pool and management pool and also to fix the quantum of capitation fees, donations and other fees from time to time.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఇది చాల ముఖ్యమైన సమస్య. ఈ ప్రైవేటు యింజనీరింగ్ కళాశాలలు ప్రారంభించినప్పుడు ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శక సూత్రాలు ఏమిటి ? మీరు పరిగణనలోకి తీసుకున్న విషయాలు ఏమిటి ? ఇనీషియల్‌గా ఎంత ఎమౌంట్ డిపాజిట్ చేయాలని రూల్ ప్రవేశ పెట్టారు? ప్రవేశపెడితే ఎన్నికళాశాలలు ఆ డిపాజిట్ జమ చేశారు ? ప్రభుత్వం నిర్దేశించినటువంటి కాపిటేషన్ ఫీజ్ కూడ తెలియజేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఈ కళాశాలలలో కొన్ని సూత్రాలు చేసినారు. ఆ సూత్రాలను అనుసరించడానికి యూనివర్శిటీకి వ్రాయడం జరిగింది. యూనివర్శిటీవారు ఆ సూత్రాలను ఆమోదించడానికి, ఎఫిలియేట్ చేయడం, చేయకపోవడం వారిమీద వున్నది. కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము. ఆ సూత్రాలు పాటించకపోతే అప్పుడు ప్రభుత్వం మరల ఆలోచించవలసిన అవసరం వున్నది. ఇంజనీరింగ్ కాలేజ్ సీట్‌కు 25 వేల రూపాయలు ఫీజ్. ఆ విషయమై కాబినెట్‌కు నోట్ పోతున్నది. ఈ కళాశాలల యొక్క పనిని బట్టి దానిని నడపడం చూసిన తరువాత మరల కాబినెట్ ముందరకు వస్తుంది. సీట్స్ సంఖ్య 120 ఉండాలి. 200 సీట్స్‌కు మించరాదు. యూనివర్శిటీవారు అక్కడ కెపాసిటి బట్టి చెపుతారు. 20 పర్సంట్ రిజర్వేషన్ చేస్తున్నది. ఈ సంవత్సరం కాబినెట్ డెసిషన్ యింజనీరింగ్ కాలేజి కొరకు యివ్వబడినాయి. విశాఖపట్టణం, మచిలీపట్టణం, తాడేపల్లి ఈ మూడింటికి డైరక్టరు, సెక్రటరి కూర్చుని పర్సంటేజ్ ప్రకారం బి.సి., ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్ రూల్ అప్లయి చేస్తారు. ఈ సీట్స్ గురించి డైరక్టరుకు అప్పగిస్తున్నాము. ఈ సంవత్సరం అనుభవం తరువాత సక్రమమైన నిర్ణయానికి రావాలి. ఈ సంవత్సరం యింతో అంతో లోపం ఉన్నప్పటికి వచ్చే సంవత్సరం నుంచి అది పూర్తిగా సవరించి కట్టుదిట్టాలలో పెట్టి నడపడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ యన్. విజయరామరాజు :—గత సంవత్సరమే గరివిడిలో ఇంజనీరింగు కాలేజి ప్రారంభించడానికి ప్రభుత్వం వారు అనుమతించినప్పటికి, ఇంతవరకు అక్కడ స్టార్ట్ చెయ్యకపోవడానికిగల కారణాలు ఏమిటో చెప్పాలి. రెండవది— యీ ప్రైవేట్ కాలేజెస్ వారు వేలకొలది కాపిటేషన్‌ఫీజు స్టూడెంట్స్ నుంచి వసూలు చేయడం కొరకు ప్రారంభిస్తున్నారు. అందువలన, ప్రైవేటు ఇంజినీరింగు కాలేజెస్‌కు పర్మిషన్ ఇచ్చేటప్పుడు విద్యార్థుల నుంచి కాపిటేషన్ ఫీజు వసూలు చేయకుండా ఎడ్మిషన్స్ ఇవ్వాలని ఆదేశాలు ఇస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—గరివిడి కళాశాల విషయంలో, వారికి పెద్ద ఇండస్ట్రి వున్నది కాబట్టి కాపిటేషన్, డొనేషన్ ఏమీ లేకుండా ప్రారంభించడానికి అనుమతి ఇవ్వబడింది. 30 లక్షల రు.లు డిపాజిట్ బ్యాంకు ఎకౌంట్ చూపించ మనడం జరిగింది. వారు 30 లక్షలు డిపాజిట్ చూపించడంగాని, బ్యాంకు గ్యారంటీ గాని ఇవ్వదలచుకోలేదు. పెద్ద ఇండస్ట్రి, సంస్థ మాకు వున్నది. మేము కాలేజి నడపదలచుకున్నాం కాబట్టి, బ్యాంకు గ్యారంటీ లేకుండా అనుమతి ఇవ్వ మని వ్రాశారు. అది పరిశీలనలో వున్నది. ఈ విషయాలు మళ్లీ కాబినెట్‌కు పోతున్నవి. 30 లక్షలు జాయింట్ ఎకౌంట్ పెట్టమని, లాండ్ వుండాలని,

పరికరాలు వుండాలని, అడ్మిషన్ రూల్సు వారు అమలుజరపాలని. అయితే, యీ మధ్య వారు మేము బ్యాంక్ గ్యారంటీ ఇవ్వము అన్నారు. బ్యాంక్ గ్యారంటీ ఇవ్వడానికి సిద్ధంగా లేరు కాట్టి అది మొత్తం పరిశీలి-చాలి. 20 పర్సెంట రిజర్వేషన్—యస్.టి. యస్.సి. బి.సి. కొరకు—కాపిటేషన్ ఫీజు లేకుండా, స్కూలు ఫీజు లేకుండా వుండాలని అవకాశం కల్పించబడి ది.

శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, ఇలా మెరిట్ చూడకుండా, మెడిసిన్ లోను, ఇంజినీరింగులోను తీసుకోవడంవలన కుడి కన్నుకు ఎడమకన్ను, కుడి కాలుకు ఎడమకాలు, అసివేయడం జరుగుతున్నది. ఈ ప్రొఫెషన్సులో డిటిరేషన్ వచ్చింది. అట్లాగే ఇంజినీరింగులో చదుతూ చదుతూ వున్నవి పడిపోతున్నవి. అందువలన, మెరిట్‌ను రక్షించడానికి, కాపిటేషన్ ఫీజు తీసుకుని సీట్సు ఇచ్చే పద్ధతికి ప్రభుత్వం స్వస్తి చెబుతుందా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :— అధ్యక్షా, కాపిటేషన్ ఫీజు ఇచ్చినప్పటికి, అందులో 70 పర్సెంట్ మెరిట్ ప్రకారం వుండాలని, మిగతా 30 పర్సెంట్ వారు యూనివర్శిటీ పెట్టే నియమాల ప్రకారం — మినిమమ్ మార్క్సు ప్రకారం ఆ కమిటీ నిర్ణయించాలని పెట్టాము.

శ్రీ బి. నిరంజన్ రావు (మల్లీశ్వరమ్) :— అధ్యక్షా, ఈ 20 పర్సెంట్ బి.సి., యస్.సి. సీట్సుకు సంబంధించిన— ఇంజనీరింగు కాలేజెస్‌లో—లిస్టు గవర్నమెంటు తెప్పించుకున్నది. ఇవాళ మార్చి 6వ తారీకు, ఇంతవరకు వాటిని పంపించలేదు. వెంటనే సెలెక్టు చేసి పంపిస్తారా ? మచిలీపట్నం కాలేజి లిస్టు కూడ అందులో వున్నది.

శ్రీ టి. హయగ్రీవాచారి :—మచిలీపట్నం, వైజాగ్ లిస్టులు వచ్చాయి ఆ రెండు లిస్టులు పరిశీలిస్తున్నారు. తాడెపల్లిగూడెం నుంచి ఇంకా రాలేదు. ఇవాళ రేపట్లో ఆ లిస్టుల గురించి డిసైడ్ అవుతుంది.

శ్రీ కె. సత్యనారాయణ :—మాకిచ్చిన నోట్‌లో 70 పర్సెంట్ కాపిటేషన్ కమ్ మెరిట్ అన్నారు. 20 పర్సెంట్ గవర్నమెంటు అన్నారు. ఇంకా పది పర్సెంట్ మిగిలి ఉన్నది. ఆ పది పర్సెంట్‌కు సంబంధించి ఎవరు నిర్ణయిస్తారు ? ఈ గవర్నమెంటు నిర్ణయించేది— మెరిట్ పై నిర్ణయిస్తారా, లేక వేరే ఏమైనా రూల్స్, నార్మ్స వున్నాయా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—కాపిటేషన్ ఫీజు ఇచ్చేవారు 70 పర్సెంట్, మిగతా 30 పర్సెంట్‌లో యూనివర్శిటీ రూల్సు ప్రకారంగా కమిటీ వారు నిర్ణయిస్తారు.

10-30 a.m. శ్రీ సిహెచ్. శ్యామలరావు :—అధ్యక్షా, ఈ బి. సి. కి 25 పర్సెంట్ అన్నప్పుడు అన్నిచోట్లా ఇప్పుడు 25 పర్సెంట్ ఎడ్మిషన్‌కు అవకాశం వున్నదా ? రెండవది — గరివిడికి సంబంధించి. ఇంజనీరింగు ఇతర కాలేజెస్‌కు సంబంధించి ప్రైవేటు ఇంజనీరింగు కాలేజి ప్రారంభించడానికి శాంక్షన్ వచ్చింది, మిగతా

వారి వలె వీరు కాపిటేషన్ ఫీజు కలెక్ట్ చెయ్యడం లేదు. వారు 30 లక్షల డిపాజిట్ ఎగ్జంప్షన్‌కు పెట్టుకున్నారు. దానిని గవర్నమెంటు కన్సిడర్ చేస్తుందా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—దానిపై కాబినేట్ డెసిషన్ తీసుకోవాలి.

శ్రీ ఎం ఓంకార్ :— ఈ ప్రైవేటు ఇంజనీరింగు కాలేజెస్ పూర్తిగా ధనికులు మాత్రమే చదవుకోడానికి అవకాశం కల్పించేవిగా ఉన్నాయి. ఈ పద్ధతిని రద్దు చెయ్యాలని చాలా ఆందోళన జరిగింది. రిప్రజెంటేషన్సు వచ్చాయి. దీనిని పునరాలోచన చేస్తారా ? పాయింట్ 2 లో—

70% of the seats in each discipline should be filled on merit-cum-capitation fee basis and the rest of the seats may be filled at the discretion of the Management by following the rules & procedures of admission'' అంటూ, క్రింద 5వ పాయింట్‌లో—'

they Government shall have the right to alter the percentage of seats reserved for the merit-cum-capitation fees pool and management pool and also to fix the quantum of capitation fees, donations and other fees from time to time. దీనినిబట్టి చూస్తే ఒక నిర్దిష్టమైన రూలు, ప్రొసీజర్ ఏమీ వున్నట్టు కనబడడం లేదు, డబ్బునుబట్టి, ఆదాయాన్ని బట్టి అవసరమైన విధంగా మార్చుకోవచ్చునని అర్థం వస్తున్నది. ఇంత అనిశ్చిత పరిస్థితి ఎందుకు వున్నది? మూడవది-ఇప్పుడు యస్.సి., యస్.టి., బి.సి., ల వారికి ఇస్తున్న రిజర్వేషన్ ఎంత? వారిని ఏ బేసిస్‌పై సెలెక్టు చేస్తారు?

శ్రీ టి. హయగ్రీవాచారి:— ఇప్పుడు జనరల్ ఎడ్మిషన్స్‌లో రూలు ప్రకారం బి.సి. కి 25 పర్సెంట్, యస్ సి, 14 పర్సెంట్, యస్.టి. 4 పర్సెంట్ 30 పర్సెంట్ ఆఫ్ ది సీట్సులో, ఇచ్చిన దామాషా ప్రకారం సీట్సు ఇస్తారు, దీని వలన వారికి నూటికి 12,8,2 వసాయి. ఇది రిజర్వేషన్ ఇంక రూల్సు మార్చడం అన్నది యీ ఎక్స్‌పెరిమెంటు జరుగుతున్నది, కాబినెట్ రిపోర్టు తెప్పించమని ఇది సరిగా జరుగుతున్నదా, లేదా అనేది పరిశీలించడం జరుగుతుంది. ప్రైవేటు కాలేజెస్‌లో వారిష్టం వచ్చినట్లుగా వారు చెయ్యడానికి లేదు. రూల్సు బట్టే చెయ్యవలసి ఉంటుంది. ఇంక, కాపిటేషన్ ఫీజు ఎక్కువ అనుకుంటే ప్రభుత్వం దానిని తక్కువ చెయ్యడానికి అవకాశం ఉంది. 20 వేలు ఎక్కువ అని అనుకుంటే దానిని పది వేలు చెయ్యవచ్చు. పర్సెంటేజి ఆఫ్ సీట్సుగాని, ఇతరత్రా అనేక విషయాలలో ప్రజలకు లాభదాయకంగా వుండే విధంగా చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది.

శ్రీ పి. శ్రీరామమూర్తి:— ఈ కాపిటేషన్ ఫీజులో కూడ రెండు వెరైటీస్ ఉన్నాయి. ఒకటి రశీదు ఇచ్చేది. రెండవది రశీదు ఇవ్వనటువంటిది. మేము మెరిట్‌పై చేస్తున్నాం అంటున్నారు మంత్రిగారు. హయెస్ట్ మార్కుస్ వచ్చిన వారు కాపిటేషన్ ఫీజు ఎంత వుందో అంత కట్టినా సీటు రావడంలేదు. 60 పర్సెంట్స్ మినిమమ్ మార్కుస్ అంటున్నారు. ఆ 60 పర్సెంట్ వచ్చిన

వారు 30 వేలు ఇస్తే పది వేలకు రశీదు యిచ్చి, 20 వేలు బ్లాకులో, పాకెట్‌లో వేసుకుంటున్నారు. దీనిపై ఎటువంటి పాలసీ ప్రభుత్వానికి వుంది? దీనిని ఏవిధంగా కంట్రోలు చెయ్యగలరు?

శ్రీ టి. హయగ్రీవాచారి:— అక్కడి కమిటీ వారు రూల్సును అతిక్రమించినట్లయితే తప్పకుండా వారిపై చర్య తీసుకుంటాము.

శ్రీ బి. సమ్మయ్య:—ఎస్ సి.ఎస్.టి. అభ్యర్థుల విషయంలో రిజర్వేషను పాటించబడుతుంది అన్నారు. సి లో మిగిలిన సీట్లు మేనేజిమెంటు డిస్క్రిషన్ అన్నారు అందులో వారు రిజర్వేషను అమలు చేయకపోతే పరిస్థితి ఏమిటి? అక్కడ కూడా అమలు జరిపేట్లు పరిశీలన చేయిస్తారా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— ఎస్ సి, ఎస్.టి, బి.సి లకు రిజర్వేషను ఉండాలనే విషయంలో కేబినెటు నిర్ణయం తీసుకున్నది. దానిపై వెనుకకు పోయే ప్రశ్న లేదు. ఎప్పుడైనా మార్పు చేయావలసిన అవసరం వచ్చినప్పుడు, కాపిటేషను ఫీజు తగ్గించడం విషయంలో కాని 20 శాతాన్ని 25 శాతానికి పెంచడం విషయంలో కాని ప్రభుత్వం డిస్క్రిషన్ ఉపయోగించడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— వారు 30 లక్షలు కట్టాలి. వారు కట్టడం లేదు. మెరిట్ కం కాపిటేషన్ ఫీజు అంటున్నారు. ఒకసారి లిస్టులు తెప్పించి పరిశీలన చేస్తారా? ఈ కళాశాలల్లో ఎక్కడైనా పూర్తిగా మెరిట్ ప్రకారం జరిగి ఉంటే నా శాసన సభ్యత్వానికి రాజీనామా ఇస్తాను. వాకాడు వంటి చోట్ల మెరిట్‌తో సంబంధం లేకుండా 35 మార్కులు వచ్చిన వారికి సీట్లు ఇచ్చారని రుజువు చేయగలను. 25 వేల రూపాయిల కాపిటేషను ఫీజుకు పర్మిషను ఇనే అంతకంటె ఎక్కువ కట్టించుకుంటున్నారు. 30 లక్షలు డిపాజిటు కట్టకుండా, పరిరాలు చూపకుండా, మెరిట్‌పై సెలక్షన్స్ చేయకుండా, పర్మిట్ చేసిన కాపిటేషన్ ఫీజు కంటె ఎక్కువ వసూలు చేస్తుంటే ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నారు? 20 శాతం కూడా ఇంకా ఫైనలైజ్ చేయలేదు అంటున్నారు. విశ్వ విద్యాలయాలు ఇంకా రూల్సు ఫ్రేం చేయలేదు. ఈ విషయంపై మూడు విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సెలర్లను టెక్నికల్ ఎడ్యుకేషను డైరక్టరును ప్రభుత్వం తరపున కూర్చుండి రాష్ట్రం అంతటా ఒకే విధానం అవలంబించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటారా? అన్ని కళాశాలల లిస్టులు తెప్పించుకుని మరల స్క్రూటినీ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటారా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— ఇప్పుడే మనవి చేసాను. ఒక సమగ్రమైన నివేదికను ఎడ్యుకేషన్ సెక్రటరి తయారు చేసారు. అది కేబినెటు ముందుకు పోతున్నది. అందులో కాపిటేషను ఫీజు గురించి విశ్వ విద్యాలయాల అభిప్రాయం గురించి 20 శాతం గురించి అన్నీ ఉన్నాయి. ఆ నివేదికను పరిశీలించి కేబినెటు నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఇదంతా ఒక బిజినెస్, ఫ్రాడ్ క్రింద తయారైనది. ఎక్కువగా కట్టించుకున్న వారిని ఏమీ చేస్తారు ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—అది కూడా ఆలోచిస్తాం.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—20 శాతంసీట్లు కూడా అమ్ముకునే డేంజర్ వుంది.

శ్రీ టి. హయగ్రీవాచారి :—20 శాతం మెరిట్ ప్రకారం చేస్తారు. 80 శాతానికి కూడా మెరిట్ వుంది.

శ్రీ డి చినమల్లయ్య :—చాలా విషయాలు బైటకు వచ్చాయి. క్రొత్తగా అడుగవలసింది లేదు. పోయినప్పటికి సారాంశం అడగాలి. సమాజంలో విద్యకైనా ప్రాముఖ్యత యిస్తారని ఆశిస్తూ వచ్చాం. విద్యను వ్యాపారంగా ఉపయోగించకుండా అందరికి సమానంగా అవకాశం కల్పిస్తారని అనుకున్నాం. 25 వేలు, 30 వేలు కాపిటేషను ఫీజు అంటే ఎవరు కట్టగలరు? బి.సి. ఎస్ సి, ఎస్.టి అభ్యర్థులు కట్టగలరా? దీనికి కచ్చితంగా తీసివేయడానికి ప్రభుత్వం ఆలోచించాలని ప్రశ్న వేయడంలో ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వంలో 25 శాతం వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషను వుంటే దానిని యిక్కడ 20 శాతం చేశారు. విద్యను వ్యాపారంగాచేసే విధానం మార్చి ప్రభుత్వం ఈ ప్రవేటు కాలేజీలను తీసుకుంటారా?

శ్రీ టి. హయగ్రీవాచారి :—కేబినెటు ముందు రిపోర్టు వుందని చెప్పాను. గౌరవ సభ్యులు చెప్పిన ఉద్దేశాలను కూడా నేను కేబినెటు ముందు పెడతాను. అన్ని విషయాలు కేబినెటు ముందుకు పోతాయి.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—నేను ఒక ముఖ్య విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి సభానాయకుని దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ముఖ్యమంత్రి గారు యిక్కడ లేరు, సభానాయకుని ఐనా రప్పించండి. సాధారణ ఎన్నికల్లో జగన్నాధరావు గారు నాతో పోటీ చేసారు ప్రజలు వారిని ఓడించారు. తరువాత పరోక్ష ఎన్నిక ద్వారా వారు శాసనమండలికి ఎన్నికై వచ్చారు. ఎక్సైజ్ మంత్రి ఐనారు యిప్పుడు. నా నియోజక వర్గంలో శాసన సభ్యుణ్ణి అయిన నన్ను ఆహ్వానించకుండా, నాకు తెలియకుండా, నాకు యింటిమేషను లేకుండా ఎన్నో కార్యక్రమాలు, సభలు, ఫంక్షన్స్ జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—తమరు దయచేసి కూర్చోండి, ఇప్పుడు రూలు 329 క్రింద ఉన్నవి సభ ముందు ఉన్నాయి. మీరు చెప్పేటటువంటివి మీకే కాకుండా ఇటువైపు వారికి కూడా జరుగుతున్నట్లు చెబుతున్నారు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఏ మంత్రి ఐనా టూరుకు పోయినప్పుడు ఆ నియోజకవర్గం శాసన సభ్యునికి తెలియచేయాలి కదా. ఏ కార్యక్రమంలో నైనా శాసన సభ్యుని ఇన్‌వాల్వ్ చేయాలనేది నిర్ధారణచేసిన విషయం.

మిస్టర్ స్పీకరు:—శాసనసభ్యుల్ని అగౌరవపరచిన విషయం. అచ్చముగా ప్రతిపక్ష సభ్యులు విఠలరెడ్డిగారికే జరిగింది కాదు, స్వపక్ష సభ్యులకు జరుగుతున్నదని వారూ బాధపడుతున్నారు. రూలు 329 క్రింద నోటీసు యివ్వండి. I don't give an assurance that it will be admitted. But I will think over it.

## MATTER UNDER RULE 329

### re: (1) Concession to Students from Drought Affected Areas.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:—అధ్యక్షా, మన రాష్ట్రంలో రాయలసీమ, నల్గొండ, మహబూబ్‌నగర్ మొదలయిన జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఆ ప్రాంతములోని సర్కార్ విద్యార్థులకు ఫీజు మాఫీ యిచ్చారు. కాని ఆ ప్రాంతాలనుంచి వచ్చి ఇతర పట్టణాలలోగాని, ఇక్కడ గాని పై చదువులుగాని, మామూలు చదువులుగాని చదువుకొంటున్న పిల్లలకు ఆ సూత్రాన్ని వర్తింపచేయడంలేదు. అట్లా వర్తింపచేయకపోతే మనం యిచ్చిన సూత్రానికే విరుద్ధమవుతుంది. కరువుతో బాధపడు తున్న పిల్లలు ఫీజు కట్టుకొనలేక చదువును మానుకొనే పరిస్థితి వచ్చింది. ఎక్కడ చదువుకొంటున్నా ఈ పిల్లలుకూడ కరువు ప్రాంతాలనుంచి వచ్చిన వారే. అందువల్ల కరువు ప్రాంతాలనుంచి వచ్చిన పిల్లలు ఎక్కడ చదువుకొంటున్నా వారికి కూడ స్కూల్ ఫీ మాఫీని వర్తింపచేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్:—అధ్యక్షా, కరువు ప్రాంతాలలో కాలేజీలు వుండవు. ఎక్కడో పట్టణ ప్రాంతాలలో ఉంటాయి. డ్రౌటు ఎఫెక్టెడ్ ఏరియాస్ అని ప్రకటించబడిన ఏరియాలనుంచి వచ్చిన విద్యార్థులు యిక్కడ చదువుకొంటూ వుంటారు దానిని వర్తింపచేయడానికి ఏవో టెక్నికల్ ఆబ్జెక్షన్స్, సాకులు చెప్పడం బాగా వుండదు. అంగీకరించబడిన సూత్రాన్ని ఇంటర్‌ప్రెటేషన్‌లో ప్రభుత్వం ఎగనామం పెట్టడం అన్యాయం. కాబట్టి ఇప్పటికే వసూలుచేస్తే వాపసు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి:—ప్రభుత్వం కరువు పరిస్థితి రాగానే తనంతట తానే ఈ రకంగా దుర్భిక్ష ప్రాంతాలలో వున్న విద్యార్థులకు రాయితీలు యివ్వాలని నిర్ణయం చేయడం జరిగింది. యిచ్చిన నిర్ణయాలను టెక్నికల్ ఆబ్జె క్షన్స్ పెట్టి ఎగనామంపెట్టే ఉద్దేశ్యం ఉండదు. విషయం సాకల్యంగా పరిశీలన చేస్తున్నాము. గౌరవ సభ్యులిచ్చిన నోటీసుకు సమాధానం యివ్వడానికి కొద్ది రోజులు టైము ఇవ్వాలని కోరుతున్నాను.

( Sri A. Eswara Reddy in the Chair )

శ్రీ కొరటాల సత్యనారాయణ:—ఇప్పుడు మార్చిలో వున్నాం. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నది. అంతా అయిపోయిన తరువాత చేస్తే ఏమి ప్రయోజనము ? వెంటనే చేయాలి. ఎప్పటిలోగా చేయగలరు ?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి:—కొద్ది రోజులలో ఈ సభలోనే సమాధానం చెబుతానని మనవిచేస్తున్నాను.

re: (2) LAY-OFF IN SIRSILK LTD.

Sri P. Subbaiah:-Sir, this matter under rule 329 is related to ay-off of Sirsilk Ltd., rendering thousands of workers unemployed. తెలుసుకొంటే అది కాదని తెలిసింది. వారిచ్చిన నోటీసు చదివి వినిపిస్తాను. That is a notice under Section 25 of the Industrial Disputes Act, 1947.

"This is to inform you that we have decided to close down the ndustry and undertaking immediately on the afternoon of 31-1-1981. Consequently your services will no longer be required." కొన్ని వేల మంది కార్మికులు పని చేసే చోట మీరు రక్షణ కల్పించకపోతే కార్మికులు దిక్కు లేకుండా పోయే పరిస్థితి వుంది. కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఇప్పుడు వారికి పని లేదని చెప్పడం భావ్యం కాదు. ప్రప్రథమముగా ఆ నోటీసు విత్ డ్రా చేసుకొనే విధంగా చేయాలి. వారికి పని కల్పించాలి. యాజమాన్యం పని కల్పించకపోతే ప్రభుత్వమే టేక్ ఓవర్ చేసి వారికి జీవనభృతి కల్గించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాదు):—సిర్ సిల్క్ ఫ్యాక్టరీలో 3,000 మంది పెర్మనెంట్ వర్కర్స్ 1,200 మంది టెంపరరీ వర్కర్స్ 10-50 a.m. వున్నారు. 5, 10 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. అల్కహాలు లేనందువల్ల లే ఆఫ్ చేశామని చెబుతున్నారు. వచ్చిన అల్కహాలు కోటాను బయట బ్లాక్‌లో అమ్ముకొని కార్మికులకు పని లేకుండా చేస్తున్నారు. టెంపరరీ వర్కర్లను పెర్మనెంటు చేయడం కాకుండా పెర్మనెంటు వర్కర్లకు పని లేకుండా చేస్తున్నారు. గవర్నమెంటు మేనేజిమెంటు మీద చర్య తీసుకొని వెంటనే లే ఆఫ్ ఎత్తించి అందరికి పని కల్పించాలని కోరుతున్నాను. చాల మంది కార్మికులు దుమ్ములపాలై రోడ్లమీద తిరిగే ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రభుత్వం పేదల కోసము వున్నట్లు చెబుతారు. వెంటనే మంత్రిగారు యాజమాన్యము మీద చర్య తీసుకొని కార్మికులకు పని కల్పించాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమాలాపూర్):-అధ్యక్షా, ఈ సమస్య చాల గొప్ప వ్యక్తికి సంబంధించిన సమస్య. బిర్లా మహాశయుడు రెండవ దేవుడు. ఇక్కడ నౌబత్‌పహాడ్ పైన వున్న టెంపుల్‌ని వేంకటేశ్వరస్వామి టెంపుల్ అనరు బిర్లా టెంపుల్ అనే అంటారు. మంత్రులు బిర్లా పేరే చెబుతూ వుంటారు. 1972 లో బిర్లా అసెట్స్ 560 కోట్లు అయితే ఇప్పుడు 11,000 కోట్లకు పెరిగింది. అంటే నాలుగు రెట్లు పెరిగింది. కాని నిత్యమూ కార్మికులను బాధ పెడుతూ వుంటారు. సిర్ సిల్క్ ఫ్యాక్టరీ తెలంగాణాలో పెద్ద మిల్లు. దానిలో 4,000 మంది కార్మికులు వున్నారు. అల్కహాలు దొరకడంలేదనే నెపమైన క్లోజ్ చేస్తున్నామని అంటున్నారు. నరసింహారెడ్డిగారు చెప్పినట్లు వారికి వచ్చే అల్కహాలును బ్లాక్‌లో అమ్ముతూ లే ఆఫ్ ప్రకటించారు. బిర్లాకు దిక్కువ ఏమిటి? వేరే రాష్ట్రం నుంచి తెప్పించుకొనే శక్తిమంతుడు, ధనవంతుడు. అందువల్ల క్లోజ్ చేసినది అల్కహాలు లేనందువల్ల కాదు. వేరే కారణాలవల్ల లే ఆఫ్ ప్రకటించారు. దీనిలో పని చేసే 4,000 మంది కార్మికులు

2 నెలల నుంచి ఉపవాసం చేస్తున్నారు. పబ్లికు అండర్ టేకింగ్స్ మీద చెప్పినా మంత్రిగారి సమాధానం అదే. బిర్లా కన్‌సరన్స్ మీద పెట్టినా అదే సమాధానము. ఆ కార్మికులు అంతా ఏమి చేయాలి? బిర్లాల మీద మంత్రిగారు వత్తిడి చేసి ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరసయ్య (ఆసిఫాబాదు):—అధ్యక్షా, సిర్ సిల్క్ ఫ్యాక్టరి 18-2-81 నుండి మూతపడింది. ఆల్కహాలు లేనందువల్ల మూసివేశామని మేనేజ్‌మెంట్ వారు చెప్పారు. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టు 47 ప్రకారం సర్వీస్ నాట్ రిక్వైర్డ్ అన్నప్పుడు అది ముఖ్య మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు వారు ఆల్కహాలు సప్లయిచేస్తామని హామి ఇవ్వటం జరిగింది. ఆ ఫ్యాక్టరిలో క్యాజువల్ లేబర్‌తో సహా 5 వేలమంది కార్మికులు 16 రోజుల నుండి పని లేకుండ వున్నారు. మేనేజిమెంట్ ఆల్కహాలు యారన్ ఇతరరాష్ట్రాలకు అమ్ముకుంటున్నారు. అందువల్ల అక్కడ పనిని చేసే కార్మికులకు అన్యాయం జరుగుతున్నది కనుక ఈ విషయాలను పరిశీలించటానికి ఒక కమిటిని వేయాలని, అవసరమైతే ప్రభుత్వమే దీనిని తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, మేనేజుమెంట్ వారు లేఆఫ్‌కు చెబుతున్న కారణం ఆల్కహాలు లేదు అని ఆల్కహాల్ సమస్య మనరాష్ట్రంలో తీవ్రమైన సమస్యగా తయారైంది. షుగర్ ఫ్యాక్టరీలలో, ఖండసారి ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అవుతున్నదాన్ని ప్రభుత్వం నేరుగా తీసుకొని ప్రాపర్‌గా డిస్ట్రిబ్యూట్ చేయడం లేదు. బ్లాకుమార్కెటుకి కి పోతున్నది. ఇల్లిసిట్ లిక్కర్‌ను పోతున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా సరిగా సప్లయి చేయడంలేదు, సప్లయి చేస్తున్న దాని వివిధ ఇండస్ట్రీస్‌కు ఇవ్వవలసిన కోటా ప్రకారం కూడా ఇవ్వలేకపోతున్నాము ఇదే పరిస్థితి విశాఖపట్టణంలోని పాలిఫైబర్ కంపెనీకి వచ్చి అది నష్టపడింది. మొత్తం ఆల్కహాల్ టాటా బిర్లాల అధిపత్యం క్రింద సాగుతున్నది వారిదే ప్రాక్యూర్‌మెంట్, వారిదే డిస్ట్రిబ్యూషన్. ఇలిసిట్ లిక్కర్‌కు అమ్ముకోవడం వల్ల వచ్చేలాభాలు ఎక్కువగా వున్నాయి. దాని కోసంగానే ఆర్టిఫిషియల్ స్కేర్సిటి క్రియేట్ చేశారు. అందువల్ల వేలకొలది కార్మికులు నిరుద్యోగులయ్యారు, అందువల్ల లేఆఫ్ ఎత్తివేయాలని, లేఆఫ్ కాలంలో ఇచ్చే ఆఫ్ పే కాకుండ ఫుల్ పే ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, 5 వేల మంది కార్మికులు నిరుద్యోగులైన దుర్ఘటన ఇది, ప్రభుత్వ చేతుల్లో అనేక ఆయుధాలు వున్నాయి. ఇది చిన్న పరిశ్రమ, కుటీరపరిశ్రమ, గృహపరిశ్రమ కాదు. బిర్లా పెద్ద పెట్టుబడిదారుడు. ఈ దేశం మొత్తాన్ని ఆయన చేతుల్లో పెట్టుకున్నాడు, ఆయనకు ఆల్కహాలు కొరత వచ్చిందంటే అది కట్టు కథ, ఎక్కువలాభాలు సంపాదించటానికి, తక్కువమంది కార్మికులతో పని చేయించుకోవటానికి వేసిన కుట్ర, ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ భూస్వాముల గురించే మాట్లాడతారు, పెట్టుబడిదార్లుగురించి మాట్లాడరే అంటు వుంటారు, ఇప్పుడు మీకు పెద్ద చేప దొరికింది, ఇప్పుడు ఆ పెట్టుబడిదారు అనేక వేల

మందిని నిరుద్యోగులుగా చేస్తూవుంటే ప్రభుత్వం చేతిలో ఆయుధం లేదా చట్టాలు లేవా వాటిని పరిశీలించి కార్మికులకు వెంటనే ఉద్యోగం కల్పిస్తూ ఆ పరిశ్రమను వెంటనే ప్రారంభించటానికి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Minister for Labour (Sri G. Venkataswamy): —The management of Sirsilk Ltd., Sirsilk Kagaznagar applied to the Commissioner of Labour on 15—12—1980 to accord permission under section 25-M of the Industrial Disputes Act, 1947 to lay off 2,400 workmen out of a total employment of 3,116 workmen employed in their establishment as their basic raw material alcohol, is not being supplied by the Government. The company requires 100 lakhs litres of alcohol per annum. They have also stated that during the sugar year December, 1979 to November, 1980 the Government had supplied only 4.5 lakh litres up to June, 1980. They further stated that they have made repeated representations to Government about the shortage of alcohol which was not supplied. The Commissioner of Labour who is the competent authority to accord permission to lay off workers held a discussion with the representatives of the management. It was pointed out by the management that though 10 lakh litres of alcohol has been allotted from Maharashtra they were not able to supply the same. Therefore the management have said that the lay-off had become inevitable. The Commissioner of Labour based on the records produced by the management and after hearing their oral representation and also of the Union felt that there was some substance in the application of the management to lay off the workers. He has therefore permitted to lay off 545 regular and 379 casual workers. However it is reported that the management have laid off the workmen on different dates as follows:

| | | | |
|---|---|---|---|
| On 18—2—1981 | .. | 24 | workers. |
| 19—2—1981 | .. | 10 | ,, |
| 20—2—1981 | .. | 56 | ,, |
| 21—2—1981 | .. | 44 | ,, |
| 24—2—1981 | .. | 9 | ,, |
| | | 143 | |

The regular workmen other than casual workers who have been laid off will be eligible for lay-off compensation as provided under the Industrial Disputes Act.

అధ్యక్షా, సభ్యులు చెప్పారు. వారు చెప్పింది నిజమే. నేను చాలా రోజులనుంచి దీనిగురించి ప్రయత్నం చేయడం జరుగుతున్నది ఇది ఆల్కహాల్ బేస్ట్ ఇండస్ట్రీ. మన రాష్ట్రంలో ఆల్కహాల్ షార్టేజ్ వుంది. ఇది బిర్లా పెట్టిన ఇండస్ట్రీ కాదు. పూర్వపు హైదరాబాదు కాలంలో లియాకత్ అలి పెట్టినది.

దానికి ఇప్పటివరకూ ప్రభుత్వమే ఆల్కహాల్ సప్లయిచేయడం జరిగిం షార్టేజ్ ఆఫ్ ఆల్కహాల్ వల్ల సంవత్సరం నుండి వారు బాధపడటం, మా రిట్రెంచ్మెంట్ చేయడం జరుగుతూ వుంది. నేను ఆ రోజుల్లో ముఖ్యమంత్రిగా ఆల్కహాల్ సప్లయి చేయండి, లేకపోతే అది మూతపడే పరిస్థితి వుందని చెప్ప జరిగింది కాని అప్పుడు అది జరగలేదు ఇప్పటి ముఖ్యమంత్రిగారికి పరిశ్రమ గురించి తెలుసు. వారూ, నేనూ కూడా ఇరవై సంవ రాలనుండి నాయకత్వం చేశాము. ఆ ఇండస్ట్రీ గురించి కంటే కూడా పర్సనల్‌గా మాకు ఎక్కువ బాధ వుంది. ఇటువ యిండస్ట్రీలో పని చేసే కార్మికులకు ఎన్నో వేలమందికి లేఆఫ్ జర తుందనే బాధ వుంది. రామెటీరియల్ వల్ల అక్కడ వుండే మేనేజ్‌మెంట డిఫికల్టీ వుందనేది చదివి విన్పించాను, దానికొరకు ఆల్కహాల్ బేస్డును ఏదై ఛేంజ్ చేయాలా అనే ఆలోచన జరుగుతోంది. అంతేగాకుండా మహారా ముఖ్యమంత్రిగారు మన ముఖ్యమంత్రిగారికి ఫోన్ చేసి ప్యాడీ రైస్ కావా కోరారు, ఆ ఫోను మీదనే, మేము కావాలంటే రైసు యిస్తాము, మాకు ఆ హాల్ షార్టేజ్ వుంది యిండస్ట్రీసు క్లోజ్ అవుతున్నాయి, మాకు ఆల్కహ యివ్వండి అని 5 లక్షల లీటర్సు యివ్వండి అని అడగడం జరిగింది వారు వెం 4 లక్షల లీటర్సు ఆల్కహాల్ యిస్తామని వుత్తరం వ్రాయడం, వారికి టన్నుల రైసు కావాలని చెప్పడం కూడ జరిగింది సెక్రటరీతో పంపిం జరిగింది. ఇటువంటి యిండస్ట్రీస్ లేఆఫ్ జరుగకుండా ప్రయత్నాలు చేస్తున్నా ఇక్కడ అజామాబాదు యిండస్ట్రియలు ఏరియాలో కూడ ఎన్నో యిండస్ట్రీ లేఆఫ్‌లో వున్నవి, క్లోజరులాగా వున్నవి. ఇవి ఆల్కహాలుబేస్డు యిండస్ట్రీ ఆల్కహాలు షార్టేజ్ వల్ల యీ విధంగా జరుగుతుంది. ఆల్కహాలు ప్రయత్న చేయాలని సప్లయి చేయాలని లేకపోతే ఆల్కహాలు బేస్డును యింకో విధ మార్చాలని, వర్కర్సు ఎఫెక్టు కాకుండా యిండస్ట్రీసును నడుపాలని ప్రభు ప్రయత్నం చేస్తున్నదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

11-00 a.m. శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—మంత్రిగారు స్పెసిఫిక్‌గా యీ టైములో చెప్పలేదు. మంత్రిగారు చెప్పేదానినిబట్టి రెండు మూడు నెలలు, ఆరు నె కూడ తీసుకోవచ్చుననే పద్ధతి అగుపడుతున్నది. మహారాష్ట్ర నుండి ఆల్కొ తెప్పిస్తామన్నారు. అవి రాగానే లేఆఫ్‌ను ఎత్తివేసి కార్మికులకు పని కల్పిస్తా

శ్రీ జి. వెంకటస్వామి :—తప్పకుండా, అందులో అనుమానం ఏమి

శ్రీ యం. ఓంకార్ :— ఆల్కహాలు మీద పెద్ద కంప్లెంటు వుంది. రోజు పెట్టుబడిదార్లు చిత్రీస్తున్న స్కేర్సిటి వుంది. ప్రొడక్షను తక్కువ మాట కాదు. ఇంతవరకు మనవి చేసినట్లు, దాని ప్రొక్యూర్‌మెంటు, బ్యూరోపను సిస్టం ఎవరి చేతిలో వుంది ? పెద్ద పెద్ద యిండస్ట్రియలిస్టులు, వాటి మీద మోనపలీ పెట్టుకుంటున్నారు. ఆర్టిఫిషలు స్కేర్సిటి. వచ్చినటువంటి దానిలో విశాఖపట్నములోని హిందూస్తాన్ పాలిమర్స్‌కు కుండా పెద్ద పెద్ద యిండస్ట్రియలిస్టులు తీసుకుంటున్నారు. అందుకని యి

లికరుకు పోతున్నది. మీరు ఆల్కహాలు బేస్ట్ యిండస్ట్రీని యింకొక రకంగా చేసేప్పటికి పుణ్యకాలం కాస్తా పూర్తి అవుతుంది. దీనికి కృత్రిమ కొరత ఏర్పడినప్పుడు దానిని నివారించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఎక్సయిజు డిపార్టుమెంటు అంతా బంగ్లింగ్ చేస్తున్నట్లు కంప్లైంట్సు వస్తున్నవి. దానిని ఆలోచన చేశారా ?

శ్రీ జి. వెంకటస్వామి :— ఎక్సయిజు మినిష్టరుగారికి క్వశ్చన్ వేస్తే బాగుంటుంది.

శ్రీ యం. ఓంకార్ :— హిందూస్తాన్ పాలిమోర్స్ ఫాక్టరీ విషయములో సుందరయ్యగారు మీకు స్వయంగా రిప్రజంటు చేశారు. పెద్ద బంగ్లింగ్ జరుగుతున్నది. కృత్రిమమైన కొరత. కొన్ని యిండస్ట్రీస్ ఏమి అన్నవి. ఉదాహరణకు యీ హిందూస్తాన్ పాలిమోర్స్ విశాఖపట్నమువారు ఏమన్నారు, ప్రభుత్వం పర్మిషను యిస్తే కావాలంటే మద్రాసునుండి తెచ్చుకుంటామన్నారు. పర్మిషను యివ్వడం లేదు. సర్ సిల్కు ఫ్యాక్టరీవారు యితర రాష్ట్రాల నుండి తెచ్చుకునే అవకాశం వుంది. మీరు పర్మిషను యిస్తున్నారా లేదా ? ఇతర రాష్ట్రాలలో పుష్కలంగా దొరుకుతున్నది. మన స్టేటులో ఎక్సయిజు డిపార్టుమెంటు పర్మిషను ఇవ్వడం లేదు, రెండవది, వచ్చింది సరిగా పంచడం లేదు, మూడవది, వచ్చినదాని పైన బిర్లాల మోనాపలి వుంది. ఈ యిష్యూస్‌ను పరిష్కారం చేయడంలేఎట్లా?

శ్రీ జి. వెంకటస్వామి :— డాక్టరు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు యీ విషయముపైన రిప్రజంటు కూడ చేశాము, మాట్లాడాము, అది జరిగింది. మహారాష్ట్ర నుండి అదే సర్ సిల్కు పర్మిషను తీసుకున్నది. తరువాత పర్మిషను యివ్వలేదు. మద్రాసు నుండి వుండవచ్చు, నేను చూడలేదు, చూచిన విషయం చెబుతాను. అప్పుడు జరిగింది ఇప్పుడు జరగడం లేదని మెంబర్సుకు తెలుసు. ఆ రోజుల్లో జరిగి వుండవచ్చు, ఇప్పుడు అటువంటి మాట లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :— ఇది కొన్ని వేల మంది కార్మికులకు సంబంధించినటువంటిది. రామెటీరియలు ఆల్కహాలు, బిర్లాకు పెద్ద సంగతి కాదు. బిర్లా అనుకుంటే తెచ్చుకోలేనటువంటి దుస్థితిలో లేడు. కాని యిక్కడ ఆల్కహాలు లేదని లేఆఫ్ చేసి వర్కర్లను బజార్లో పడవేసి నానా అవస్థలు పెడుతున్న సందర్భములో ఎక్సయిజు మినిష్టరుగారు మీరు సంప్రదించుకొని ఆల్కహాలు వచ్చే పరిస్థితి చూడాలి. లేకపోతే ప్రభుత్వం నేరుగా తీసుకొని దానిని రన్ చేసే పరిస్థితి గురించి ఎందుకు ఆలోచించడం లేదు? ఎక్సయిజు మినిష్టరు అని చెబితే బాధ్యత పోతుందా ?

శ్రీ జి. వెంకటస్వామి :— ఆల్కహాలు బేస్ట్ యిండస్ట్రీస్ చాలా వున్నవి, మొత్తం ఫార్మసిటికలు యిండస్ట్రీస్‌లో షార్టేజ్ వుంది. ముఖ్యమంత్రిగారు, ఎక్సయిజు మినిష్టరుగారు మేము అందరం కేబినెటులో డిస్కస్ చేయడం జరిగింది. అయినంతవరకు ప్రయత్నాలు చేస్తున్నాము. వేరే రాష్ట్రాలనుండి తీసుకురావా

లనేది గాకుండా మన రాష్ట్రంలో వుండే పాడు బెల్లం స్టాకుతో ఆల్కహాలు ఎందుకు తయారు చేయకూడదని ముఖ్యమంత్రిగారు కేబినెటులో చెప్పడం జరిగింది. అయినంతవరకు చేస్తున్నామని మెంబర్సుకు హామీ యిస్తున్నాను.

శ్రీ కె.వి. కేశవులు (సిర్‌పూర్) :— సర్‌సిల్కుకు కావలసిన ఆల్కహాలు బోధన్ నుండి తీసుకోవాలనేది లియాఖత్‌గారి నాటి సంగతి, దానిని ప్రభుత్వం వయలెట్ చేసింది, దానిలో సందేహం లేదు. ఇప్పుడు ఆల్కహాలు సప్లయి కావాలి. ఒక వైపు తాగడానికి యింకొక వైపు రా మెటీరియలు కొరకు కావాలి. తాగడానికి మన ప్రభుత్వం ఎక్కువ ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు కనబడుతున్నది. అందువల్ల ఎక్కువ భాగం తాగడానికే పోతుంది; యిండస్ట్రీస్ చచ్చిపోతున్నవి సర్‌సిల్కులో బిర్లాకు ఎన్ని షేర్స్ వున్నవి? 2 పర్సెంటు బిర్లా షేర్స్ వున్నవి. అయినా వారు మేనేజ్ చేస్తున్నారు ప్రభుత్వంయొక్క పెట్టుబడి రెండుకోట్లువుంచి ఇంత ప్రభుత్వధనం పెట్టుకొని ఆల్కహాల్ సప్లయి చేయడంలేదు, అనుకున్న కాంట్రాక్టుకు విరుద్ధంగా ప్రభుత్వం నడుస్తున్నది. ఏమి చెప్పాలి? ప్రస్తుత అవసరం ఎట్లాఅంటే మంత్రిగారు ఏదో మహారాష్ట్రనుండి తెచ్చుకుంటామన్నారు మదరాసు నుండి అంటే రామచంద్రన్‌గారు నాలుగు రూపాయలు అంటే నీరు కారిపోయి నోరుమూసుకున్నారు. మహారాష్ట్రకు రైస్ సప్లయి చేస్తాము, ప్రత్యామ్నాయంగా వారు ఆల్కహాల్ ఇస్తారనేది ఏమి జరిగిందో వారు క్లియరుగా చెప్పలేదు. అక్కడినుండి తెచ్చుకోవాలన్నా వారు ఎక్కువరేటు వేస్తారు. ఎందుకంటే ప్రతి రాష్ట్రంకూడ దాని ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించడానికి ప్రయత్నం చేస్తుంది. నేను ఇతర రాష్ట్రాల గురించి మాట్లాడదలచుకోలేదు, మన రాష్ట్రం గురించి నాకు తెలిసిన ప్రకారం, రెండు లక్షలలీటర్స్ సప్లయి చేసి యిస్తామని చెప్పి తాగడానికి సప్లయి చేసేదానిపైన యిచ్చే సబ్సిడివల్ల వచ్చే నష్టాన్ని ఆ సర్‌సిల్క నుండి వసూలు చేయాలని కమీషనరు ఆర్డరు వేశారని తెలిసింది తాగడానికి సబ్సిడి యిచ్చి ఆ వచ్చిన నష్టాన్ని యిండస్ట్రీనుండి వసూలు చేయడమా?

శ్రీ జి. వెంకటస్వామి :—అది నాకు తెలియదు. ఎక్సయిజు మంత్రిగారిని తెలుసుకొని మెంబరుగారికి చెబుతాను.

## PRESENTATION OF PETITION

11-10 a. m.

Sri P. Sriramamurthy :—Sir, with your kind permission, I am submitting the representation of Harijans of Gootallangalapurm of Palakonda taluq in Srikakulam district.

Chairman:—Petition presented.

## PAPERS LAID ON THE TABLE

Minister for Co-operation (Sri N. Amarnath Reddy):—Sir, I lay on the Table copies of the following notifications in which certain amendments to the Andhra Pradesh Co-operative Societies Rules, 1964

have been made, as required under sub-Section (2) of the Andhra Pradesh Co-operative Societies Act. 1964,

| Sl. No. | Reference to the G.O. and date | Reference to the Gazette and date. |
|---|---|---|
| 1. | G.O.Ms. No. 489' Food and Agiculture (Coop. IV) Department, dated the 15th September, 1980. | Published in Rules Supplement to Part-II Extraordinary of the Andhra Pradesh Gazette issue No. 29 dated 22- 9- 1980. |
| 2. | G O.Ms. No. 539, Food and Agriculture co-op, (IV) Department, dated the 13th October, 1980. | Published in Rules Supplement to part-I Extraordinary of the Andhra Pradesh Gazette issue No.43 dt. 15 10-1983. |
| 3. | G.OMs. No. 595, Food and Agriculture ( Coop - IV ) Department, dated the 20th November, 1980. | Published in Rules Supplement to part-I Extraordinary of the Andhra Pradesh Gazette issue No.50 dated 24- 11- 1980. |

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, చిన్న క్లారిఫికేషను జి. ఓ. ఎమ్. యస్. నెం. 595లో 'No individual member, who at the time is in default to the society or any other society for such period as is prescribed in the bye-laws or in any case for a period exceeding three months, and his surety shall be eligible to vote in the elections to the committee of the society'. అనిచెప్పి అమెండుమెంటుకు కొత్త రూలు పెడుతున్నారు. డిఫాల్టు అయిన వారిని ఇన్ఎలిజిబిలిటి చేయవచ్చు కాని స్యూరిటీగా ఉన్నవారిని ఇనెలిజిబిలిటి చేసి ఎలక్షన్సులో నిలబడకూడదనడం మంచిది కాదనీ మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి: —ఇది రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియావారు సజెష్టుచేస్తే పెట్టాము. దీనిని గురించి చాలామంది రిప్రజెంటు చేసారు. దీనిని మళ్లీ పరిశీలన చేయిస్తాను.

Sri Ch. Hanumaiah :—Sir, I lay on the Table a copy of the 22nd Annual Report and Accounts for the financial year 1979-80 of the Andhra Pradesh State Warehousing Corporation as required under section 31 (11) of the Warehousing Corporation Act, 1962.

Sri K. Rosaiah :—Sir, I lay on the Table a copy of the notification issued in G.O.Ms.No. 29, TR&B (Tr.VIII) Department dated 28th Junuary, 1981 together with G.O.Rt.No. 61 TR&B (Tr.VII) Department dated 28th January, 1981 containing amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964, under sub-Section (3) of Section 133 of Motor Vehicles Act, 1939.

Chairman :—Papers laid.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1981-82
(General Discussion)

శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా, బడ్జెటు ప్రసంగంలో ఆర్థిక పరిస్థితులను గురించి మంత్రిగారు వ్రాసినటువంటి అంశాలకు రాష్ట్రంలో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులకు ఏమీ సంబంధం లేదని జాగ్రత్తగా పరిశీలిస్తే తెలుస్తుంది. ఉదాహరణకు వారి ప్రసంగంలో పెర్ కాపిటా ఇన్‌కం తగ్గిందని, ఇండస్ట్రియల్ ప్రొడక్షను పెరిగిందని, ఇండస్ట్రియల్ పీస్ బాగున్నదని, పవర్ జనరేషన్ పెరుగుతున్నదని, హోల్ సేల్ ఇండెక్సు తగ్గిందని—ఈ విధంగా వ్రాయడమనేది ఆశ్చర్యం కలిగిస్తున్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి పరిస్థితిని ఇది ప్రతిబింబించదు. సరయిన ఎసెస్‌మెంటు చేసికొని మన ఆర్థిక పరిస్థితి ఏ విధంగా చిన్నాభిన్నం అవుతున్నది తెలియజేయలేదు. ఈ నాడు ఇండస్ట్రీస్‌లో ఎన్నో స్ట్రయికులు జరుగుతున్నాయి ఎన్నో లే ఆఫ్‌లు జరుగుతున్నాయి. వీటిగురించి ఏమీ వ్రాయకుండా అన్నీ బాగున్నాయని ఆత్మవంచన చేసుకొనే పద్ధతిలో వ్రాసుకుంటే బాగుంటుందా అని అడుగుతున్నాను. ఈ విధంగా వ్రాసుకుంటే నిర్ణయానికి రావడం సాధ్యమా? ఇందులో సిక్స్తు ప్లాన్ పిరియడు అని ఒక మాటతో ముగించారు. వాస్తవంగా ఏమి జరుగుతున్నది సభకు తెలియజేస్తాను

మొట్టమొదటి విషయం ఇండస్ట్రీస్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రమని, ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి ఉందనే విషయం గౌరవసభ్యులందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో ఎకానమీ ఏవిధంగా వెనుక బడుతున్నదో శ్రీ పూల సుబ్బయ్యగారు నిన్న చెప్పారు. రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెరగడానికి కావలసిన చర్యలు మనం తీసుకుంటున్నామా, తీసుకుంటే ఎంతవరకు తీసుకుంటున్నాము అనే విషయం ఆలోచించాలా లేదా? మనకు ఉన్నటువంటి ఇన్‌బ్యాలెన్సు తగ్గాలంటే ఇండస్ట్రీస్ పెరగడానికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఎంతవరకు తీసుకొంటున్నది ఆంధ్రప్రదేశ్ ఎకానమీ గేర్ అప్ చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను. నేను విశాఖ పట్టణం స్టీల్ ప్లాంటు గురించి తెలియజేస్తాను. 1971వ సంవత్సరంలో దీనికి పునాదిరాయి వేసాము. 1981 వ సంవత్సరంనాటికి అంటే ఇప్పటికి గ్రౌండు లెవెలింగు చేస్తున్నాము. దీనికి వచ్చే ఫండ్సు చాలా తక్కువగా వుంటున్నాయి. అసలు వచ్చే ఫండ్సు ఖర్చు కావడం లేదని పత్రికలలో వస్తున్నాయి. అసలు వచ్చే నిధులే తక్కువ అని చెబుతూ ఉంటే వచ్చిన నిధులు ఖర్చు కావడం లేదని ప్రతిరోజూ పత్రికలలో వస్తున్నాయి. కాబట్టి స్టీల్ ప్లాంటు గురించి మన ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసికొని చేయాలి. అసలు దీనికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో కాని రిహాబిలిటేషను విషయంలో కాని మన ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు చూస్తే నిజంగా మన ప్రభుత్వం తగినటువంటి శ్రద్ధ తీసుకోవడం లేదని అర్థం అవుతున్నది. ఉదాహరణకు దానికి కావలసినటువంటి నీటి సరఫరా, మొట్టమొదట ఫస్టు ఫేజ్ ఆపరేషను 1982లో ప్రారంభించవచ్చునని అనుకున్నాము. ఇప్పుడు 1982 నుంచి 1985కు షెడ్యూలు మారింది. ఇప్పుడు ఈవిధంగా చేస్తే 1985కు అయినా చేయగలమా? దానికి కావలసిన నీరు సప్లయి చేసే విషయంలో

రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని మేము ఎన్నోసార్లు చెప్పడం జరిగింది, 1985 నాటికి సరఫరా అయ్యేట్లు ఏలేరు స్కీమును పెట్టామని చెప్పవచ్చు. ఈలోగా రైవాడ నుంచి ఇస్తామని చెప్పవచ్చు. అది ఇంకా పూర్తి కాలేదు. అసలు ఇప్పుడు విశాఖపట్టణానికి నీరు సరిగా అందడం లేదు. అందులో ఈ స్టీల్ ప్లాంటుకు ఎంత నీరు ఇస్తారో నాకు తెలియకుండా ఉంది దానికి 22 ఎమ్. జి. డి నీరు ఇవ్వవలసి ఉంది. ఈ నీరు ఇవ్వడానికి ఏలేరు స్కీము 1985 లోపుగా పూర్తి కావాలి. ఇప్పటికే ఆ సంవత్సరాల నుంచి ఇంజనీర్లు కూర్చొని ఉన్నారు. అది శాంక్షను అయినమాట నిజమే. గత సంవత్సరం 5 కోట్లు దానికి శాంక్షను చేసామని చెప్పారు. ఆ తరువాత దానిని ఆంధ్ర ప్రదేశ్ కనస్ట్రక్షను కార్పొరేషనుకు అప్పగించారు. వారు సబ్-కాంట్రాక్టుకు ఇచ్చారు. అందులో లాలూచీలు ఈ విధంగా కొన్ని రోజులు పోయింది. దీనిని తొందరగా పూర్తి చేయించాలి. ఈ స్టీల్ ప్లాంటు ఫస్టు ఫేజు 1985 నాటికి ఆపరేషనులోకి తీసుకొనిరావడానికి ప్రభుత్వం సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. 1985 నాటికి ఫస్టు ఫేజుకు నీరు అందించడానికి ఏలేరు స్కీము పూర్తి కావాలంటే రాత్రింబవళ్ళు పని చేయవలసి ఉంటుంది. లేకపోతే మరల షెడ్యూలు మార్చవలసి వస్తుందని, దానివల్ల మన ఆంధ్ర 11.20, a.m.
ప్రదేశ్ రాష్ట్రానికి అపారమైన నష్టం వస్తుందని మనవి చేస్తున్నాను. ఆ రైల్వే ట్రాకును గురించి ప్రభుత్వము ఏమి చర్య తీసుకుంటోంది? ఆ స్టీలు అథారిటీస్‌ని ఉన్నతాధికారులను, అనధికారులను కార్పొరేషన్ పెట్టి ఈ స్టీలు ప్లాంటుకు సంబంధించిన పనులు సక్రమంగా జరిగేటట్లు చూడడానికి శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఇక అల్యూమినా ప్లాంటును గురించి మన ఫైనాన్సు మినిష్టరు గారు క్రొత్తగా ఒకటి డిస్కవరు చేశారు. వారి స్పీచిలో ఏమన్నారు అంటే మనకు చాల మంచి వనరులు ఉన్నాయని అవి అన్ని వాడుకోవడమే అవి అని డిస్కవరు చేశారు, విశాఖపట్టణంలో ఉన్న బాక్సైటు నిక్షేపాలు దేశంలో ఉన్న వాటిలో అతి పెద్దవి. కాని ఈ అల్యూమినా ప్లాంటు గురించి ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయం చేసుకున్న తరువాత కూడా మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఇంత ముఖ్యమైన విషయాన్ని గురించి కూడా మన వెనుకబడి ఉన్నటువంటి ఆంధ్ర దేశానికి ఆ అల్యూమినా ప్లాంటు తెచ్చుకోడానికి గురించి ఒక్కమాటకూడా ఈ బడ్జెటు స్పీచ్‌లో లేదు. నిన్న మన ముఖ్యమంత్రిగారు నాగార్జున ఫెర్టిలైజరు గురించి ఒకమాట అన్నారు. వారు ఒక్కమాట అయినా అన్నారు. కాని దీనిని గురించి ఆ మాట అయినాలేదు. ఇటువంటి ముఖ్యమైనటువంటి అల్యూమినాప్లాంటు గురించి ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో తెలియడంలేదు. ఏమీ చర్యలు తీసుకోవడంలేదు అని ప్రజలకు అనుమానం కలుగుతోంది. సోవియటు యూనియను కోలాబరేషను ఇవ్వడానికి అంగీకరించిన తరువాత కూడా ఈ విషయంలో మన ప్రభుత్వం ఎందుకు వెనుకబడుతుందో అర్థంకావడంలేదు. ఇక నాగార్జునా ఫెర్టిలైజరు ప్లాంటుకి సంబంధించి కూడా ఊరికే స్టేటుమెంటు ఇచ్చారేగాని దానిమీద ఇప్పుడు ఏమిచేయబోతున్నారో నాకు తెలియజేయాలి. వ్యవసాయక దేశమైన ఈ ఆంధ్రదేశంలో అటువంటి ఎరువులఫ్యాక్టరీ అవసరమైనది కాబట్టి ఇప్పటికైనా

ఒక నిర్ణయం తీసుకుని ఇప్పటికయినా అది పెట్టుకోలేకపోతే చాలా నష్టపడవల అవసరం ఉంటుంది. వంశగిరి టైర్ల ఫ్యాక్టరీగురించి పత్రికలలో స్టేటుమెంట వచ్చింది. కొన్ని కొంతమంది ఆఫీసర్లను హైదరాబాదులో పెట్టారేగాని దీని రబ్బరు ఎక్కడి నుంచి వస్తుంది అని మన ముఖ్యమంత్రిగారు అన్నట్లు పత్రికలల వార్త వచ్చింది. వాస్తవమైన అనేకమైన జోక్సు వస్తున్నాయి అనుకోండి. ఇ కూడా వాటికి ఏమి చేసుకోవచ్చునంటే అది వేరే విషయం. కాని దీనికి కావలసిన సింథటిక్ రబ్బరు. మనకు ఫీజిబిలిటీ రిపోర్టు ఉంది. దీనికి 60 కిలో మీటర లోపల చాలా విపరీతమైన డిమాండు ఉంది. ఇప్పుడు ఆర్.టి.సి. కి రోజూ విపరీ ముగా లాస్ వస్తోంది అని మనం వింటూనే ఉన్నాము. అటువంటప్పుడు మన టైర్ల ఫ్యాక్టరీ పెట్టుకోవడం ఎంతో అవసరము. ఇది ఐ.డి.పి.సి. క్లియరెన్సు ఇవ్వ నందువల్ల వెనక్కుపడిపోయినట్లు కనబడుతోంది. ఈ టైర్ల ఫ్యాక్టరీగురించి చెన్నారె గారు ఉండగనే దీని పని అయిపోయింది. ఇది పోయింది అనే అనుమానం మా కలిగింది ఇప్పటికీ కూడా అదే అనుమానం కంటిన్యూ అవుతోంది. భారతదేశంలో ముఖ్యంగా మన రాష్ట్రాభివృద్ధికి ఎంతో ప్రధానమైన ఫ్యాక్ట అందుచేత ప్రభుత్వము తను ఏటిట్యూడుని మార్చుకొని ఈ టైర్ల ఫ్యాక్టరీ తీసు రావాలి. ఇక ఇరిగేషను గురించి. అధ్యక్షా మన ప్రాజెక్టులు అన్నీ కూ చాలా ఆలస్యము అయిపోతున్నాయి. దానివల్ల కాస్టు పెరిగిపోతున్నది. రాయ సీమకు కృష్ణానది నీటి విషయంలో చాలా పెద్ద చర్చ జరిగింది. మనం అంత విన్నాము. కాని పోలవరము బ్యారేజికి ఒక 15 లక్షలు మాత్రమే టోకె గ్రాంటు ఇచ్చినటు ఈ బడ్జెటులో ఉంది. దీనికి 300 కోట్ల రూపాయల వర అవుతుంది. మన మేజరు ఇరిగేషను మంత్రిగారు దానికి వెయ్యికోట్ల రూపాయ అవుతుంది. అది ఎట్లా సాధ్యమవుతుందని అన్నట్లు పత్రికలలో రావడం మా చాలా బాధాకరంగా ఉంది. ఇది భారతదేశానికి అంతటికి సంబంధించిన ప్రాజె గోదావరి నీరు కృష్ణలో కలపడానికి వీలవుతుంది వెనుకబడిన ప్రాంతాలయి విశాఖపట్టణం, తూర్పు గోదావరిలో కొంత ప్రాంతానికి దీనివలన లాభం కలుగ తుంది అన్నిటికన్నా ముఖ్యమైనది ఈ పోలవరము బారేజి పెడితే స్టీలుప్లాంటు చాలా ఉపయోగపడుతుంది. అసలు ఈ పోలవరము బారేజి ఉంటేనే స్టీలుప్లాంట ఉంటుంది. లేకపోతే ఒక్కరోజులో మూతపడిపోతుంది నీరులేక. అటువంటి ప్రాధానమైన ఈ బారేజి నీరు గురించి మన మంత్రిగారు చేస్తున్న ప్రకటన దాని మీద జరిగిన వాదోపవాదాలు చూస్తుంటే మాకు ఆందోళన కలుగుతూ ఉంది పాపము ఈ భారీ ఇరిగేషను శాఖ వారికి ఇబ్బంది పెడుతున్నట్లు కనబడుతోంది, వారు చాలా మంచివారు, విద్యావేత్తలు అయినా కూడా ఈ భారీ ఇరిగేషన శాఖ వారికి భారముగా ఉంది. అది వారినుండి మార్చి ఇంక ఎవరికయినా ఇస్తే బాగుంటుంది వారంటే నాకు చాలా గౌరవము. ఈ భారీ ఇరిగేషను శాఖను మాత్రం వారి నుంచి తప్పించి ఇంకొకరికి ఇస్తే మంచిదేమో ఆలోచించమని కోరుతున్నాను.

ఎంప్లాయిమెంటు గురించి స్పెషల్ కాంపోనెంటు స్కీము అనేది ఒక ముఖ్యమైనదిగా దీనిలో పెట్టారు. అందులో పావర్టీ లైనుకి దిగువగా ఉన్న హరిజనులను తీసుకొని వారిని పావర్టీ లైను దాటించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి అని అన్నారు కాని అది ఎట్లా ఇంప్లిమెంటు అవుతుంది అనే అనుమానం మాకు కూడా కలిగింది. మేము శమధ్య బ్యాంకు వారితో కూర్చొని మాట్లాడినపుడు వారు చెప్పారు. భూమి ఉన్న హరిజన కుటుంబాలు తీసుకొని వారికి 5 గొడ్డ గేదెలను కొని ఇచ్చి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుచేస్తాము అని అన్నారు భూమి ఉన్నవారికి ఇస్తామన్నారు భూమి ఉన్న హరిజనులు ఎక్కడ ఉన్నారు. ఏదో మీరు ఇచ్చిన ఊసర క్షేత్రాలు తప్ప భూమి ఉన్నవారు ఎవరూ లేరు. అటువంటి ఊసర క్షేత్రాలు ఉన్నవారు కూడా డబ్బు పెట్టి భూమి దున్నలేక అనేక యాతనలు పడుతున్నారు. అటువంటి హరిజనులకు 14 వేల రూపాయలు ఖర్చు పెట్టి 5 గొడ్డ గేదలు ఇస్తారట. బ్యాంకువారి మెడలు విరిచి వారిని వప్పించాము. ఇలాంటి స్కీములు పెటాము. ఇవి ప్రాక్టికబుల్‌గా ఉండి, వారికి ఉపయోగపడి, లాభం జరిగే స్కీములు పెడితే ఫర్వాలేదు. ఒక గేదెను మేపుకోడమే హరిజనులకు కష్టంగా ఉంది. అలాంటిది 5 గొడ్డగేదెలను మేపుకోవాలంటె వారికి ఎలా సాధ్యమో ఆలోచించాలి. వారికి ముఖ్యంగా ఇవ్వవలసింది భూమి. మన రాష్ట్రంలోనే కాదు మొత్తం భారత దేశంలోనే రూరల్ ఎంప్లాయిమెంటు సమస్యను పరిష్కరించేందుకు ఉన్న ఒకేఒక మార్గం అది. దానిని ప్లానింగ్ కమీషన్ కూడా అంగీకరించింది. మనం 20 సూత్రాల కార్యక్రమాన్ని ప్రచారం చేస్తున్నాం కానీ దీనిని ప్రక్కన పెట్టేశాము. ల్యాండు సీలింగు ఏక్టుకు ఎమెండ్‌మెంట్‌ను నిన్న ప్రవేశపెట్టారు. వేలకు భూములు ఇచ్చేవిధంగా పెడుతున్నారు అనుకొన్నాము. ఉన్నదానిని ఊడకొట్టే విధంగా దానిని ప్రవేశపెట్టారు. ల్యాండు రిఫారమ్స్ అనే ముఖ్యమైన సమస్యను ప్రక్కకు పెట్టి గ్రామసీమలలో పేదవారి జీవిత సమస్యల్ని పరిష్కరించాలంటె సాధ్యమయ్యే పని కాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. మచ్చేందరరావు (సికింద్రాబాదు-కంటోన్మెంటు) :—అధ్యక్షా, 11.30 a.m.
ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెటును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. గత సంవత్సరం రు. 501 కోట్ల బడ్జెటు ఉంటే ఈ సంవత్సరం రు. 538 కోట్లు చేశారు. అంటే రు. 37 కోట్లు తేడా ఉంది. ఇంత తక్కువ మొత్తాన్ని పెంచినందుకు విచారాన్ని తెలుపుతున్నాను. 6వ పంచవర్ష ప్రణాళికలో రు. 30001 కోట్లు కేటాయిస్తే రు 200 కోట్లు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు కేటాయించారు. అందులో రు. 180 కోట్లు విద్యారంగానికి, హరిజనులకు విద్యకు, సోషల్ సెక్యూరిటీకి, వారి ఆర్థికాభివృద్ధికి రు. 9 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం రు. 82 కోట్లు కేటాయించారు. ఇంకా రు. 8 కోట్లు కేటాయించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈనాడు హరిజనులకు ఉచిత స్కాలర్‌షిప్పులు దొరకడం లేదు. స్కాలర్‌షిప్పులు ఎక్కువ అయినందుకు ఎక్కువ డబ్బు కావాలి. అందువల్ల ఇంకా రు. 8 కోట్లు కేటాయించాలని కోరుతున్నాను. సోషల్

వెల్ఫేర్ డిపార్టుమెంటు రీఆర్గనైజ్ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకొంది. ఇంకా అది సెక్రటేరియట్‌లోనే ఉంది. దానివల్ల పేదలకు ఇంకా కొంత మేలు జరగుతుంది కాబట్టి దానిని వెంటనే అమలు చేయాలి. ప్రధాన మంత్రి 20 సూత్రాల కార్యక్రమం ప్రకారం పేదవారు అభివృద్ధిచెందడానికి తీసుకున్న కార్యక్రమాలు సరిగ్గా అమలు జరగడం లేదు అందువల్ల ప్రజలలో ఇంకా ఇందిరా కాంగ్రెసు పట్ల విశ్వాసం కలగకుండా ఉంది. అందువల్ల ఆ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుజరిపి ప్రజల సంపూర్ణమైన విశ్వాసాన్ని పొందాలని మనవి చేస్తున్నాను. నిత్యావసర వస్తువులు—చక్కెర కిరసనాయిలు, నూనెలు సక్రమంగా దొరకడం లేదు. చౌకదుకాణాలను ఇన్స్‌పెక్టు చేయడానికి వెళ్ళినప్పుడు అధికారులు, సూపర్‌వైజర్లు సక్రమమైన చర్యలు తీసుకుంటేనే ఆ సరుకులు దొరకుతాయి. పరిశ్రమల విషయంలో అల్యూమినియమ్ పరిశ్రమ వస్తుందని చెప్పారు. స్పాంజి ఐరన్ ప్లాంటు, విశాఖ ఉక్కు కర్మాగారం వస్తుందని చెప్పారు, అవి తొందరగా ప్రారంభిస్తే ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. విద్య విషయంలో రు. 9669 లక్షలు కేటాయించారు. అయితే భవనాల నిర్మాణానికి ఫర్నిచరుకు కూడా కేటాయించాలి. గ్రామీణ బ్యాంకుల వల్ల ఆర్టిజాన్సుకు, చిన్న కుటీర పరిశ్రమలకు లాభం జరుగుతుంది. అవి ఎక్కువ చేయాలి. అర్బన్ ల్యాండు సీలింగు విషయంలో పట్టణాలలో గానీ సిటీలోగానీ ఏవిధంగా పంపిణీ చేస్తారో ప్రభుత్వం ఇంకా చర్య తీసుకోలేదు. భవనాలు కట్టడానికి అనుమతి ఇస్తున్నారు. అది సక్రమమైన పద్ధతి కాదు. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి, ఇళ్ళు కట్టడానికి డెవలప్‌మెంట్ ప్రోగ్రాంకు అనుమతి లేకుండా, ఏ భూములు కన్వర్షన్ చేయకుండా చేయాలి. ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులతో ప్రతినెలా సమావేశం జరిపి, సమస్యలు వారితో చర్చించి పరిష్కారం చేస్తామని అన్నప్పుడు—ప్రతిపక్ష నాయకులు ప్రతిదానికి విమర్శించడం సక్రమమైన పద్ధతి కాదు. వారిని సహకరించాలని కోరుతున్నాను. హైదరాబాదు జిల్లాను విభజించిన తరువాత, మల్కాజిగిరిని విభజించిన తరువాత ఇంతవరకు దానికి తాలూకా ఆఫీసు లేదు. పుడ్ ఫర్ వర్క్‌కు సిమెంటుకొరతగా ఉంది. అల్వాల, మల్కాజిగిరిలలో తాసిల్దారు ఆఫీసు లేదు. మరిపల్లి తాలూకాలో, వల్లభనగర్ తాలూకాలో ఇంతవరకు తాసిల్దారు లేరు. ఆ విషయం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆర్థికమంత్రి దానికి తొందరగా డబ్బును కేటాయించాలని, తహసీల్ ఆఫీసు పెట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. ఆర్. దొరస్వామినాయుడు (కుప్పమ్):— అధ్యక్షా, ఆర్థికమంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెటును, వారికి బలహీనవర్గాల పైన ఉన్న నమ్మకంతో, నాయొక్క సపోర్టును తెలియపరుస్తూ, కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇప్పుడు మన రాష్ట్రంలో 14 జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. ఎక్కడా త్రాగడానికి నీరు లేదు. నూటికి 90 గ్రామాలలో పశుగ్రాసం లేక పశువులు చచ్చిపోతున్నాయి. కొన్ని పశువులను బయటి రాష్ట్రాలలో కోసుకోడానికి అమ్ముతున్నారు. అటువంటి దుర్భిక్షంలో మన రాష్ట్రం ఇప్పుడు ఉంది. కూలీలకు పనులు లేకుండా గ్రామాలలో ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బు చాలలేదు.

లేదు. ఇచ్చిన డబ్బు డిసెంబరు నెలలో ఖర్చయిపోయింది కాబట్టి ఆ పనులు అన్నీ ఆగిపోయాయి. గ్రామాలలో పేద ప్రజానీకానికి పనులు లేక పెంచనీకమ్ము మంజూరు చేయకపోతే గ్రామ ప్రజలు కష్టాలకు గురౌతారని మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో గ్రామాలలో పనులు చేపట్టేదానికి, కూలీ కు పనులు కల్పించ డానికి డబ్బు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరతున్నాను. మన దేశములో — మన రాష్ట్రములో ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రాంతము కరవుకు గురవు తున్నది. దీని కోసం ఏదో కొంత డబ్బు ఇస్తున్నాము. జిల్లా కలక్టర్స్, బి డి వోలు ఖర్చుపెట్టేస్తున్నారు. అంతే కాని ఇది శాశ్వతంగా పరిష్కారం కావడం లేదు. నేను చెప్పేది ఏమిటంటే దీనికి ఒక మాస్టరు ప్లాన్ కావాలి. ప్రతి జిల్లాలోను, ప్రతి గ్రామములోను దుర్భిక్షము వస్తే, ఆ పరిస్థితినుంచి కోలుకో దానికి ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేసి అది పెర్మనెంట్‌గా ఉపయోగపడే విధంగా ఒక సొల్యూషన్ ఇచ్చే విధంగా తయారు చేసి ఎప్పుడయితే ఏ ప్రాంతములో అయితే కరువు వచ్చిందో అక్కడ ఉపయోగపడే విధంగా — పెర్మనెంట్‌గా ఉపయోగ పడే విధంగా చేయాలి. ఏదో కొంత డబ్బు ఇచ్చేస్తున్నాము, ఫలానా జిల్లాకు ఇన్ని కోట్లు ఇచ్చాము అని పేపర్లలో ఇచ్చాము అంటే అది ఉపయోగపడడం లేదు. ఆర్థిక శాఖామాత్యులు ఈ విషయం గుర్తుంచుకోవాలని నేను వారిని కోరు తున్నాను. మనము బడ్జెటు డిస్కషన్‌లో ఎన్నో విషయాలు సజెషన్సు చెపుతూ ఉంటాము. గత మూడు సందర్భాలలో చెప్పిన వాటి గురించి ఏమి చర్య తీసు కున్నారు అని యోచిస్తే బాగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ గురించి శ్రీ వైడి శ్రీరామమూర్తి గారు చాలా బాగా చెప్పారు. ప్రభుత్వం ఈ డిస్ట్రిబ్యూషన్ సరిగా చేసి సామాన్య ప్రజలకు సక్రమముగా అందేటట్లు చూడాలని నేను మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు కరువు ఉన్న ప్రదేశాలలో చౌకగా బియ్యాన్ని, చక్కెరను అందచేయడానికి ఫెయిర్ ప్రయిస్ షాపులు ఏర్పాటు చేశారు. కాని ఈ వస్తువులు సక్రమముగా గ్రామాలకు చేరడం లేదు. తాలూకాలలో ఉన్నటువంటి తహసిల్దారు కాని, గుమాస్తాలు కాని, రెవెన్యూ ఇనస్పెక్టర్సు కాని వారు ఎంతో లంచగొండితనముతో ప్రతి బస్తా పైన డబ్బు వసూలు చేస్తున్నారు. ఆ విషయం మాకు బాగా తెలుసు. నేను ఫుడ్ కమిటీలో ఉన్నాను, సోదర యంయల్‌ఏలు కూడా ఉన్నారు. ఉండి కూడా ఏమీ చేయలేకపోతున్నారు. ఈ కమిటీలు కేవలం ఎడ్వయిజరీ కమిటీలు, ఇవి స్టాట్యుటరీ బాడీస్ కాదు. దానివల్ల ఏమీ సార్థకము లేదు. అంతేగాక అక్కడ ఉన్నటువంటి హోల్‌సేల్ ఏజంట్సు వారు సప్లయి చేసే చక్కెర బస్తాల నుంచి బియ్యము బస్తాల నుంచి ఒకటి రెండు కేజీలు తీసేస్తున్నారు. 100 కేజీలు ఉండే బస్తాలలో 96, 97 కేజీలే ఉంటున్నాయి. అయినా కూడా ఫెయిర్ ప్రయిస్ షాప్సు డీలర్సు వారిలో కూడా తప్పులు ఉన్నందువలన వారు అలాగే తీసేసు కుంటున్నారు. తహసీల్దార్సు, రెవిన్యూ ఇనస్పెక్టర్సు బస్తాపైన రు. 20, రు 30

సంపాదించుకుంటున్నారు. అందుచేత ఈ ఎడ్వయిజరీ కమిటీలకు ఫుల్ పవర్స్ ఉండేలా ఏర్పాటు చేస్తే తగిన రూల్స్, పెర్మిషన్ ఇస్తే ఓటును తీసుకునే దానికి బాగుంటుందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాము.

మార్కెటింగు కమిటీల గురించి ఈ బడ్జెటు ప్రసంగములో ఆర్థిక శాఖా మాత్యులు తెలిపారు. ఈ మార్కెటింగు కమిటీలవల్ల రైతులకు ఏమీ లాభం కలగడం లేదు. ఈ మార్కెటింగు సెంటర్సుకు రైతులు తాము పండించిన పంటను తెస్తున్నా అక్కడ వ్యాపారము జరుగుతున్నదా అంటే శూన్యము. ఈ మార్కెటింగు కమిటీలు రైతులకు ఉపయోగపడే దానికి వాటికి కొన్ని లక్షల డబ్బు యిచ్చి రైతులు వారు పండించిన పంటకు మార్కెట్లో సరయిన ధర లేనప్పుడు ఆ పంటను ప్రిజర్వ చేయడానికి గోడౌన్సు నిర్మించడానికి, వారు ఉంచిన పంటమీద తక్కువ వడ్డీతో కొంత అవసరమైన డబ్బు ఇస్తే బాగుంటుందని నేను ఈ సందర్భములో మనవిచేస్తున్నాను.

మన విద్యాశాఖామాత్యులు వొకేషనల్ కోర్సును సాంకేతిక విద్యను జూనియర్ కాలేజీలలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. కొన్ని జూనియర్ కాలేజీలలో ఓపెన్ చేశారు కాని కొన్ని జూనియర్ కాలేజీలలో ఓపెన్ చేయలేదు. ఇవి ఏర్పాటు చేస్తే బీద విద్యార్థులకు వారి భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా ఉంటుందని, అందువల్ల ఈ కోర్సులను ప్రతి జూనియర్ కాలేజీలోను ఏర్పాటు చేస్తే బాగుంటుందని విన్నవించుకుంటున్నాను.

11.40 a.m. ఒక్కొక్క తాలూకాలో ఒక్కొక్క ఎసైన్‌మెంటు కమిటీ ఉంది. ఇవి 1975-76లో ఏర్పాటు అయ్యాయి. సీలింగు క్రింద సర్‌ప్లస్ లాండు ఉంటే దానిని ఏ విధంగా డిస్ట్రిబ్యూటు చేయాలి అనే దానికి ఇవి ఏర్పాటుచేయబడ్డాయి. సర్‌ప్లస్ లాండ్స్ ఇప్పుడు లేవు. అన్నీ అయిపోయాయి. ఇప్పుడు ఈ కమిటీలు ఏమి చేయాలో నాకు అర్థం కావడం లేదు. ఈ పోరంబోకు భూములు పేద ప్రజానీకానికి ఇచ్చే సందర్భములో ఈ పోరంబోకు భూములు ఈ కమిటీల పరిధి లోకి వచ్చేలా చూడాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) :- جناب اسپیکر صاحب - ہمارے ملک کی بر سر اقتدار پارٹی کا انداز بھی عجب ہے - بجٹ کے پہلے ایک انداز رہتا ہے اور بجٹ کے بعد ایک انداز رہتا ہے - جب بھی بجٹ پیش کیا جاتا ہے تو بجٹ کے پیش ہونیکے پہلے ہی قیمتوں میں اضافہ کر دیا جاتا ہے - چنانچہ اس مرتبہ بھی بجٹ کے پہلے پٹرول ، گیاس کا تیل اور اناج کی قیمتوں میں اضافہ ہو گیا - اس کے بعد سنٹر کا بجٹ پیش ہوا - اس میں بتایا گیا کہ کسی قسم کا نیا ٹیکس نہیں لایا گیا لیکن اس کے باوجود قیمتوں میں اضافہ ہو گیا - اس کی وجہ سے عوام متاثر ہو گئے - ریاستی بجٹ کا عالم یہ ہے کہ موجودہ تقاضے کیا ہیں - عوام کی ضروریات کیا ہیں ہمکو اس تعلق سے کیا کرنا چاہئے اس کی

طرف کوئی رہنمائی نہیں کی گئی۔ اگر ہم گزشتہ بیس برسوں کی بجٹ کی تقریروں کو دیکھیں تو معلوم ہوگا وہی عنوانات ہیں وہی چیزیں بار بار کہی گئی ہیں ۔ زمانہ ترقی کرتا جارہا ہے اور آنے والے زمانے میں ہم کیا کرنیوالے ہیں اس کا کوئی ذکر بجٹ میں نہیں ہے۔ سب سے عجیب و غریب بات یہ دیکھنے میں آئی ہیکہ حکومت کو سب سے زیادہ آمدنی شہر حیدرآباد سے ہوتی ہے لیکن شہر کی ترقی کی طرف توجہ نہیں دیجاتی۔ گزشتہ تیس برسوں سے حیدرآباد میں کوئی تبدیلی واقع نہیں ہوئی ہے۔ ٹریفک کے وہی مشکلات ہیں دوسرے مسائل ویسے ہی ہیں۔ لیکن ان کو دور کرنے اور شہر حیدر آباد کو ترقی دینے کے لئے کوئی تجاویز بجٹ میں نہیں ہیں ۔ یہی نہیں بلکہ افسوس کے ساتھ یہ کہنا پڑتا ہیکہ ہماری ریاست میں انسانوں اور انسانوں کے درمیان فرق کیا جاتا ہے۔ شہر حیدر آباد کی ترقی کے لئے تو ان کے پاس کوئی منصوبہ نہیں ہے لیکن سیدک کی ترقی کے لئے منصوبہ لایا جاتا ہے۔ کیا میدک کے عوام ہی ووٹ دیتے ہیں ؟ آندھرا پردیش میں رہنے والے دوسرے عوام ووٹ نہیں دیتے ؟

شری شیو راؤ شیٹ کر :- ہر مقام کی ترقی کے لئے منصوبے بنائے جا رہے ہیں ۔

شری سلطان صلاح الدین اویسی :- مجھے معلوم تھا کہ آپ ایسا کہیں گے تاکہ وفاداروں میں آپ کا نام بھی لکھا جاسکے ۔ اس سے یہ معلوم ہوتا ہے کہ آپ کی پالیسی میں عجیب و غریب تضاد ہے۔ میرا مطالبہ یہ ہے کہ شہر حیدر آباد کے لئے ایک ڈیولپمنٹ اتھاریٹی قائم کی جائے تاکہ شہر حیدر آباد کی ترقی ہو سکے جب ہم سیکولرازم کی بات کرتے ہیں تو پھر مذہب کی بنیاد پر نہیں بلکہ غربت کی بنیاد پر عوام کو فائدہ پہنچایا جائے ۔ آپ بجٹ میں فلاں طبقہ کی ترقی کیلئے اتنے کروڑ ضرور رکھتے ہیں ۔ مجھے اس پر کوئی اعتراض نہیں ہے لیکن سوال یہ ہیکہ ایک رکشا والے کے لڑکے کو مراعات نہیں مل سکتیں اس کو ترقی کرنے کا موقعہ نہیں مل سکتا لیکن ایک سیکرٹری اگر ہریجن ہے تو اس کے لڑکے کو ہر قسم کی مراعات مل سکتی ہیں ۔ اس لئے میں چاھتا ہوں کہ اس قسم کی مراعات معاشی بنیاد پر دیجائیں ۔ کیونکہ ایک برھمن بھی غریب ہو سکتا ہے۔ ایک ریڈی بھی غریب ہو سکتا ہے ایک مسلمان بھی غریب ہو سکتا ہے۔ ہر وہ شخص جو انکم ٹیکس نہیں دیتا اس کو یہ مراعات دیجائیں۔ دوسرے طبقات کے لئے تو مکانات میں سے ۵۰ فیصد مکانات الاٹ کئے جاتے ہیں لیکن مسلمانوں کو کوئی مکان نہیں دیا جاتا ۔ ان کے ساتھ سوتیلے لڑکے کا سا سلوک کیا جا رہا ہے ۔

پرانے شہر میں پانی کی شدید قلت ہے۔ آج سے ۵۰ سال پہلے حیدرآباد کے لئے دو تالاب بنائے گئے تھے جبکہ اس کی آبادی تین لاکھ تھی لیکن آج اس کی آبادی (۳۰) لاکھ ہو گئی لیکن پانی کی قلت کو دور نہیں کیا جا رہا۔ گزشتہ پانچ سال سے کہا جا رہا ہیکہ ناگرجنا ساگر سے پانی آرہا ہے۔ کیا پیدل چل کر آرہا ہے؟ آرہا ہے آرہا ہے مگر نظر نہیں آرہا ہے۔ باوجود اس کے کہ شہر میں پینے کے پانی کی شدید قلت ہے بور ویلز نہیں لگائے جا رہے۔ شہر حیدرآباد میں غریب لوگوں کو زمینات کے پٹے تقسیم کئے گئے لیکن کیا منسٹر صاحب یہ بتائینگے کہ اس میں مسلمانوں کا تناسب کیا ہے؟ ۵ فیصد بھی نہیں ہے۔ جو غریب جھونپڑیوں میں رہتے ہیں انکو آپ مذہب کی بنیاد پر زمینات تقسیم کرتے ہیں ۔ ان زمینات کو غربت کی بنیاد پر تقسیم کرنا چاہئیے۔

پرانے شہر میں اسکولوں کی عمارات کی حالت نہایت خراب ہے نظام صاحب کے زمانے میں جو عمارتیں بنی تھیں وہی اب بھی ہیں۔بعض اسکولس کو دوسرے مقامات پر شفٹ کردیا گیا ہے جس سے طلباء کو تکلیف ہورہی ہے۔ بعض مقامات پر ڈبل شفٹ میں اسکولس چلائے جارہے ہیں۔ میں کہونگا کہ ان اسکولوں کے لئے نئی عمارتیں بنائی جائیں۔ جہاں تک ڈرینج کا تعلق ہے پرانے شہر کو بالکلیہ ہی نظر انداز کردیا گیا ہے۔ لا اینڈ آرڈر کی صورت حال خراب ہوتی جارہی ہے نظام آباد میں کیا ہورہا ہے نرمل میں کیا ہورہا ہے۔ حیدرآباد میں روزانہ کیا ہورہا ہے۔ لیکن اس کو قابو میں رکھنے کے لئے کوئی قدم اٹھائے نہیں جاتے ۔ اس کی وجہ سے اقلتین پریشان ہے۔ اردو مدارس کو بھی ختم کیا جارہا ہے۔ میں کہونگا کہ حیدرآباد میں اردو ٹیچرس ٹریننگ سنٹرقائم کیا جائے تاکہ اردو بولنےوالوں کو سہولت حاصل ہوسکے ۔ ایک بات اور میں یہ کہونگا کہ جس طرح ہریجن اور گریجن کارپوریشن قائم کی گئی ہیں اسی طرح مسلم فینانس کارپوریشن بھی قائم کی جائے ۔ اس کے علاوہ میں یہ کہونگا کہ اردو کی کے موقف کی وضاحت نہیں کیگئی اس کو سرکاری زبان کا درجہ دیا جائے تاکہ اردو مادری زبان رکھنے والے بچوں کا مستقبل محفوظ ہوسکے۔

مسلم وقف بورڈ کے تعلق سے میں یہ کہونگا کہ جو لوگ یہاں منتخب ہو کر آئے ہیں ان کو وقف بورڈ میں نہیں لیا گیا ۔ وہ شریف منسٹر صاحب اس وقت ایوان میں نظر نہیں آرہے ہیں جنہوں نے مسلم وقف بورڈ کی تشکیل میں یہاں کے منتخب نمائیندوں کو نظر انداز کردیا جو لوگ مسلمانوں کے اعتماد کے حامل ہیں ان کو اس میں نہیں لیا گیا ۔ ایک عجیب بات یہ ہے کہ وہاں کے اڈمنسٹریٹر کو ہی مسلم وقف بورڈ کا صدر بنایا گیا ۔ کیا جمہوریت اسی کا نام ہے۔ کل جو شخص ادمنسٹریٹر تھا آج وہ وقف بورڈ کا صدرنشین بن گیا ہے ۔ ادمنسٹریٹر گورنمنٹ کا آدمی ہوتا ہے اسطرح کی عجیب و غریب چیزیں چل رہی ہیں مسلم وقف بورڈ کو تباہ کیا جارہا ہے اسلئے میں چاہونگا کہ حکومت ایک نیا بورڈ بنائے اور اس میں منتخبہ نمائندوں کو لے۔

... ادا کرتے ہوئے اپنی تقریر ختم کرتا ہوں -

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ :— అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా సంసార పక్షంగా వుంది. ఎందువల్లనంటే ఈ రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని, మనకు వున్న వనరులను దృష్టిలో ఉంచుకొని కొన్ని కేటాయింపులు చేసారు. అవి చాలినా చాలక పోయినా రాష్ట్ర ప్రజల భవితవ్యాన్ని, వారి ఆశలనూ ఆ బడ్జెట్ ప్రతిబింబించే దిగా వుందనడంలో ఏ రకమైన సందేహం లేదని మనవిచేస్తూ దీనిని హృదయ పూర్వకంగా బలపరుస్తూ మీద్వారా ప్రభుత్వాని కొన్ని విషయాలను మనవి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. గత సంవత్సరానికీ, ఈ సంవత్సరానికి బడ్జెట్ చూసినప్పుడు దానిలో పెద్ద తేడా ఏమీ కనపడకపోవచ్చు, ఎందుకంటే ఈ బడ్జెట్ అప్పుడూ 1600 కోట్లు, ఇప్పుడుకూడా 1600 కోట్లు. ఇంకపోతే దాదాపు 68 కోట్ల లోటు బడ్జెట్ వున్నప్పటికీ సామాన్య ప్రజలమీద ఆర్థికపరమైన భారం పడకుండా వుండే పద్ధతిలో ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. పోతే ఈనాడు మన రాష్ట్రంలో వున్న పరిస్థితులను కూడా అవగాహన చేసుకోవలసిన అవసరం వుందని కూడా నేను మనవిచేస్తున్నాను. తమకు తెలుసు, గత శాసన సభ సమా వేశంలో రాయలసీమ ప్రాంతంలో వున్న తీవ్రమైన దుర్భిక్షానికి అవసరమైన చర్యలు తీసుకొని ఆ ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ పవిత్రమైన సభలో రెండు గంటల సేపు చర్చ జరిగింది. అక్కడి ప్రజలను ఆదుకొనడానికి దాదాపు 218 కోట్ల రూపాయలు అవసరం వుంటుందని కేంద్రానికి ఒక నివేదిక సమర్పిస్తే 28 కోట్ల రూపాయలు మాత్రం ఖర్చు పెట్టడానికి వారి అనుమతి లభించింది. ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం 27 కోట్ల రూపాయలు విడుదల చేసి అక్కడ బాధ పడుతున్న ప్రజలను ఆదుకొన్నది. కరువు కాటకాలతో అనేక బాధలకు గురి అవుతున్న రాయలసీమ ప్రాంత ప్రజల హృదయాలను మనం స్థూలంగా పరిశీలిస్తే కరువుతో బాధపడడానికే రాయలసీమ ప్రజలు పుట్టారా అనిపిస్తుంది. ప్రకృతి ఎందుకు ఈ విధంగా రాయలసీమ ప్రజలపట్ల కోపంతో కరువుకాటకాలను రాయలసీమ ప్రాంతానికి తరలించిందని అనుకోక తప్పదు. పత్రికలలో చూస్తున్నాం, ప్రత్యేకంగా అనంతపురం మొదలైన ప్రాంతాలలోని ప్రజలు మంచినీటికోసము వేరే ప్రాంతానికి పోయే పరిస్థితి ఏర్పడుతోంది. అందుచేత ఈ పరిస్థితులను చూసినప్పుడు వారిని ఆదుకోడానికి యుద్ధ ప్రాతిపదిక పైన చేయాలి. కాగితాలలో అంకెలు చూపించినంత మాత్రాన సానుభూతి ఉన్న దని చూపించినంత మాత్రాన వారి కష్టాలు తీరవు నా కంటే అన్ని విధాల పరిస్థితులు అవగాహన చేసుకొన్నవారు, ఆ ప్రాంతానికి చెందినవారు. రెండుమూడు సంవత్సరాలు కాకపోయినా రెండు మూడు దశాబ్దాలు తరువాతనైనా చూసి నట్లయితే రాయలసీమ చరిత్ర కరువు కాటకం, దుర్భిక్షం సీటితో పూర్తిగా పోతుందని చెప్పక తప్పదు. దీనికి పరిష్కార మార్గం ఏమిటి? కరువు అనే పేరుతో ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోంది. ఇది నిష్ప్రయో జనం అని చెపుతూ యిది తాత్కాలికంలా గంజి త్రాగడానికి ఉపయోగపడుతుంది గాని శాశ్వతమైన పరిష్కార మార్గం ఏమిటి? దీనికి రు. 100 కోట్లు, 800 కోట్లు

అయినా సరే ఖర్చు చేయాలి. లేకపోయినట్లయితే రాయలసీమ ప్రాంతం ఆంధ్రదే-
శములోనే కాదు. భారతదేశములో తుదకు వేరే సరిహద్దు పరిస్థితులు కన-
బడుతున్నాయి దీనికి కావలసి కృష్ణా నదీ జలాల మళ్లింపు తప్ప మరో
మార్గం లేదని స్పష్టంగా అందరికి తెలిసినటువంటి విషయం. వ్యవసాయకంగా
పురోగమించాలి అనుకొన్నా, పారిశ్రామికంగా అభివృద్ధి కావాలి అనుకొన్నా
నీళ్లు కావాలి దీనికోసమే తరతరాలుగా వారు కృషి చేస్తున్నారు. ఇవ్వాళ
బడ్జెటులో చెప్పారు. దీని సరిపోల్చుకుంటున్నాము దానికోసము ప్రయత్న-
మే చేస్తున్నాము, పక్షత్వం ఎందుకు వచ్చిన్నదో. అనాటి ముఖ్యమంత్రి చెన్నా
రెడ్డిగారు శాసన సభలో చెప్పారు. పోలవరం ప్రాజెక్టు శంకుస్థాపన ఇందిరా
గాంధీ గారిచే చేయవలసిందిగా కోరినామని ఇవ్వాళ ఆర్థిక మంత్రిగారి బడ్జెట్‌లో
నివేదించినది చూస్తే పోలవరం ప్రాజెక్టు, యింకా కృష్ణా జలాలకు,
యింకో దానికి అన్నిటికి కలిపి 45 లక్షల రూపాయలు కేటాయించారు. గిద్దెడు
నూనె అత్తగారి నెత్తికి మామగారి జుట్టుకు, ఓం వత్తికి, మంగలి కత్తికి కావా
లంటే సరిపోతుందా? పోలవరం ప్రాజెక్టుకు 20 లక్షలు, ఒక దానికి 6 లక్షలు,
యింకోదానికి 1 లక్షలు అంటే ప్రయోజనం లేదు. కరవుతో వున్న రాయలసీమకు
కృష్ణా జలాలు కావాలంటే అంతకంటె తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి మహ-
బూబ్‌నగర్ జిల్లా తెలంగాణ ప్రాంతం నకు లెఫ్ట్ కెనాల్ కావాలంటున్నారు.
ఒకరి మీద ఒకరు పోటీ. పోటీ పడితే ఏమి జరుగుతుందో మనకు తెలుసు.
ఇద్దరు బిచ్చగాళ్లు పోతూ ఉంటే ఒకరు పిలిచి నీకేమి కావాలి అని అడిగితే ఒకడు
ఆలోచించి ప్రక్కవాడు ఏమి అడిగితే రెట్టింపు కావాలి అన్నాడు. రెండో
వాడు ఆలోచించి నాకు రెండు కళ్ళు ఉన్నాయి. ఈ ప్రపంచాన్ని చూడ
లేకుండా ఉన్నాను. ఒక కన్ను చాలు అన్నాడు. మొదటి వాడికి రెండు కళ్ళు
పోయినాయి. గోదావరి నది జలాలు విశాఖపట్టణం ప్రాంతానికి తరలించాలి.
కృష్ణాజలాలు తెలంగాణ రాయలసీమ ప్రాంతానికి తరలించండి వ్యవసాయకంగా
పారిశ్రామికంగా అన్ని రంగాలలో ముందుకు పోవాలి అనుకొన్నప్పుడు మనకు
ఉన్నటువంటి సంపదను నదీ జలాలను ఉపయోగించుకోవాలి. బడ్జెటులో లోటు
వచ్చినది. దీనిని ఎట్లా భర్తీ చేసుకోవాలి? ఉన్నటువంటి వనరులను సంసార
పక్షంగా ఉత్తమ యిల్లాలు ఏ రకంగా బడ్జెట్ వేసుకుంటుందో, సర్దుకుపోతుం-
టుందో అనుభవ పూర్వకంగా మన ఆర్థిక మంత్రిగారు వ్రాశారు. కరువు వస్తే
కాటకం వస్తే వంశధార వరదలు వస్తే డబ్బు కావాలని పరుగెడుతున్నారు.
"పోయి రావలెను హస్తినకు నిధి యిచ్చినా యివ్వకపోయినా." పది సార్లు అడి-
గితే కొంత కాకపోతే కొంత అయినా యిస్తారు. భూమి శిస్తు రద్దు చేసుకున్నాము
కొంత సొమ్ము పోయింది. ఎక్కడి నుంచి రావాలి? మనకు ఎంతో సంపద
వున్నది. అటవీ సంపద వున్నది. మత్స్య పరిశ్రమ. 960 చ. మై. కలిగిన
12-00 noon కోస్తా ప్రాంతంలో మత్స్య పారిశ్రామికాభివృద్ధికి సర్వే చేసుకొని దానిని ఉప-
యోగించుకొన్నట్లయితే ఆహార సమస్యకు ఆర్థిక వనరుల అభివృద్ధికి ఉపయోగ-
పడుతుందని మనవి చేస్తున్నాను. కొన్ని లక్షల ఎకరాలు గిరిజన ప్రాంతంలో
టీ తోటలు, కాఫీ తోటలు వేయడం ద్వారా యితరత్రా ఉన్నటువంటి అటవీ

సంపదను ఉపయోగించుకోవాలి తద్వారా మన సంపదను అభివృద్ధి చేసుకోవాలి. అభివృద్ధి చెందిన వర్గాలు, నిరుద్యోగులతో బాధపడుతున్న ఉద్యోగాలాది మందికి పని కల్పించేందుకు అధిక ప్రాధాన్యత యివ్వాలంటే దాని వలన సొంత ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి అవకాశం ఏర్పడుతుంది. పారిశ్రామికంగా ముందుకు పోవాలని అనుకుంటున్నాము మనం. ఎట్లా పోతాము? పరిశ్రమలు వచ్చినప్పుడు వాటి వల్ల పారిశ్రామికంగా ముందుకు పోదాము అంటే పోతేను ఉన్నటువంటి పరిశ్రమలు మూత పడేటట్టువంటి పరిస్థితి ఉన్నదని మనవి చేయుచున్నాను. విశాఖపట్టణానికి చెందిన మనిషిని. ఉక్కు ఫాక్టరీ వచ్చినా అక్కడ ఉన్నటువంటి పోర్ట్ మూతపడిపోతుందని షిప్‌యార్డ్ మూతపడిపోయే పరిస్థితి ఉన్నది. పోర్ట్ ...లూపు ఉన్న తగాదాలలో ఒరిస్సా ప్రాంతంలో ఉన్న పోర్ట్‌కు మద్రాసు పోర్ట్‌కు ఎగుమతులను తరలించే పరిస్థితి వస్తున్నప్పుడు విశాఖపట్టణం పోర్ట్ మూత పడే ప్రమాదం వస్తున్నప్పుడు కేంద్రం దృష్టికి తీసుకు వచ్చి ఆ పరిశ్రమలను నిలబెట్టుకొనే పరిస్థితి చూడాలి అని మనవి చేస్తున్నాను. స్టీల్ ప్లాంట్ వచ్చినది. కేంద్ర ప్రభుత్వం 74 కోట్ల రూపాయలు కేటాయిస్తే 30 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. మిగతా 40 కోట్లు కాలేదు. మనం నీరు, ఎలక్ట్రిసిటీ యివ్వాలి మనకు డబ్బు అవసరం అయితే స్టేట్ అథారిటీ దగ్గర అడ్వాన్స్ కోరారు. స్టీల్ ప్లాంట్ వనరులు అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. కొన్ని వేల ఎకరాలు స్వాధీనం చేసుకొన్నాము, కొన్ని వేల కుటుంబాలకు రక్షణ లేకుండా పోయింది వారికి పునరావాసం చేకూర్చ వలసిన అవసరం వున్నది. ఇళ్లు, భూములు సర్వం కోల్పోయిన ప్రజలకు అవకాశాలు కల్పించాలి. ఉపాధి అవకాశాలతో పాటు ఉండడానికి గూడు కల్పించవలసిన ఆవశ్యకత ప్రభుత్వానికి వున్నది. ఈ సమస్యను సానుభూతితో అవగాహన చేసుకుంటారని ఆశిస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు కీ.శే. శ్రీ రామమూర్తిగారు శంఖుస్థాపన చేశారు. స్టీల్ ప్లాంట్‌కు పోలవరం ప్రాజెక్టు అవసరం అన్నారు. దానికి అనేక అపోహలు కలుగుతున్నాయి. దానికి ఉద్యాపన చేప్పేటట్లు ఉన్నది అంటున్నారు. వెయ్యికోట్లు అయినా 50 సంవత్సరాలు అయినా యిది లేదనేది మంచిది కాదు. ఈ రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలు తొలగించేందుకు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసేటందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మనం ఎంతో ఆర్థికంగా నష్ట పోయాము. ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కొరకు మనం కేంద్రమును కోరవలసిన అవసరంవున్నది. పోలవరం ప్రాజెక్టు గాని, జూరాల, నాగార్జున సాగర్ ప్రాజెక్టు గాని అన్ని వనరులు మనం ఉపయోగించుకోవాలి. ఈ రాష్ట్రం తాలుకు అభివృద్ధికి పటిష్టవంతంగా అందరము కలిసికట్టుగా పని చేయాలని తమ ద్వారా మనవి చేసుకుంటూ ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

## Non—Official Bussiness

### (a) Non-Official Bill

### The Preven ion of Missappropriation of Public Property Bill, 1981,

Sri M. Omkar ;—Sir, I beg to moved.

That leave be granted to introduce the Prevention of Misappropriation of Public Property Bill, 1981.

Chairman :—Motion moved.

The question is :

That leave be granted to introduce the Prevention of Misappropriation of Public Property Bill, 1981.

The motion was adopted and the Bill was introduced.

## Non-Official Resolutions

### re : (1) Making Rickshaw Pullers the owners of Rickshaws-

Sri K. Veera Reddy (Amarchinta) :—Sir, I beg to move :

This House recommends to the Government to pass a Legislation making it mandatory that rickshaws be plied only by the owners and that all the rickshaw pullers be made owners of the rickshaws.

Chairman :—Motion moved.

శ్రీ కె. వీరారెడ్డి :—అధ్యక్షా, ఈ అనధికార తీర్మానాని నేను ప్రతిపాదిస్తున్నాను, రిక్షాలు లాగే వారిని రిక్షాస్వంతదారులుగా చెయ్యాలని, స్వంతదారులు మాత్రమే రిక్షాలు లాగాలని యీ సభ ఒక లెజిస్లేషన్ చెయ్యాలని నేను కోరుతున్నాను. ఈ సందర్భంలో నేను కొన్ని సూచనలు చెయ్యదలచు కున్నాను, రిక్షాకార్మికుల విషయం అందరికీ తెలుసు, వీరు శారీరకంగా ఎంతో కష్టపడి, చమటోడ్చి అందరి సామానులను, మనుషులను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించి, హీనాతిహీనమైన స్థితిలో, వుంటూ, రెండు మూడు రూపాయిలు మాత్రమే రోజుకు పొందగలుగుతున్నారు, వారు సంపాదించినదంతా మధ్య దళారీలకు పోతున్నది, కాబట్టి వారి గురించి ప్రభుత్వం పట్టించు కోవలసి వుంది, ఈ ప్రభుత్వం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి బడుగు వర్గాలకు, బలహీన వర్గాలకు సేవ చెయ్యాలని అనుకుంటున్నాం కాబట్టి, దానిలో దీనిని ముఖ్యాంశంగా తీసుకుని, దీనిలో యీ మధ్య దళారీకు ఆధిపత్యాన్ని తప్పించి, రిక్షాలు లాగి జీవించే వారికి రిక్షాల స్వంతదారులుగా చేసి, వారికి సంబంధించి వాహన భీమాపథకాన్ని కూడా ప్రవేశ పెట్టాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు

వేరే విషయాలకు సంబంధించి బ్యాంకులలో లోన్సు తీసుకుని ఏర్పాటు చేస్తున్నట్లుగా, వీరికి కూడ అలాగే రిక్షాలు ఇప్పించాలి, వారికి రోడ్డుపైన తరుచు ప్రమాదాలు సంభవించే పరిస్థితి వున్నది కాబట్టి, వాహన బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. ఇప్పుడు వారికి ఎలాంటి పరిహారము ఇవ్వడం లేదు వారికి పరిహారం ఇప్పించి, వారి కుటుంబాలకు శాయంక్తులా చూడాలని కోరుతున్నాను, రిక్షా లాగే వారు ఎంతో అనారోగ్యానికి గురవుతున్నారు. హెల్తు కౌంటర్సు ఏర్పాటు చేసి, వారి ఆరోగ్య పరిరక్షణకు పూచీపడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే, రిక్షా లాగే వారికి, ఉచిత గృహవసతి కల్పించాలని కూడ కోరుతున్నాను, మనం యీనాడు బలహీనవర్గాల అభ్యుదయానికై కంకణం కట్టుకున్నాం కాబట్టి, వీరికంటే హీనాతిహీనంగా బ్రతుకుతున్న యీ రిక్షా లాగే వారి విషయంలో శ్రద్ధ తీసుకుని వారికి సంబంధించి యీ మొదలయిన చర్యలన్నీ తీసుకోవాలని కోరుతున్నాను, ఈ అనధికార తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా అందరినీ కోరుతున్నాను.

శ్రీ టి. మత్స్యేంద్రరావు:—అధ్యక్షా, మీకు తెలుసు, ఈ దేశంలో చాలా చీప్ ట్రాన్స్‌పోర్టు-రిక్షా, అన్ని రాష్ట్రాలలోకంటే మన రాష్ట్రంలోనే రిక్షాలు ఎక్కువ ఉన్నాయి. హైదరాబాదు, సికిందరాబాదులలో 25 వేల వరకు రిక్షాలున్నాయి. ఈ రిక్షా పుల్లర్సు పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నది. ఇతర రంగాలలో, పరిశ్రమలలో మొదలయినచోట్ల పనిచేసే కార్మికులకు గృహవసతి, పి.ఎఫ్. మొదలయిన సౌకర్యాలున్నాయి. రిక్షా పుల్లర్సుకు మాత్రం అటువంటి సౌకర్యాలు లేకపోగా, జీవిత భద్రతకూడా లేదు. యజమానులు కొందరు 20, 25 రిక్షాలు పెట్టుకుని నడిపిస్తు ఉంటారు. వారికి వచ్చే ఆదాయంలో చాలా భాగం యజమానులకే పోతూ ఉంటుంది. వీరారెడ్డిగారు చెప్పినట్లుగా, వారి ఆరోగ్యం విషయంలో కూడ తగు సౌకర్యాలు లేవు. మొబైల్ డిస్పెన్సరీస్ గాని, లేక ఇతర ఏర్పాట్లుగాని రిక్షావారికి సంబంధించిలేవు. అలాగే, వారికి గృహ వసతి విషయంలో ప్రత్యేకంగా కాలనీస్ ఏర్పాటుచేయాలని కూడ నేను కోరుతున్నాను. సాయంత్రం డబ్బు తీసుకువచ్చి రిక్షాలాగే వారు యజమానులకు గనుక ఇవ్వకపోతే వారిని గూండాలను పెట్టి కొట్టిస్తూ ఉంటారు. వీరియూనియన్‌కు చెందిన కోపరేటివ్ సొసైటీకి నేను చైర్మన్‌గా ఉన్నాను. లారీలు, కారులు, ఇతర వాహనాలకు సంబంధించి బ్యాంకులుగాని, ఐ.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, ఇతర ఫైనాన్సింగ్ కార్పొరేషన్సు నుంచి ఆర్థిక సహాకారం లభిస్తున్నట్లుగా, వీరికి లభించడం లేదు. వీరికి కూడా అటువంటి రుణసదుపాయం కల్పించి, రిక్షాలను వీరు స్వంతం చేసుకునేటట్లుగా చూడాలి. దీనికి సంబంధించి ఒక శాసనం చెయ్యాలి. గ్యారంటీ స్కీమ్సు ఏర్పాటు చెయ్యాలి. వీరిప్పుడు రిక్షాలు నిలుపుకుని ఫుట్‌పాత్‌లపై పడుకుంటున్నారు. అలాగాకుండా వీరి వాహనాలకు గ్యారేజ్‌లు ఏర్పాటు చెయ్యాలి. వీరు నివసించడానికి కాలనీస్ కట్టాలి. అలాగే వీరికి స్పేర్ పార్టుసు కూడ లభించేటట్టు చెయ్యాలి. షెడ్యూల్డుకాస్టుసు ఫైనాన్స్ కార్పొరేషన్

నుంచి వీరికి ధన సహాయం చెయ్యాలి. [illegible] గారు చెప్పినట్లుగా, [illegible] అధిక సంఖ్యాకులు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఉచిత విద్య, వైద్య, గృహావసతి మొదలయిన సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వం దగ్గర ఈ తీర్మానం పెండింగుగా ఉన్నది అది త్వరగా తీసుకురావాలని కోరుతున్నాను.

In our State there is a proposal pending. The Hackney Carriage Act is pending implementation. It should be early implemented, because, the rickshaw pullers are facing lot of difficulties. The owners of these rickshaws are unnecessarily troubling them. In Madras there is ample space. They have constructed beautiful stand for them I have prepared a programme to make the rickshaw pullers as the owners. I request that the scheme may be taken up by the leader of the House. I want that we should pass a resolution like that of the Government of Bihar and Madhya Pradesh where all the facilities are given and where the rickshaw pullers are the owners of rickshaws. I request you to kindly consider these things. I request the Government and Members to support the non-official resolution moved by Sri Veera Reddy and see that the rickshaw pullers are made as the owners of the rickshaws.

శ్రీ డి. సమరసింహా రెడ్డి (గద్వాల):—అధ్యక్షా, నేటి రిక్షా కార్మికుని దైన్యావస్థను గురించి ఆలోచించినప్పుడు అతడు ఎంతటి నికృష్ట జీవితం గడుపుతున్నాడో తేటతెల్లం ఔతుంది. ఈ నాడు మిత్రుడు, సోదర శాసన సభ్యుడు అయిన మా పార్టీకి చెందిన వీరారెడ్డిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఏ హాస్పటలు వద్దకు పోయినప్పటికి ఏ బ్లడ్ బాంకు వద్దకు పోయినప్పటికి రక్తం కావాలంటే రిక్షా కార్మికుడు దొరుకుతాడు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన తరువాత కూడా రిక్షా కార్మికుని రక్త నిధి సేకరణకు ఉపయోగించుకోడం జరుగుతోంది అంటే ఈ వ్యవస్థ ఎంతకు దిగజారిపోయిందో ఆలోచించాలని కోరుతున్నాను. రిక్షా కార్మికుని ఆరోగ్య పరిస్థితి సరిగా ఉంచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. రెగ్యులర్ హెల్త్ చెకప్ ఫ్రీ మెడికల్ ఎయిడ్ కు విటమిన్ టాబ్లెట్ను సప్లయికి ఏర్పాట్లు చేయాలని మనవిచేస్తున్నాను. ఒక విధమైన దోపిడి వ్యవస్థకు రిక్షా కార్మికుడు గురి అవుతున్నాడు. ఎక్కడైనా రాత్రిపూట రిక్షాను ఆపుకోవాలంటే కొంత మంది దాదాలకు డబ్బు చెల్లించ వలసి ఉంటుంది. ఎక్కడైనా గుడిసె వేసుకొంటే మధ్య దళారీలకు డబ్బు చెల్లించవలసి ఉంటుంది. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికి ఈ పరిస్థితినుండి రిక్షా కార్మికుని రక్షించలేకపోతున్నాము. ఇంకా కఠినమైన చర్యలు తీసుకుని ఐనా వానిని రక్షించవలసి ఉంది. పోలీసు డిపార్టు మెంటువారు రిక్షా కార్మికుని యెడల కొంత కనికరం చూపితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. కొన్ని ముఖ్యమైన స్థలాల్లో మనం నిలబడి చూస్తే స్టాటస్టిక్స్ కోసం నెల మొదట్లోనో చివరి భాగంలోనో పోలీసులు కొన్ని కేసులు బుక్ చేస్తూంటారు. ఇందులో ఫస్టు విక్టిం రిక్షా కార్మికుడు. ఏవో ఫ్లిమ్సీ గ్రౌండ్స్

12-20 p.m.

మీద కేసు బుక్ చేస్తారు. ఇటువంటి వాటి నుంచి రిక్షా కార్మికునికి రక్షణ కావాలి. ఏ. శ్రీంద్ర రాఘవ గారు చెప్పినట్లు, లో కాస్ట్ హౌసింగ్ స్కీము క్రింద వారికి [illegible] కలిగిస్తే లిబరల్ టర్మ్స్‌లో ఇన్సూరెన్స్ ప్రొవైడ్ చేస్తే కొంత మేలుగా ఉంటుంది. ఈ తీర్మానాన్ని ప్రభుత్వం స్వీకరించగలదని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అధ్యక్షా, సోదరుడు పి. నారాయణరెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము హృదయపూర్వకంగా బలపరుస్తున్నాము. ఒక విధంగా ఈ తీర్మానాన్ని బలపరచడం అంటే రిక్షాలాగే వారి సంఖ్యను పెంచడం. సిద్ధాంతపరంగా రిక్షాను మనిషి మనిషిని లాగకుండా చూడాలనే కోరికకు చెందిన వారం మేము. మా నాయకుడు కీర్తిశేషులు రామమనోహర్ లోహియా గారు తన జీవితంలో ఎప్పుడూ రిక్షా ఎక్కలేదు. స్వాతంత్ర్య పోరాట కాలంలో [illegible] వస్తున్న సందర్భంలో ఆయనకు ఒకసారి ఒక రిక్షా తప్ప వేరే వాహనం ఏదీ దొరకలేదు. అట్టి సందర్భంలో కూడా ఆయన రిక్షా ఎక్కలేదు. ఒక సైకిలు దొరికితే ఎక్కి తొక్కుకుంటూ వెళ్ళిపోయారు. అటువంటి మానవతావాదులు ఈ దేశంలో జన్మించారు. అయితే సమాజంలో కుళ్ళు కూడా ఎక్కువగానే ఉంటుంది. శాస్త్రీయమైన యుగంలో ఉంటూ కోట్లాది రూపాయలు రిసెర్చికి ఖర్చు చేస్తూ రిక్షాకు చిన్న మెషిన్ వంటిది వేసి మనిషి లాగకుండా ఎందుకు చేయలేక పోయామనేది నా సంశయం. శాస్త్రీయ విజ్ఞానాన్ని గ్రామాలకు తీసుకు వెళ్ళాలని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. 30 సంవత్సరాలుగా రిక్షాకు చిన్న మెషినును ఏర్పాటు చేసి రిక్షాను మనిషి లాగకుండా ఏర్పాటు చేయకుండా మనుష్యుల చేత మనుష్యులను లాగించే ధోరణిని సమర్థిస్తూ పోతే దీనికి ఎక్కడ అంతం ? రిక్షా లాగేవారి నికృష్ట జీవితం గురించి సోదర సభ్యులు చెప్పారు. టి. బి. దవాఖానా కాని ఏ దవాఖానాకు కాని వెళితే మనకు కనిపించేది ఎక్కువ మంది రిక్షా కార్మికులే. వీరికి సోర్స్ గ్రామాలు. మనకు ఏ బజారులో నిలబడ్డా మహబూబ్‌నగర్ లంబాడీలో నల్గొండ హరిజనులో కరీంనగర్ జిల్లా హరిజనులో రిక్షా లాగుతూ కనిపిస్తారు. హైదరాబాదు, వరంగల్లు వంటి పట్టణాల్లో వారు కనిపిస్తారు. దాదాపు 50 వేల మంది రిక్షా లాగే వాళ్ళు మన రాష్ట్రంలో ఉన్నారు సంపాదించిన డబ్బులో సగం ఎక్కువ కాకుండా రిక్షా ఓనరుకు ఇవ్వవలసి వస్తున్నది. అంచెల వారీగా ఈ 50-60 వేల మందికి మెషిన్లు ఫిక్స్ చేయించి రిక్షాలు ఇప్పిస్తే బాగుంటుంది కొత్తగా వచ్చే రిక్షా వారికి ఆర్థికంగా ఇబ్బందిగా ఉంటుంది. సెట్విన్‌కు దరఖాస్తు పెట్టుకుంటే వారు వేరే బ్యాంకులకు పంపుతారు. ఐదారు వందల రూపాయిల అప్పుకు 12 చోట్ల తిరగాలి. రిక్షాకై దరఖాస్తు పెట్టుకోగానే స[illegible] శాఖ వారు కాని మరొకరు కాని తక్షణమే డబ్బు చెల్లించేట్లు ఉండాలి, రు. 600 లు ఇవ్వలేకపోతే ఏమి సెట్విన్ ? ఏ బాంకుకు వెళ్ళినప్పటికి నీవు రిక్షాలాగేవాడివి, నీకు ఎట్లా ఇచ్చేది అంటాడు. అప్లికేషను పెట్టుకోగానే రెండు రోజుల్లో డబ్బు వచ్చేట్లు ఉండాలి. మన దేశంలో రిక్షా అనేది ఉండకూడదు. ఆటోకు మాదిరి చిన్న మెషిన్ పెట్టే ఏర్పాటు

ఉండాలి. నేవ్ సామ్యుల్ కారీ చేయకుండా చూడాలని ఇదివరలో ఇక్కడ ఒక తీర్మానం చేశాం. ఇటువంటివి అమలు చేయించాలని రాజారాం గారిని కోరుతున్నాను.

శ్రీ సి. వి. శేషారెడ్డి:— మిత్రులు వీరారెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానము ఎంతో ముఖ్యమైనది అట్టడుగున పడి వున్న ప్రజల సమస్య. 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో ఈ మన ప్రభుత్వం పురోగమిస్తుంది. మిత్రులు జనార్ధన రెడ్డిగారు చెప్పినట్లు రిక్షా పుల్లర్స్ జంట నగరాలలో కనిపుస్తూ వుంటారు. రిక్షా లాగడం అంటే ఏ రోజుకైనా టి.బి.హాస్పిటల్ కి పోవడమే అని సర్వసాధారణమైన విషయం. సైకిల్ రిక్షాలు ఇప్పుడిప్పుడే ప్రవేశపెట్టారు. రిక్షాలను పెట్టుబడి దారులు తమ చేతులలో పెట్టుకొని కిరాయికి యివ్వడంవల్ల కార్మికులకు రావలసినంత డబ్బు రావడంలేదు సంపాదించిన డబ్బులో రెండు వంతులు ఓనర్ కి యిచ్చి మూడవవంతు డబ్బుతోనే తన కుటుంబాన్ని పోషించుకొనవలసివస్తున్నది. పోలీసువారు కూడ డ్యూటీకి వచ్చేటపుడు, తిరిగి వెళ్లి పోయేటప్పుడు రిక్షాలో ఎక్కి వస్తారు. డబ్బు యివ్వరు. ఏమైనా రిక్షా కార్మికుడు సంకోచిస్తే వారి మైన తక్షణమే కేసు బుక్ చేయడం జరిగే విషయం. వీరికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి.రిక్షా వారికి ఏఆపద వచ్చినా రక్షింపబడేదానికి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలి. ఎస్.సి; బి.సి. కార్పొరేషన్స తన భాగంగా రిక్షా కార్మికులకు 20 శాతం లోను యిస్తున్నారు. మిగతా 80 శాతం లోనుకు జాతీయం చేయబడిన బ్యాంక్స్ని అప్రోచ్ అయితే వారు సహకరించడంలేదు. ఈ విధంగా బ్యాంక్స్మీద, ఎస్.సి., బి.సి. కార్పొరేషన్ మీద ఆధారపడకుండా ప్రభుత్వమే రిక్షా తొక్కేవారందరికి డబ్బు యిచ్చే విధానమును అవలంబించాలని మనవిచేస్తున్నాను.

12-30 p.m. శ్రీ బి. సమ్మయ్య:—అధ్యక్షా, వీరారెడ్డిగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానము చాల ఉపయోగకరమైనది రిక్షా నడిపేవారిని వారిని వాటి సొంత దారునిగా చేయాలనే ప్రతిపాదన చాల మంచిది. ప్రధానమంత్రి ఇందిరా గాంధిగారి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రకారం ఇదివరకే కొంతవరకు చర్యలను తీసుకొనడం జరిగిందని వేరుగా చెప్పవలసిన పని లేదు. కోఆపరేటివ్ సొసైటీలద్వారా రిక్షా పుల్లర్స్కు అప్పులు యిప్పించి రోజుకు 1,2 రూపాయలు తిరిగి చెల్లించే సౌకర్యం కల్పించబడింది. అయితే ఈ సౌకర్యం కొంతమందికే అందడం జరిగింది, రిక్షాలు త్రొక్కే ప్రతివారికి ఈ సౌకర్యం దొరకలేదు. అందువల్ల రిక్షాలు తొక్కే వారందరిని సొంతదారులుగా చేయడానికి చర్య తీసుకోవాలి. రోజుకు 1,2 రూపాయల చొప్పున సహకార సంస్థదగ్గర తీసుకొన్న లోనుకు కడుతున్నట్లుగానే ప్రైవేటు ఓనర్స్కి కూడ కట్టించే ఏర్పాటు చేయాలి. పేద కార్మికులకు ఉపయోగకరమైన కార్యక్రమం. ప్రభుత్వం ఆలోచించిచర్య తీసుకొంటే కార్మికులు హర్షించే కార్యక్రమమని వేరే

చెప్పవలసిన పనిలేదు. రిక్షాలు నడిపించేవారు అందరు చాల పేదవారు. కూటికిలేనివారు. గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చి కొద్దో గొప్పో సంపాదించుకొంటూ తమ కుటుంబాలను పోషించుకొనడానికి సంపాదించుకొంటూ వుంటారు. గ్రామాలలో ఎలాంటి కూలీ దొరకని పరిస్థితులలో పట్టణాలకు వలస వస్తున్నారు. గ్రామాలలోనే సరియైన పని కల్పిస్తే వారంతా పట్టణాలకు రావలసిన అవసరం వుండదు. పట్టణాలకు వచ్చిన తరువాత వారి పరిస్థితి ఎంతదయనీయముగా వుంటున్నదంటే స్లమ్ ఏరియాస్ లో గుడిసెలు వేసుకొనిజీవనాన్ని గడుపుకొనవలసిన అవసరం ఏర్పడుతున్నది వీరంతా భారతీయ పౌరులే. సమాజములోని పౌరులే కనుక వీరి దయనీయస్థితి గురించి ఆలోచించ వలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. ప్రజా ప్రతినిధులుగా ఆలోచించివలసిన బాధ్యత మన అందరిపైన వుంది. రిక్షాలు త్రొక్కేవారిలో నూటికి 90 మంది హరిజనులు, గిరిజనులు, యితర బలహీనవర్గాలవారే. వారికి కులము ప్రాతిపదికమీద కొన్ని సౌకర్యాలను కల్పించారు వృత్తి ప్రాతిపదికమీద వీరంతా రిక్షాలు త్రొక్కేవారు కనుక వీరి పరిస్థితి అంచనా వేయాలి. వున్నవారు ఎవరూ రిక్షాలు త్రొక్కడానికి ముందుకు రారు. ఒకవిధంగా అది అగౌరవమైనది. వీరికి కూడ కొన్ని సౌకర్యాలను కల్పించాలి. రిక్షాలు త్రొక్కేవారిని ఓనర్స్‌గా చేయుడానికి నేను యింతకు ముందు చెప్పినట్లు రోజుకు 1, 2, రూపాయలు ఓనరుకు కట్టించే ఏర్పాటు చేసి వారిని రిక్షా ఓనర్సుగా చేసే ఏర్పాటు ప్రభుత్వం చేయడానికి చర్య తీసుకోవాలి. స్లమ్ ఏరియాలలో వుండే రిక్షా పుల్లర్స్‌కి ఇళ్ల స్థలాలివ్వాలి. సాధారణముగా ఎక్కువ బరువును తీసుకొని వెళ్లవలసి వుంటుంది. దానితో చాల అలసిపోయి వస్తారు. తొందరగా జబ్బులకు గురి అయ్యే ప్రమాదం వుంది. కూటికి వెళ్లక రక్త దానము చేసి డబ్బును సంపాదించే సందర్భం వుంది. వారికి ఇన్సూరెన్సు సౌకర్యాన్ని కలుగ చేయాలి. పెద్ద పెద్ద పట్టణాలలో చాలమంది రిక్షా కార్మికులు వున్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ ఈ తీర్మానమును బలపరుస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, మిత్రులు వీరారెడ్డిగారు పెట్టిన తీర్మానమును బలపరుస్తున్నారు. సహజముగా రిక్షావాడు అనేటప్పటికి బయట ప్రజలలో ఒకరకమైన పహ్యాభావం వుంటుంది. వారు సామాన్య ప్రయాణీకుల్ని ఏడ్పించుకు తింటారు, యిబ్బంది పెడతారనే మాట వుంది. అది వాస్తవమైన విషయం. ప్రయాణీకులను యిబ్బంది పెట్టకుండా చేయవలసిన అనసరం ఒక వైపున వుంది. ఆ రకమైన ఎడ్యుకేషన్‌ని రిక్షా కార్మికులకు యివ్వవలసిన అవసరం వుంది. వారి జీవన పరిస్థితి చూస్తే పశువులకన్నా అన్యాయంగా వుందని చెప్పవలసి వస్తుంది. వారు అనేక రకాల దోపిడీలకు గురి అవుతున్నారు అసలు ఈ వృత్తి లోనికి ఎవరు వస్తున్నారని చూస్తే కూడూ, గుడ్డా లేని వారు వస్తున్నారు. ఇటీవల దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పుడు అనేక మెట్ట ప్రాంతాల నుండి లంబాడీలు, హరిజనులు, రెడ్లు, కమ్మ అనే తేడా లేకుండా గ్రామాలలో పని

దొరికిన ఉద్యోగాలు లేని వారు పట్టణాలకు వచ్చి రిక్షా తొక్కు తున్నారు. ... క్కడి ... రిక్షాలు రెండు ... దోపిడి చేస్తున్నారు. ఒకటి, రిక్షా కిరాయిలు హెచ్చుగా పెట్టడం. అంతేగాక వారి అద్దె రిక్షాల్ని కూడా చేయించకపోవడం ... వది పాత రిక్షాలను కిరాయికి ఇవ్వడం. ఆ పాత రిక్షాలు మరీ దారుణంగా వున్నాయి. అందులో కూర్చుంటే దాని కన్నా నడిచి వెలితే హాయిగా ఉంటుంది. ఇటువంటి పాత వాటిని నశింప చేసి చాలి. రిక్షాల నడిపే వారికి వచ్చే జబ్బులకు మనుషులకు వచ్చే మందులు పని చేయవు. హాస్పిటల్ కు వెడితే రిక్షా నడిపే వాడని తెలియగానే అతన్ని పశువుల హాస్పిటల్ కు పంపిస్తారు పశువుల కిచ్చే మందులు ఇస్తారు. తొక్కేవాడికే రిక్షా అనే సూత్రాన్ని ప్రవేశ పెట్టి మధ్య దళారీల, యజమానుల బారి నుండి రక్షణ కలుగచేయవలసివుంది. అక్కడ కోఆపరేటివ్ సొసైటీలు పెట్టారు. బి, సి., ఎస్. సి ఫైనాన్స్ కార్పొరేషన్స్ ద్వారా 50 పర్సెంట్ సబ్సిడీ ఇచ్చి మిగిలింది బ్యాంకుల ద్వారా ఇప్పించారు. అటువంటివి కూడా నూటికి ఒకటి రెండు కేసులు మాత్రమే వున్నాయి. గవర్నమెంటు ప్రైవేటు యజమానుల నుండి రిక్షాను తీసుకొని వారికి వాయిదా పద్ధతి మీద నష్ట పరిహారం ఇచ్చి ఆ రిక్షాలను తొక్కేవారికి ఇచ్చి వారినే యజమానులుగా చేయాలి. మానవతా దృష్టితో ఆలోచించి వాటిని కూడా శ్రమతో లాగకుండా
12-40 p.m, ఆయిల్ తో నడిచే యంత్రాలను అమరుస్తే బాగుంటుంది. ఇటీవల విజయవాడ, ఇతర పట్టణాలల్లో అటువంటివి ప్రవేశపెట్టేటట్లు పత్రికలో చూశాము కాని ఇప్పుడవి వ్యాప్తి చెందినట్లు కన్పించడం లేదు. వాటికి యంత్రాలు ఏర్పాట్లు చేయించే విషయం కూడా ఆలోచించాలి. చాలామంది రిక్షావారు చెప్పింది ఏమిటంటే వరుసగా ఆరు సంవత్సరాలు రిక్షా నడిపితే తరువాత అతను సంసార జీవితానికి పనికిరాడు, నపుంసకుడు అవుతాడని. అంతేగాక వారు పోలీసుల దౌర్జన్యాన్ని ఎదుర్కోలేకపోతున్నారు, నిత్యం మామూలు ఇచ్చుకోవలసిందే. రిక్షా స్టాండులు లేకపోవడంవల్ల వారు ఎక్కడ ఆపినా పోలీసులు పట్టుకొని వేధించడం జరుగుతున్నది. పోలీసులు నెలకు ఇన్ని కేసులు పట్టుకోవాలని వుండటంవల్ల కేసులు దొరకకపోతే వీరిని పట్టుకొని కేసులు పెట్టి శిక్షలు పడేట్లు కూడా చేస్తున్నారు. ఇక రిక్షా తొక్కేవారి ప్రదేశం చూస్తే చాలా అధ్వాన్న పరిస్థితులలో వుంటున్నారు. పందులు కూడా వుండటానికి వీలు లేని ప్రదేశాలలో వుంటున్నారు. వారికి ఇండ్లు దొరకవు, ప్రైవేటు స్థలాలలోనో, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని వుంటున్నారు. హైదారాబాదు పట్టణంలో కొందరు మధ్య దళారులు మీకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని వారి నుండి డబ్బు వసూలు చేయడం జరుగుతున్నది, వారికి ఇండ్ల స్థలాలు దొరకడం లేదు, డబ్బు కూడా నష్టపోతున్నారు. కనుక సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీరికి ఇండ్ల వసతి, వైద్య వసతి, విద్యావసతి

ఇన్‌స్యూరెన్స్ స్కీములు ఏర్పాటు చేసి వారి జీవితాలను మెరుగు పరచాలని మనవిచేస్తూ వీరారెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆశిస్తు సెలవు తీసుకుంటున్నాను.

श्री शिव लाल (कारवान) .—अध्यक्ष महोदय । रिक्षा वालो के सम्बन्ध मे प्रस्ताव रखा गया है मै कुछ बाते आपके द्वारा सरकार के सामने रखना चाहता हू । कई सदस्यो ने अपने-अपने विचार रखे । आज के युग मे रिक्षा वाले जो कठिन काम करते ह वह,, सराहनीय है । वे पसीना बहाकर हम सब की सहायता करते हैं । किन्तु हम उनकी सुविधा पहुंचाने के लिए कुछ भी नही करते । मै कहूगा कि हरिजनो गिरिजनो और ब्याकवर्ड क्लासेस के लिए जो सुविधाऐ दी जा रही हैं वे रिक्षावालो को भी दी जानी चाहिए । उनके लिए जिस प्रकार से काम होना चाहिए नही हो रहा हे । आर रिक्षावालो की कठिनाइयां बढती जा रही है । जिस तरह हरिजनों गिरिजनो ब्याकवर्ड क्लासेस और वीकर सेकशन को मकानो के लिए जमीनात दी जा रही है उनके साथ रिक्षावालो को भी शरीक करके. उनको भी जमीनात दी जानी चाहिए और उनकी कालोनिया बनाने का प्रबन्ध करना चाहिए । उन की रिक्षाओ को ठीक रखने के लिए एक वर्कशाप कायम करना चाहिए आर जैसे दूसरे सदस्यो ने भी कहा उनको मेडीकल एड की भी सहूलत मिलनी चाहिए । वे लोग फुटपाथ पर सोते है क्योकि उनके रहने के लिए मकानात नही है । इस लिए उनके रहने के लिए जीवन बिताने के लिए उनको जमीनात दी जानी चाहिए । जिस प्रकार पच्चीस पाइट प्रोग्राम में हरिजनो आदि के लिए सुविधाए रखी गई है उसमे रिक्षा चलाने वालो का है । उसी प्रकार रिक्षा चलाने वालो के लिए भी एक संस्था बनानी चाहिए । जो रिक्षा-वालों की सहायता और उन्नति के लिए काम कर सके ।मदरास और कर्नाटक मे रिक्षाओ के सामान पर सेल्स टेक्स माफ है उसी तरह यहा भी माफी देनी चाहिए । मै यह भी कहूगा कि जिस प्रकार शेडूल्ड कास्ट्स शेडूल्ड ट्राइब्स और ब्याकवर्ड क्लासेस की भलाई के लिऐ कार्पोरेशस बनाऐ गऐ है । उसी तरह रिक्षावालो की भलाई और उन्नति के लिए कार्पोरेशन बनाना चाहिए ।

एक और बात है यह कहूगा कि रिक्षावालों पर पोलिस की जानिब से जुल्म होते हे । एक कहावत है कि "गरीब की जोरू सब की भाबी" । उसी तरह पोलिस के सब जुल्म रिक्षावालो पर ही होते है । उन्हे तरह-तरह के केसेस बनाकर बुक किया जाता है । जिस से न केवल वे परेशानी मे पडते है बल्कि उनकी रोजाना की रोजी भी मुतास्सिर होती है । इसपर विचार होना चाहिए । जिस भावना से यह प्रस्ताव यहा लाया गया है मैं उसका समर्थन करता हू और यह कहूगा कि रिक्षावालों की समस्याओं पर सहानुभूति से विचार किया जाना चाहिए ।

శ్రీ పి.బి. తిరుమలయ్య (వికారాబాదు):—అధ్యక్షా, వీరారెడ్డిగారు ప్రవేశ పెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తూ యిప్పుడు చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇది చాలా ముఖ్యమైనటువంటిది. హౌస్ ముందు ఏకగ్రీవంగా తీర్మానం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రిక్షా త్రొక్కే వాడికి రిక్షా ఇవ్వాలనేది ప్రభుత్వం ఒకసారి తీసింది గాని సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు నుండి కొన్ని మాత్రమే యిప్పించారు. మొత్తం రాష్ట్రంలో వున్న రిక్షా పుల్లర్స్‌కు సొసైటీల ద్వారా యిప్పించడానికి ప్రభుత్వం గమనించాలని మనవి చేస్తున్నాను ఎందు కంటే 20 సూత్రాల పథకములో మన ప్రియతమ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీగారి నాయకత్వములో ఆ తీర్మానం వుంది గాబట్టి దానిని వెంటనే అమలు 12-50 p.m.

జరిపితే బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వారికి ఒక షెడ్ కట్టించి పొద్దుగుంకినంక అక్కడికి వెళ్లి ఒకటి రెండు రూపాయలు కట్టి మరు నాడు తీసుకుపోవడానికి వీలుండేట్లు చేయాలని మనవి చేస్తున్నాను. వారుచేసేది చాలా ఇబ్బందికరమైనవంటి పని. తమకు తెలుసు. బండి కట్టి ఎడ్లను కొడితే ఎంత నష్టం వస్తుందో వారు కూడ ఆ విధంగా నష్టపోతారు. అందరికి తెలిసిన విషయమే. ఎందుకంటే వారు రోడ్ల మీద పడుకొని వుంటారు వారికి యిండ్లు లేవు. రిక్షాల్లోనే పడుకొని వుంటారు. ప్రభుత్వం ఇప్పటికైనా వారి యిండ్ల కొరకు జాగాలు అయిదారు గజాలు తుకడలు అయినా యిప్పిస్తే వారు జీవించ డానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు ఫ్యాక్టరీలకు యిస్తున్నది అవి మంచిగా జరగక పోయినప్పటికి. వీరు చిన్నవారు, హరిజనులు, గిరిజనులు వెనుకబడిన వారు వుంటారు, వారికి ఆ అవకాశం కల్పించాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి:—అధ్యక్షా, వీరారెడ్డిగారు ప్రవేశపెట్టినటువంటి అమూల్యమైనటువంటి తీర్మానాన్ని నేను ఆమోదించుచున్నాను. రిక్షావారు అంటే మన తోటి మానవులు. నిజంగా గౌరవ సభ్యులు రిక్షాలు లాగేవారి గురించి చక్కటి సందేశాలు యిచ్చారు. రిక్షావాడు యీ రోజున తన రక్తాన్ని ఒక పేషంటుకు యిచ్చి ప్రాణాలను కాపాడుతున్నాడంటే వాడు అమూల్యమైన ప్రాణ రక్షణ కల్పిస్తున్నాడు. అది చేయాలంటే చాలా మంది వెనుకాడుతారు. వాడు ఎందుకు రక్తం ఇస్తున్నాడంటే తన జీవితాన్ని పోషించుకోలేక తన భార్య బిడ్డలను పోషించుకోడానికి కొంత ఆదాయం వస్తుందని యిస్తున్నాడు. ఉదయం నుండి సాయంత్రం వరకు రిక్షా తొక్కి ఏ బడ్డీ దగ్గరనో వేడినీళ్లు త్రాగి రెండు మూడు రూపాయలు బాడుగ యిచ్చి ఆఖరుకు వచ్చి టి.బి.కి గురి అయ్యే పరిస్థితుల్లో వున్నాడు. టి.బి. వస్తే హాస్పిటల్‌లో అడ్మిట్ చేస్తే రిక్షావాడు అని నీచంగా చూస్తారు. డబ్బు యివ్వమంటారు. డబ్బు ఎక్కడి నుండి యిస్తాడు. రిక్షా తోలి భార్యాబిడ్డలను చూచుకోవడమే కష్టం. ఎక్కడో చెరువుల క్రింద మురికి వున్న చోట మలవిసర్జన జరిపే చోట యిండ్లు కట్టుకొని మురికి కొంపల్లో వుండవలసిన దుస్థితి ఏర్పడింది అందుకని కులపార్టీపదిక లేకుండా రిక్షా తొక్కే వారికి ఇండ్లు, మరి ఆసుపత్రి సౌకర్యాలకొరకు ప్రభుత్వం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి చేయాలి. ఇందాక సభ్యులు చెప్పినట్లు ప్రాణం పోయిన సందర్భాలలో వేయి రూపాయలు యివ్వడానికి తగిన బిల్లు తీసుకురావడం అవసరం అని చెబుతూ యీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—అధ్యక్షా, వీరారెడ్డిగారు ప్రవేశ పెట్టినటువంటి యీ అనధికార తీర్మానాన్ని యిటు ప్రభుత్వపక్ష సభ్యులు ఏకగ్రీ వంగా బలపరుస్తున్నందుకు ప్రత్యేకత వుంది గాబట్టి ప్రత్యేకించి దీని గురించి చెప్పవలసిన అవసరం లేదు. నా కంటే ముందు మాట్లాడిన మిత్రులు చాలా

విషయాలు తుణ్ణంగా చెప్పారు గాబట్టి ప్రత్యేకంగా కొత్త పాయింట్సు ఏమీ లేవు అని చెబుతున్నాను. అయితే ఒక విషయం మాత్రం మనవి చేయాలి. ఈ సమాజంలో సగటు మానవుడికంటె నికృష్టపు కనిష్ట మానవుడు ఎవరు అనుకొంటే వచ్చే సమాధానం రిక్షావాడు ఈ రిక్షావాడు దానిని వృత్తిగా చేపట్టడం లేదు. దానిని ఒక వృత్తిగా చేసుకుందామని రిక్షా కార్మికుడుగా మారడం లేదు. బ్రతకడానికి చివరి ప్రయత్నముగా—అవినీతికి పాల్పడి దొంగగా తయారు గాకుండా నీతిగా బ్రతకడానికి చివరి ప్రయత్నం చేసే వాడు రిక్షావాడుగా మారిపోతున్నాడు. ఈ చివరి ప్రయత్నంగా మారే రిక్షావాడి దయనీయ పరిస్థితిని గురించి భిన్నాభిప్రాయంకాని, బేధాభిప్రాయం కాని లేదు. భారతదేశంలోనే కాదు, ప్రపంచ వ్యాపితంగానే ఈ ఉద్యమం, ఈ చరిత్ర రావాలనిచెప్పి ఒక మహాకవి ఎప్పుడో చెప్పాడు.

చైనాలో రిక్షావాలా,

ఐర్లెండులో గని పని మనిషి,

ఇండియాలో కళాసాలి - వీరందరూ చారిత్రక యదార్థ సత్యం చాటిస్తారు ఒక గొంతుకతో అని ఏనాడో ఆ మహాకవి చెప్పిన మాటలతో ఉన్న సారాంశాన్ని ఈ రోజున ఈ తీర్మానంగా ప్రవేశపెట్టిన శ్రీ వీరారెడ్డిని నేను అభినందిస్తున్నాను. ప్రపంచ వ్యాపితంగా ఈ చారిత్రక యదార్థాన్ని చాటే పరిస్థితి వచ్చింది. భారతదేశంలో కూడా వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముఖ్యంగా శ్రీమతి ఇందిరాగాంధి సామ్యవాదాన్ని అమలు చేయడానికి బ్యాంకులను జాతీయం చేసిన తరువాత ఈ రిక్షా పుల్లర్సుకు రిక్షాలు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. పద్ధతి అయితే మంచిదే కాని ఆచరణలో సక్రమ గా అమలుజరగడం లేదని మనవి చేస్తున్నాను. శ్రీ వీరారెడ్డిగారి భాషలో దున్నేవాడిదే భూమి అన్నట్లు త్రొక్కే వాడిదే రిక్షా అనే నినాదం ఇందులో అంతర్లీనం అయినట్లు నేను అభిప్రాయ పడుతున్నాను. త్రొక్కే వాడికే రిక్షా అన్నప్పుడు మాన్ డ్రాన్ రిక్షా అనేది కాదు నా అభిప్రాయం మనిషిని పశువుగా మార్చి నూరేళ్ల జీవితాన్ని 8 రోజుల ముచ్చటగా మార్చి నికృష్టమైన స్థితికి వాడిని దిగజార్చి భయంకరమైన దీర్ఘ రోగాలకు ఆహుతిచేసి చివరకు నెత్తురు మడుగులో వాలిపోయే దురదృష్టకరమైన జీవితాన్ని గడిపి రిక్షావాడికి తొక్కేహక్కు కల్పించేది మాన్ డ్రాన్ రిక్షామీద కాదు. ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లు మెకానికల్ రిక్షాలను తయారుచేసినప్పుడే తొక్కే వాడిదే రిక్షా అని చెపితే బాగుంటుంది. అయితే ఏ పని లేక చివరి ప్రయత్నంగా రిక్షా తొక్కడానికి వస్తున్నాడు. అది అతని వృత్తి కాదు, రిక్షా పుల్లర్సు కందరికి ఒకే ఒక తీర్మానంతో ఆవిధంగా చేయలేము. రిక్షాలను వారి పరం చేయడంతో వారి సమస్య తీరదు వారికి ఒక అసోషియేషను లేదు, వారిది ఒక తెగ కాదు. 10 రోజులు త్రొక్కి ఇంకొక పని దొరికితే వెళ్ళిపోయేవారు ఉన్నారు అనారోగ్యానికి గురై రిక్షాకి స్టికవ్ కానివారు ఉన్నారు. కాని మనం అనేక ఉపాధి కల్పనా కార్యక్రమాలతోబాటు రిక్షాపుల్లర్సును కూడా పర్మనెంటు వృత్తిగా స్థిరం చేయాలంటే ముందు రిక్షాను మెకనైజు చేయాలి. ఇప్పుడు ఆ ప్రయత్నం

జరుగుతున్నది. ఈమధ్య ర్యాలి కంపెనీవారు రిక్షాలకు అమర్చే ఇంజను తయారు చేసారు అవి అక్కడక్కడ ఉన్నాయి కాని విస్తృతంగా కనిపించడం లేదు వీటికి గిట్టుబాటుగా ఉన్నదో లేదో చూడాలి. వీటికి పెట్రోలు పోసుకోవాలి. గిట్టుబాటు కాకపోతే ప్రభుత్వము దానిని తీసుకొని అవసరమైతే ఒక వర్కుషాప్‌ను ఏర్పాటుచేసి మాన్ డ్రాన్ రిక్షాలను అబాలిష్ చేయాలి. ప్రత్యేకంగా ఈ తీర్మానం యొక్క విలువ ఏమిటంటే మన రాష్ట్రానికి కార్మిక నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు ఈ కార్మికుల బాలూకు ఇబ్బందిని సానుభూతితో పరిశీలించే నాయకత్వం ఈ రోజున మన రాష్ట్రానికి ఉంది. కనుక ఈ తీర్మానం రావడంలో ఒక ప్రత్యేకత ఉందని మనవి చేస్తున్నాను, మాన్ డ్రాన్ రిక్షాల స్థానే మెకనైజ్డు రిక్షాలను తీసుకొనిరావాలి. గౌరవసభ్యులు కొంతమంది ఇంతకుముందు ఇన్‌స్యూరెన్సు, మెడికల్ ఫెసిలిటీసు గురించి కూడా చెప్పారు. ఆ సౌకర్యాలు కూడా వారికి కల్పించాలి. వారు ఈ వృత్తిని చేపట్టాలంటే, వారు అనారోగ్యానికి గురి కాకుండా ఉండాలంటే ఆటోరిక్షాలలాగ కాని టాక్సీలాగ కాని ఇంజన్లను అమర్చే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా చేసి ఇదికూడా ఉపాధికల్పనా కార్యక్రమంగా చేబట్టి నిరుద్యోగాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం ముందుకు రావాలని మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1-00 p.m. శ్రీ డి. చినమల్లయ్య:—అధ్యక్షా, శ్రీ వీరారెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. అధికారపక్షం నుంచి ఈ తీర్మానం రావడమనేది చాలా సంతోషం. ఒక విధంగా మానవుణ్ణి మానవుడు దోపిడి చేసే విధానానికి త్రిలోదకాలు ఇచ్చే తీర్మానాన్ని తీసుకొని రావడం చాలా ముదావహం. ఏమీ లేనటువంటివారు ఎవరంటే వ్యవసాయ కార్మికుడు లేకపోతే రిక్షా కార్మికుడు. వారికి రెక్కలు, బొక్కలు, చీము, నెత్తురు తప్ప ఇంకొకటి లేదు. ఈనాడు వారిని తోటి మానవుడు దోచుకునే పరిస్థితి కనిపిస్తున్నది. దానిని అరికట్టవలసిన అవసరమెంతో ఉందని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రజలను ఆకర్షించుకొనే విధానంగా ఉండకూడదని, దానిని ఇంప్లిమెంటు చేసేటట్లు చూడాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

సాంస్కృతిక శాఖామాత్యులు (శ్రీ భాట్టం శ్రీరామమూర్తి):—అధ్యక్షా, చాలా మంది గౌరవసభ్యులు ప్రసంగాలు చేసిన తరువాత ఎంతో మంది ఎంతో సానుభూతి రిక్షా కార్మికుల ఎడల ప్రకటించిన విషయం స్పష్టం అవుతున్నది. ఇందులో భేదాభిప్రాయానికి తావులేదు. ఎక్కడ చూసినా ఏకత్వం కనిపిస్తున్నది. గౌరవసభ్యులు ఎన్నో విలువైన సలహాలు ఇచ్చినందుకు వారికి హృదయపూర్వక అభివందనములు తెలియజేస్తున్నాను. ఈనాడు అన్నింటికన్నా హీనమైనవి దరిద్రం, పేదరికం. ఇటువంటి మనిషిని తిరిగి పునరుద్ధరించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టవలసి ఉంది. ఈనాడు శాసనసభలో తెచ్చిన ఈ తీర్మానానికి

ఎంతో ప్రాధాన్యత ఉందని గౌరవసభ్యులు చాలా మంది చెప్పారు. దారిలేక దీనావస్థలో గ్రామాలువదిలి పట్టణాలు చేరి కార్మికులు బ్రతుకు గడుపుతూ ఉన్నప్పుడు ఆ కార్మికులను చేరి ప్రత్యేకంగా సహాయం అందజేయడానికి కావలసిన వెల్ఫేరు మెజర్సు ఆలోచించి అమలుచేయాలని గౌరవసభ్యులు చెప్పారు. ప్రభుత్వం చాలాకాలం సంకల్పం కూడా ఇదే. ఈ సందర్భంలో ఇదివరకు కొన్ని ప్రయత్నాలు చేయడం జరిగింది. కొంత పని కూడ ప్రారంభించడం జరిగి రిక్షాలు ఇవ్వడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. దోపిడికి గురి కాకుండా వీరిని కాపాడాలి. రిక్షా ఓనర్సు అధికమైన బాడుగకు వీరికి ఇచ్చి వీరిని పీడిస్తున్నారని గౌరవసభ్యులు చెప్పారు. ఆ దోపిడి విధానం పోవలసిన అవసరం ఉంది. సొంతంగా తన కాళ్ళమీద తాను బ్రతికే అవకాశం కల్పించడానికి వారికి రిక్షాలను ఇచ్చి ఓనర్సుగా చేయాలని చెప్పడం ప్రధానమైన విషయం. అది సరైనది. ఈ సూత్రాన్ని ప్రభుత్వం అంగీకరిస్తున్నది. అది అమలు చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉంది. దానిని ఒక స్కీము పొందుపెట్టుకొని తొందరగానే చేయాలని ఒక ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. పోతే ఇందులో ఉన్న విషయం ఒకటి. గతమునుంచి ఉన్న చరిత్ర తీసుకొని చూస్తే రిక్షాలకు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. రిక్షా త్రొక్కే వాడికి లైసెన్సులు ఇవ్వడం జరిగింది. క్రమంగా కొన్ని సంవత్సరాలు గడిచాయి. తరువాత కొనేవానికి లైసెన్సు లేదు త్రొక్కేవానికి లైసెన్సు లేదు. దానిమూలంగా ఇప్పుడు వాటి మీద ఏ విధమైన పర్యవేక్షణ లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. అందునుంచి ఇప్పుడు మనం ఒక అడుగు ముందుకు వేయాలి అనుకున్నా కూడా ఒక సమగ్రమైన పరిస్థితికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ హాక్నీ కేరేజస్ యాక్టు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కన్వేయన్సు యాక్టు అని రెండు చట్టాలు ఉన్నాయి. వాటిని రెంటినీ కలిపి సమన్వయంచేస్తూ ఒక చట్టాన్ని తీసుకువస్తే త్రొక్కే ప్రతివాడికి లైసెన్సు వచ్చేటట్లు త్రొక్కని వాడికి లైసెన్సు రానట్లు ఒక చట్టాని ప్రవేశ పెట్టాలని ప్రభుత్వ సంకల్పం. త్వరలో అది తీసుకురావడం జరుగుతుంది. చర్చలలో పాల్గొన్న సభ్యులు ఆశించిన ఆ లక్ష్యము సాధించడానికి ఈ చట్టాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఇది వెల్ఫేరు మెజర్సు గురించి సూచించారు. ఇన్సూరెన్సు కావాలి అన్నారు, అది ఎప్పటికప్పుడు దెబ్బ తింటే, త్రొక్కలేని పరిస్థితి ఉంటే ఆ ఇబ్బంది లేకుండా దానికి ఒక ఇన్సూరెన్సు పాలసీ ఉండేట్లు అది ఇందులో ఒక భాగముగా ఉండే పద్ధతిలో ఈ లెజిస్లేషన్ ఉంటే బాగుంటుంది అనే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. అవేకాకుండా వారికి మరికొన్ని సౌకర్యాలు చేయాలి. అవస్థలకొద్ది అనుకోండి, వారికి ఉన్న కష్టాలవల్ల అనుకోండి చిన్న పిల్లలు రిక్షాలు త్రొక్కడం అట్లాగే వయస్సు మళ్లినవారు రిక్షా త్రొక్కడం జరుగుతూ ఉంటుంది. అది బాగుండదు. అట్లా జరగకుండా చూసేందుకు అంత వయసు పరిమితికూడా నిర్ణయంచేసి పూర్తిగా ఆపలేక పోయినా ఆ విషయంలో పోలీసు హెరాస్‌మెంటు చేయకుండా ఉండేట్లు కొంతవరకైనా చేస్తే బాగుంటుంది. రిక్షా త్రొక్కే అతని ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రకమైన ప్రయత్నం చేస్తే బాగుంటుంది అనే

ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉంది. త్రొక్కే మనిషి ఆరోగ్యము కాపాడేందుకు ఫ్రీ మెడికల్ ఎయిడ్ ఎందుకు ఇవ్వడు అన్నారు. ఈ రిక్షా కార్మికుడి గోడు ఎవరూ వినిపించకోరు అని వారి అగచాట్లు గురించి చాలామంది సభ్యులు చెప్పారు నిజమే. రిక్షా పాడు అయినప్పుడు పెట్టుకోడానికి ఏదో ఒక షెడ్ దగ్గర వారందరు చేరేటట్లు వారికి తక్కువధరకు ఆహారం అందచేసేట్లు అటువంటి కొన్ని సౌకర్యాలు కొన్ని సదుపాయాలు వారికి కలగచేయాలని ఉంది. రిక్షాత్రొక్కే ప్రతివాడికి రిక్షా ఇవ్వాలి. అయితే ఆరకంగా చేయడానికి కొంత డబ్బు కావాలి. షెడ్యూల్డ్ కాస్టు ఫైనాన్సు కార్పొరేషనునుండి కొంత బాక్ వర్డు కాస్టు ఫైనాన్సు కార్పొరేషను నుండి కొంత డబ్బు పంపిణీ చేయడం జరుగుతోంది అయితే ఇట్లా అప్పుడప్పుడు చేస్తున్నవి కాదు అనపాదడపా చేస్తున్నటువంటివి కాదు. దీనికి ఒక పథకము వేసుకొని మొత్తము మీద రిక్షా త్రొక్కేవాడు రిక్షా స్వంతదారుడు కావాలి అని సభ్యులు వ్యక్తపరిచిన ఆ స్పిరిట్ తో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఆ లక్ష్యము సాధించే వరకు నిద్రపోనిపద్ధతిలో ప్రభుత్వం ముందుకు పోవడం ధర్మం. ఎంత కాలం లోపల ఏ రూపంలో ఇది చేయడానికి సాధ్యమవుతుందో ఆ వివరాలు వర్కవుట్ చేసుకొని చేయడానికి అవకాశం ఉంటుంది ఇది కొన్ని ముఖ్యమైన నగరాలలో హైదరాబాదులో, విజయవాడలో, వరంగల్లులో గుంటూరులో ఇట్లా కొన్ని కొన్ని నగరాలలో అయినా సరే అమలుచేస్తే ఎలాగ ఉంటుంది? అధికారులతో ఆలోచన చేయవలసి ఉంటుంది. ఈ రిక్షాలను మెకనైజు చేయవలసిన అవసరము ఉందని, ఆ విధంగా వారి ఆరోగ్యానికి కాపాడడానికి అవకాశం ఉంటుదని ఆ ప్రయత్నం ప్రభుత్వం ఇదివరకు చేయడం కూడ జరిగింది. రాలీ కంపెనీనుంచి వారికి మెకనైజుడు రిక్షాలు సప్లయి చేయడం జరిగింది. అది సరుంగా పని చేయలేదు. అది వెనుకబడింది. ఇప్పుడు దానిని ఇంకో పద్ధతిలో చేయిస్తే బాగుంటుందేమో చూడాలి. ఎప్పుడూ ఆ పద్ధతిలోనే వెడదామంటే కుదరదు. ఇవి మెకనైజు చేయడానికి ఉన్న అవకాశాలు ఏమిటి, టెక్నాలజీ ఏమిటి వీటిని గురించి ఆలోచనచేసి వాటి వివరాలు కూడా సేకరించి ఈ మెకనైజు చేయడం కూడా కలుపుకొని ఈ రెండు విషయాలు జోడించుకొని ప్రభుత్వం ముందుకు వెడుతుంది. ఇక కేవలం పెట్టుబడిదారులే దోపిడీదారులే కాదు ఈ రిక్షావారిని దోపిడీ చేస్తున్నారు, అన్నట్లుగా అంత పెద్ద పద ప్రయోగను నేను చేయడానికి సిద్ధముగా లేదు. అటువంటి వారు ఉండవచ్చు. కాని చిన్న చిన్న పట్టణాలలో ముక్కుకి చెవుకి ఉన్నది అమ్ముకొని ఒక రిక్షాకొని దానిని రోజుకి 2,3,4 రూపాయలకు బాడుగకు ఇచ్చుకొని ఆ ఆదాయంమీద బ్రతుకుతున్న సామాన్యులు, మధ్యతరగతి కుటుంబీకులు ఇట్లా రిక్షాలు పెట్టుకున్నవారు కూడా ఉన్నారు. అందుచేత ఇవి అన్నీదృష్టిలో పెట్టుకొని ఒక నిర్ణయం తీసుకొని ఇక్కడ సభ్యులు ఎటువంటి అభిప్రాయాలని వెలిబుచ్చారో అటువంటి పద్ధతిలోనే అందరికి సుముఖంగాఉండే పద్ధతిలో అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో

ప్రభుత్వం దీనిని చేస్తుందని గౌరవ సభ్యులు సూచించినటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది కాబట్టి వారు దీనిని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వీరారెడ్డి:— ఉపసంహరించుకుంటున్నాను.

Chairman ;–The question is that leave be granted to withdraw the following resolution :

This House recommends to the Government to pass a Legislation making it mandatory that rickshaws be plied only by the owners and that all rickshaw-pullers be made owners of the rickshaws.

The motion was carried and the resolution was withdrawn.

Re : (2) Remunerative Prices for the Agricultural Produce of the Peasents.

Sri Ch. Rajeshwar Rao :—Sir, I beg to move that :

This House recommends to the Government for remunerative prices for the agricultural produce of the peasants.

Chairman :—Motion moved.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా. ఈ తీర్మానం ప్రతిపాదిస్తూ సభాముఖంగా రాష్ట్రప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి ద్వారా కొన్ని ముఖ్యమైన విషయాలు మనవి చేయదలచుకున్నాను. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కావాలనే సమస్య ఈమధ్యన-గత ఒక సంవత్సరం నుంచీ, ప్రధానంగా 6 మాసాల నుంచీ యావత్ భారతదేశం యొక్క ప్రగతిశీల ఉద్యమాలను. దేశభక్తులను ఆకర్షించి ఒక మహోద్యమంగా జరుగుతున్న విషయం ప్రత్యేకంగా చెప్పవలసినఅవసరం లేదు నిద్రాణమై ఉన్న రైతాంగం తమ ఆర్థిక దౌర్బల్యాన్ని, దుస్థితిని పరిష్కరించుకోవాలని ఆరాటపడుతున్నది. అనేక బాధలను అనుభవిస్తూ ఆందోళనచెందుతున్న రైతాంగం నిద్రాణం నుంచి మేల్కొని సమైక్యంగా తమ సమస్యలపట్ల చేస్తున్న ఉద్యమంవల్ల ఈనాడు యావత్ భారత దేశం యొక్క దృష్టి ఈ సమస్యపైకి వచ్చింది. ఈ సమస్య పలువురిని కలవ పరిచింది. ముఖ్యంగా ఈ దేశంలో వ్యవసాయోత్పత్తులను ముడిసరుకులుగా చేసుకొని కోట్ల రూపాయలు గడించే బడాపెట్టుబడిదారులు, వాణిజ్యవేత్తలు కదలిపోయారు. రైతాంగం తమ సమస్య ఇది అని స్పష్టంగా ప్రకటించడంవల్ల వారు తమ దోపిడి అవకాశాలు పోతాయేమోనన్న భయంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై తమకుగల పట్టును ఉపయోగించి, ఈ రైతాంగ ఉద్యమాలను నీరు కార్చడానికి ప్రయత్నం చేశారు. ఈ రాష్ట్రంలోనే కాకుండా మొత్తం దేశంలో ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక మహారాష్ట్ర ఇతర ఉత్తరాది రాష్ట్రాలలో చాలా స్పష్టమైన నినాదాలతో రైతాంగ పోరాటం ముందుకు వెళ్లేసరికి కేంద్ర 1-20 p.m.

ప్రభుత్వం కొన్ని మౌలిక సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రకటించడం ఈ పోరాటానికి పెద్ద విజయం ఈ పోరాటంలో ఆంధ్రదేశంలోనే కాకుండా మొత్తం భారతదేశంలో వందలు, వేల సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఊరేగింపులలో కూడా అత్యధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈరైతాంగ పోరాటంలో అశువులు బాసిన రైతు యోధులకు జోహార్లు అర్పిస్తున్నాను. వందలు వేలాది రైతు ఉద్యమ వీరులకు ప్రత్యేకంగా సానుభూతి, సహకారం ప్రకటిస్తున్నాను. ఇది దేశంలో కనీవిని ఎరుగని విధంగా జరిగిన గొప్ప ఉద్యమం. రైతాంగం మేలుకొవడం అంటే యావత్ భారతదేశమే మేలుకోవడం అని చెప్పాలి. భారతదేశంలో ఉండే రైతాంగం అంటే 80 శాతం జనాభా ఈనాడు గ్రామాలలో ఉంటున్నారు వ్యవసాయం చేసేవారు సన్నకారు, చిన్నకారు చేతివృత్తులవారు వ్యవసాయ పరిశ్రమ చుట్టూరా తిరుగుతూ గ్రామీణ వ్యవస్థలో ఉంటున్నారు. వీరి అందరి సమస్య వ్యవసాయ సమస్య ఈ సమస్యకు ఎన్నడూ లేనటువంటి ప్రాధాన్యత ఈ నాడు వచ్చింది. తమ ఐక్యత ద్వారా ఆ ప్రాధాన్యతను వారు ఈనాడు తీసుకువచ్చారు. సంతోషంతో ఈ పోరాటాన్ని ఇంక ముందుకు తీసుకువెళ్లే తరుణం వచ్చింది. గ్రామసీమలలోని వ్యవసాయ సమస్య యొక్క ప్రాధాన్యను గురించి మాట్లాడటం అంటే వ్యవసాయము, ని అనుబంధ పనుల మీద గ్రామాలలో జీవిస్తున్న కోట్లాది బడుగు ప్రజల జీవన సమస్యను గురించి మాట్లాడటం అన్నమాట. ప్రణాళికా సంఘంవారు చెప్పారు—దేశంలో 48 శాతం మంది జనం దారిద్ర్యరేఖకు క్రింద ఉన్నారు అని. అంటే రు 61 నెలసరి ఆదాయం కంటే తక్కువ ఉన్నవారు. ఈ 48 శాతం జనాభా గ్రామసీమలలో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు, సన్నకారు, చిన్నకారు రైతులు. ఈ 48 శాతం జనం ఎలా ఉన్నారో చూస్తే వ్యవసాయ రంగానికి గిట్టుబాటు ధర రావలసిన అవసరం తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 30కోట్ల జనాన్ని పైకి తీసుకు వచ్చే ఉద్దేశం ఉండి, అనేక ప్రణాళికలు, అనేక కార్యక్రమాలు వేయవచ్చు కాని అన్నిటికంటె ప్రధానమైనది ఈ గిట్టుబాటు ధర యిచ్చే విషయం. గిట్టుబాటు ధర ఇస్తే తప్పనిసరిగా కోట్లాది వ్యవసాయదారులు తమంతట తామే స్వావలంబన పద్ధతిలో ఎంత చిన్న వ్యవసాయమైనా జీవితం గడుపుకునే అవకాశం ఉంటుంది ప్రభుత్వం వారిని ఈ విషయం గమనించ వలసిందిగా కోరుతున్నాను. వ్యవసాయ మంత్రిగారిని ముఖ్యంగా గమనించమని కోరుతున్నాను. ఎంతో ముఖ్యమైన ఈ చర్చ జరుగుతున్నప్పుడు వ్యవసాయ మంత్రిగారు తమ కాలాన్ని ఇటు కూడా ఇస్తే, ఈ చర్చలో పాల్గొంటే మేము చెప్పే సలహాలు వింటే, వారు న్యాయం చేసినట్లు అవుతుంది. ఈ చర్చ అందరిది, నా ఒక్కడిది కాదు. మొన్న ఢిల్లీలో జరిపిన కిసాన్ ర్యాలీ వారి ఇందిరా కాంగ్రెసు వారిదే. రైతుల సమస్యల గురించి వారూ బాధపడుతున్నారు. ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొన్న రైతులు కూడా తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతున్నారు. ఈ దారిద్ర్య రేఖకు క్రింద ఉన్నవారిని ఉద్ధరించడానికి, వారికి ఉపశమనం కలిగించడానికి, వారి జీవితాల్లో వ్యవస్థా పూర్వక మైన మార్పు తీసుకు రావడానికి, రైతులు పండించిన ఆహారోత్పత్తులకు గిట్టుబాటు ధర

ఇవ్వడం తప్ప మరో మార్గం లేదు. గిట్టుబాటు ధర అంటే అనేక అర్థాలతో, కొన్ని సందర్భాలలో అపార్థాలతో కూడి ఉంది. వ్యవసాయం కూడా ఒక పరిశ్రమగా భావించినపుడు-మానవ శ్రమతో, పశువుల శ్రమతో ప్రకృతిలో ఉండే నీళ్ళు, మట్టి, ఎండతో కలిపి అనేక వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార ధాన్యాలు వ్యాపార పంటలు ఉత్పత్తిచేసే పరిశ్రమను ఒక పరిశ్రమతో పోల్చుకొని పరిశ్రమకు ఉండవలసిన మౌలిక సదుపాయాలు, లాభాలు దీనికికూడా రావాలని ఆలోచించితే తప్ప గిట్టుబాటు ధర అనేది అర్థంకాదు. వ్యవసాయ ధరల సంఘంవారు నిర్ణయించే ధరలు సరైనవి కావు. వారు ఇచ్చేవి కనీస ధరలు మాత్రమే అంతకంటే తక్కువ ధర ఇస్తే ఆ రకాల ఉత్పత్తులు చేసే వ్యవసాయదారులు బ్రతుకలేరు అని, నష్టం అవుతుందని, వ్యవసాయ పరిశ్రమ దెబ్బతింటుందని మద్దతు ధరలు ప్రకటించి ఉన్నారు. కేంద్ర వ్యవసాయ ధరల సంఘం వారు ప్రకటించిన ధర కూడా ఆహార పంటలకు, వ్యాపార పంటలకు ఎంతో తక్కువగా ఉండి, అది కూడా కొనుగోలు చేసేవారు లేకుండా ఉండి, కేంద్రంగానీ రాష్ట్ర ప్రభుత్వంగానీ తమ కొనుగోలు యంత్రాంగం ద్వారా కొనుగోలు చేయక పోవడం వల్ల రైతులు ఎంతో బాధలు పడుతున్నారు. తత్ఫలితంగా అదను చూసుకొని పెద్ద వ్యాపారస్తులు, మధ్యవర్తులు రంగంలో ప్రవేశించి అత్యల్ప ధరలకు రైతుల నుంచి వారి ఉత్పత్తులను కొనుగోలు చేస్తారా వందలు వేలకోట్ల రూపాయల లాభాలు సంపాదించుకోవడం, ఇది వారికి ఆవిధంగా ఉపయోగ పడటం జరుగు తున్నదే తప్ప ఉత్పత్తి చేస్తున్న రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విధంగా ఒక మన రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారత దేశంలో జరుగుతున్నది. మద్దతు ధర గిట్టుబాటు ధర కాదు. అది నిర్ణయించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది గానీ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని చూసేది కేంద్ర ప్రభుత్వమే. రైతాంగం పండించు కొన్న పంటలకు సరైన ధర నిర్ణయించు కుంటే వారికి వ్యవసాయం గిట్టుబాటు కాదు కదా. పోనీ ఆ మద్దతు ధర అయినా ఇచ్చి కొను గోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటున్నదా అంటే తీసుకోవడం లేదు. గిట్టుబాటు ధర అనేది-వ్యవసాయ ఉత్పత్తిలో-రైతాంగం తాము చేసే కష్టమునకు తోడు వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు ఇస్తూ, వస్తువులను కొనుక్కొని, వాటిని రక్షించుకొని, వ్యవసాయానికి అవసరమైన ఇన్‌పుట్స్-ఎరువులు, ఆర్గానిక్ ఎరువులు, కెమికల్ ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుక్కోడానికి అవసరమైన పెట్టుబడి పెడతారు. ఆ రైతు ఎక్కడి నుంచి పెడుతున్నాడు ? వెనుకటి కాలములో వందల కొలది 1-30
వేలకొలదీ అంటే పెట్టేవారు కాని మరి సహకార బ్యాంకులు, లాండ్ డెవలప్‌మెంట్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు వచ్చాక అనేక విధాలుగా ఋణాలు తీసుకొని, వర్తకుల దగ్గర ఋణాలు తీసుకొని పెట్టుబడి పెడితే తప్ప-వందల వేల కోట్ల కొలది పెట్టుబడి రూపములో పెడితే తప్ప వ్యవసాయం సాధ్యం కావడం లేదు. ఇంత పెద్ద పెట్టుబడి పెట్టి ఈ దేశములో ముందుకు

పోయి రైతాంగము చాలా విపరీతమైన పరిణామాలకు గురికావడం జరుగుతోంది. పరిశ్రమలలో అయితే ఏ పద్ధతులలో పెట్టుబడి పెట్టినా తప్పనిసరిగా ఔట్‌పుట్ వస్తుంది, ఉత్పత్తి వస్తుంది. ఆ ఉత్పత్తిని ఉపయోగించుకొని అమ్ముకుంటే డబ్బు వస్తుంది. ధరలు తగ్గిపోయినా కొంత నష్టం వస్తుందే తప్ప పూర్తిగా దివాళా తీసే పరిస్థితి పూర్తిగా ం లేదు. కాని వ్యవసాయ పరిశ్రమ అలాటిది కాదు. వ్యవసాయ పరిశ్రమలో ప్రకృతి వైపరీత్యాలకు రైతాంగము ఎదుర్కోవలసి వస్తుంద ప్రతి సంవత్సరం—3, 4 సంవత్సరాలకు ఒక సైకిల్‌గా అతివృష్టి గాని, అనావృష్టి గాని రావడం మొత్తం పంట అంతా కొట్టుకు పోవడం, వ్యవసాయ భూములు నాశనం కావడం, వ్యవసాయ పరికరాలు లేకుండా పోవడం, వ్యవసాయ పశువులు చచ్చిపోవడం—ఇలాంటి ప్రమాదాలు రావడం వల్ల వ్యవసాయం పూర్తిగా దెబ్బ తింటుంది. కాబట్టి రైతాంగమునకు ప్రతి రెండు మూడు సంవత్సరాలలో ఈ ప్రమాదాలు వస్తున్నాయి. ఈ సైకిల్‌లో రైతు ఇరుక్కు పోతున్నాడు. రైతు నష్టపోయినా పెట్టుబడి అవసరం. మన వారు అడుగుతారు, ఎంత పెట్టుబడి పెట్టావు, ఎంత పంట పండింది, ఎంత లాభం వచ్చింది అని. ప్రతి అయిదు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు పూర్తిగా రైతు ఆర్థికంగా చితికి పోతున్నాడు, భూములు కూడా పాడై పోతున్నాయి. దాని నుంచి తట్టుకోడానికి నీవు గిట్టుబాటు ధర లేదు. ఈ దేశంలో గిట్టుబాటుధర లేదు. దీనిని ఒక భాగంగా చేర్చుకోవలసిన అవసరం ఉందనే విషయాన్ని మరచి పోకూడదు. రైతు తన యొక్క శ్రమకు భూమి రెంటు ఇవ్వడం లేదు. తన కుటుంబానికి, చేసిన కష్టానికి, కాస్త ఫలితం ఇవ్వండి. వ్యవసాయంచేసే వ్యవసాయదారుడు—5 ఎకరాలు మెట్టగాని రెండున్నర ఎకరాలు మాగానిగాని—ఏదో ఒక యూనిట్ తీసుకొని వ్యవసాయం చేసే రైతును ఇతర రంగాలలో ఉన్న వారితో పోలిస్తే—ఒక ఫ్యాక్టరిలో వర్కుతో గాని కార్మికునితో గాని, వారి జీవితాలతో గాని పోల్చి చూసుకున్నప్పుడు రైతు ఎంత లాభం సంపాదించుకోవాలి? ఆయన భార్యబిడ్డలను పోషించుకుంటూ, వారికి విద్యా సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు తాను ఏర్పాటు చేసుకొనే అవకాశం ఉండాలి, తాను వస్తువులను—కన్‌స్యూమర్ వస్తువులను కొనుక్కోవాలి, కేవలం భోజనం చేయడం మాత్రమే కాకుండా జీవితావసరాలైన గుడ్డలు కట్టు కుంటూ, నిత్యావసర వస్తువులు కొనుక్కుంటూ, సమస్యలను పరిష్కారము చేసుకొనే నాగరికతా పూర్వకమైన జీవితాన్ని గడుపుకోగలగాలి. ఆ స్థితి ఉండాలి అంటే ఎంత ఖర్చవుతుంది? ఆదాయం ఎంత వస్తుంది. అవి దృష్టిలో పెట్టుకొని—ప్రకృతి వైపరీత్యాల వల్ల కల్గిన నష్టాన్ని పూరించుకుంటూ తాను ఒక సామాన్య పౌరుడిగా, ఆదాయానికి సంబంధించి తాను పెట్టిన పెట్టుబడిలో వాటిని తీర్చుకోడానికి అవసరమైన లెక్కంతా చూచి ఎంత ఉంటే ఈ రైతు తన కనీస అవసరాలను తీర్చుకొనే దానికి ఎంత ఉండాలి అని ఆ పంటకు ధర నిర్ణయించ వలసిన అవధరం ఉంది. ఆ విధముగా శాస్త్రీయముగా నిర్ణయిస్తే అది తప్పకుండా గిట్టుబాటు ధర అవుతుంది. అలా శాస్త్రీయ నిర్ణయం చేయడం అనేది మన దేశములో జరగడం లేదు. ఈ పద్ధతిలో శాస్త్రీయంగా ధరలు నిర్ణయించండని

I

కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషన్‌కు ఇంకా ఆదేశాలు ఇవ్వలేదు.
ఇది వరకు కొన్ని చర్చల తరువాత కేంద్ర ప్రభుత్వము వారు చెప్పారు, ఇందిరా
గాంధీ చెప్పారు. మేము టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో ప్రకృతి వైపరీత్యాలను,
మార్కెటింగును దృష్టిలో పెట్టుకొని కొన్ని మార్పులను పెట్టామని చెప్పారు
కాని ఈ సమగ్రమైన దృక్పథము — గిట్టుబాటు ధరలు రైతు తన స్వయం
పోషకత్వముతో, తన స్వంత కాళ్లపై జీవితాన్ని గడుపుకోగలిగే శక్తి
సామర్థ్యాలను ఇవ్వగలిగి, ఆర్థిక వనరులు అతనికి సమకూర్చే పద్ధతులలో గిట్టు
బాటు ధర నిర్ణయించి—ఒక కూలంకషమైన, సమగ్రమైన లోతుపాతులు
ఆలోచించినటువంటి దృక్పథము కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చరల్ ప్రైసెస్
కమీషనుకు ఇవ్వలేదు. అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషన్ వారు ఆ పద్ధతులలో
ధరలు నిర్ణయించడం లేదు. వారు ఏ మోతాదులో చేస్తున్నారు అంటే రైతుకు
మాత్రం ఉపయోగపడక పోవడం వల్ల రైతాంగము బాధ పడుతున్నారు. ఇది
ఒక్క మన రాష్ట్రములోనే కాదు, దేశ వ్యాప్తముగా రైతుకు గిట్టుబాటు ధర
ఇవ్వడం లేదు రైతు తన పంటకు ధర వస్తే అదృష్టమనుకొంటాడు, లేకపోతే
దురదృష్టమనుకొంటాడు. ప్రభుత్వ విధానాల వల్ల అతనికి సహాయం జరగడం
లేదు. దీని విషయములో ప్రభుత్వం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. ఈ 1-40 p.m.
నాడు కోట్లాది రైతాంగము విషమ పరిస్థితిలో ఉన్నారు. వ్యవసాయ పరిశ్రమ
వెనుకపడుతూ ఉంటే రైతాంగమువారు చేసిన అప్పులు ఎలా తీర్చుకోగలరు? ఈ
గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల వ్యవసాయదారుడు దెబ్బ తింటున్నాడు.
ఈ దేశములో ఎక్కడికి వెళ్ళినా ఏ వస్తువునైనా మంచి ధర
ఉంటే అమ్ముకుంటాడు లేకపోతే లేదు. కాని వ్యవసాయదారుడు అలా కాదు
తాను పండించిన ధాన్యాన్ని గాని, పంటను గాని బండి మీద వేసుకొని నెత్తిమీద
పెట్టుకొని మూడు నాలుగు మైళ్ల నుంచి పది మైళ్ల వరకు నడుచుకొని వచ్చి
అంగట్లో పట్టుకొని కూర్చుంటే కొనుగోలుదారు వచ్చి ఎంతకు ఇస్తావు, ఇస్తేనే
తీసుకుంటాను అంటే కొనుగోలు దారు అడిగిన ధరకే అమ్ముతున్నాడు. ఆయన
అడిగిన ధరకు ఇవ్వకపోతే మూడు నాలుగు రోజులు ఆ పంటను మార్కెటులో
కాచే పరిస్థితిలో లేదు రైతు. ఆ విధంగా నష్టపోతూ ఏదో ఒక ధరకు అమ్ము
కొనే ఇంటికి పోతున్నాడు కాని సరుకు వానకు తీసుకొని మాత్రం పోవడం లేదు.
ఇది సెల్లర్స్ మార్కెట్ కాదు బయ్యర్స్ మార్కెటు. బయ్యర్సు ఇచ్చిన
వాటికి డబ్బు తీసుకొని పోవాలి. ఇలా గిట్టుబాటు ధర లేకుండా వచ్చిన ధరకు
అమ్ముకోవలసి వస్తోంది. దీనిని పరిశీలిస్తే 'అనీక్వల్ టరమ్స్ ఆఫ్ ట్రేడ్'—
పారిశ్రామిక సరుకులకు వ్యవసాయ సరుకులకు నిర్ణయించిన ధరలను అమ్ముకునే
విధానాన్ని గవర్నన్ చేయకపోవడం వల్ల ఈ రెండింటికి అనీక్వల్‌గా ఉన్నాయి,
అసమానముగా ఉన్నాయి. పారిశ్రామిక సరుకులు అమ్ముకునే వారు ధర వస్తే
అమ్ముకుంటారు లేకపోతే లేదు. టెరమ్స్ ఆఫ్ ట్రేడ్ ఈక్వల్‌గా లేకపోవడం
వల్ల వ్యవసాయ పరిశ్రమ నష్టపడుతూ వుంది. అధ్యక్షా, మీకు తెలుసు ఆర్థిక
శాస్త్రవేత్తలు గత మూడు నాలుగు సంవత్సరాల, లెక్కలు తీసుకుంటే వ్యవ
సాయ పరిశ్రమ ఎంత నష్టపడింది అంటే—ఈ అనీక్వల్ టెరమ్స్ ఆఫ్ ట్రేడ్

బిట్వీన్ అగ్రికల్చరల్ ప్రోడక్ట్సు అండ్ ఇండస్ట్రియల్ ప్రొడక్ట్సు వల్ల వ్యవసాయ పరిశ్రమ కనీసం రు. 1500 కోట్లు నష్టపడుతూ ఉంది. అంటే ఈ దేశములో 30 కోట్ల రైతాంగానికి రావలసిన రు 1500 కోట్లను మధ్య దళారీలు కాజేస్తున్నారు అన్న మాట. పెట్టుబడిదారులు కాజేస్తున్నారు. వ్యవసాయ సరుకులను ముడిసరుకులుగా ఉపయోగించుకొని పరిశ్రమలను నడిపించుకొనే పారిశ్రామికవేత్తలు సంపాదించుకుంటూ ఉన్నారు. దాని మొత్తాదు ఎంత అంటే కనీసం రు. 1500 కోట్లు సంవత్సరానికి అని లెక్కకు వచ్చింది. ఈ విషయం మంత్రి గారు ఆలోచించాలి. ఈ మొత్తం కనీసం రు. 1400 కోట్లు రు 2000 కోట్ల మధ్య కన్నా తక్కువ మాత్రము కాదు. ఈ పరిస్థితిని మారిస్తే తప్ప ఈ దేశములోని సన్నకారు, చిన్నకారు రైతుల కొనుగోలు శక్తి పెరగదు. వారు పారిశ్రామిక సరుకులు కొనుక్కోలేరు. పుస్తకాలు కాని, మందులు కాని కొనుక్కోలేరు. కాబట్టి ఈ దేశములో పారిశ్రామికాభివృద్ధి కావాలంటే, నిజముగా ఇండస్ట్రియల్ రివల్యూషన్ యొక్క ఫలితం ఏమైనా ఈ దేశానికి దక్కాలంటే గ్రామసీమలలో ఉండే వారు తమకు కావలసిన వస్తువులు కొనుక్కునే శక్తి వారికి రావాలి. వారికి ఈ శక్తి ఇవ్వాలి. ఈ శక్తి భగవంతుడు ఇవ్వడు, ఆకాశము నుండి ఊడిపడదు. రైతు ఈ సంఘములో, ఈ సమాజములో మనము ఏర్పరిచిన ప్రమాణాల ఫలితంగానే గిట్టుబాటు ధర సంపాదించుకోలేక పోతున్నాడు. ఈ గిట్టుబాటు ధర రావాలంటే ప్రభుత్వము గారంటీ ఇచ్చి బాధ్యత తీసుకొంటే, పూచీ తీసుకుంటే ఈ దేశములో నిజమైన ఆర్థికాభివృద్ధి జరుగుతుంది, పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. వ్యవసాయాభివృద్ధి జరుగుతుంది కానిలేకపోతే మరో మార్గము లేదు. కాబట్టి ఈ అన్ ఈక్వల్ టర్మ్స్ ఆఫ్ ట్రేడ్ మూలంగా భారత దేశంలోని రైతాంగం 1500 కోట్ల రూపాయలు నష్టపోతూ వుంది. మనందరికి తెలుసు, ఈ మధ్య కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో రైతులు పెద్ద పోరాటం సాగించారు. 3, 4 మాసాల పోరాటం తరువాత వారితో చర్చించి కొన్ని రాయితీలు ఇవ్వడానికి అంగీకరించారు. ఇక్కడే కాకుండా మహారాష్ట్రలోనూ, కర్ణాటకలోనూ, తమిళనాడులోనూ, యావత్ భారత దేశంలోనూ రైతాంగ పోరాటాలు సాగాయి. అన్ని కోరికలలోకంటే ముఖ్యమైన కోరిక ఏమిటంటే గత నాలుగు సంవత్సరాలుగా అంటే 1977 మొదలుకొని 1981 మధ్యకాలంలో వరసగా ప్రకృతి వైపరీత్యాల మూలంగా వ్యవసాయం దెబ్బతినడంతో సన్నకారు, చిన్నకారు రైతాంగం సహకార బ్యాంకులు తదితర సంస్థల ద్వారా తీసుకున్న స్వల్పకాలిక, మధ్య కాలిక ఋణాలను తిరిగి చెల్లింపలేని పరిస్థితిలో వున్నారు కాబట్టి వాటిపై అపరాధపు వడ్డీగాని లేక మామూలు వడ్డీగాని మాఫీ చేయండి. ప్రిన్సిపల్ ఎమవుంట్‌ను కూడా మాఫీ చేయండి అని వారు కోరితే ప్రభుత్వం చేసింది ఏమిటి? ప్రభుత్వ లెక్కల ప్రకారమే చూసినట్లయితే ఆ బకాయీలు దాదాపు 70-80 కోట్ల మధ్య వుండవచ్చు మన ఆంధ్ర రాష్ట్రంలో అదే విధంగా కర్ణాటకలో 60-70 కోట్ల మధ్య, మహారాష్ట్రలో 70-80 కోట్ల మధ్య, తమిళనాడులో 50-60 కోట్ల మధ్యన వుండవచ్చు. మద్రాసులో గత పది సంవత్సరాలుగా ఎలక్ట్రిసిటీ బకాయి లేగాని, లేక కో ఆపరేటివ్ బకాయిలేగాని పేరుకొని ఉన్నాయి. గత

5 లేక 10 సంవత్సరాలుగా యావత్ భారత దేశంలో పేరుకుపోయిన బకాయీలు ఎంత అని లెక్క చూసుకొంటే అవి సుమారు 10 లేక 12 వందల కోట్లకంటే ఎక్కువ వుండవు. రైతాంగం గత 5, 10 సంవత్సరాలుగా బకాయీ పడింది. కేవలం 10 నుంచి 12 వందల కోట్లు అయితే వారు సమకూర్చేది కేవలం ఒక్క సంవత్సరంలో 1500 కోట్ల రూపాయలు—అంటే కేవలం ఒక్క సంవత్సరంలోనే వారినుండి సుమారు 1500 కోట్ల రూపాయలు ఈ పెట్టుబడి దారులు తీసుకొంటున్నారన్న మాట. ఇంత జరుగుతూ వుంటే ప్రభుత్వానికి పరిపాలన చేసే శక్తి లేకుండా పోతోంది అంత బలహీనంగా వుంది నేనేం చేయగలుగుతాను ఇది పారిశ్రామిక వేత్తలది, నా చేతిలో ఏమీ లేదు. అనుకొంటే పరిపాలన ఎందుకు చేయాలి ? ఇటువంటి వాళ్ల చేతుల్లో రాజ్యం వుంటే రైతాంగానికి ఒరిగేది మిటని నేను అడుగుతున్నాను. ఇకపోతే రైతాంగం జీవన్మరణ సమస్య గిట్టుబాటు ధరల సమస్య. దేశ ఆర్థిక ప్రగతికి ఒక మైలు రాయి లాంటి సమస్య. ఈ మౌలికమైన సమస్యను పరిష్కరించకుండా చిన్నకారు సన్నకారు రైతాంగం కోసం ఎస్. ఎఫ్. డి. ఏ. వంటి సంస్థలు ఎన్ని పెట్టినా, ఎన్ని ఉద్యోగావకాశాలు కల్పించినా, పై పైన 300, 400, 500 రూ. లు అప్పులుగా ఇచ్చినా, ఎన్ని బర్రెలు, గేదెలు ఇచ్చినా ప్రయోజనం శూన్యం. దానివల్ల సమస్యలు పరిష్కారం కావు రైతాంగంలో స్వయంచాలకమైన శక్తిని సెల్ఫ్—ఎంప్లాయిమెంట్ పొటేన్షియల్‌ను కలిపితే తప్ప లాభంలేదు. మౌలికమైన సమస్య వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఇవ్వండి. అప్పుడు రైతు తన పాలేరుకు రోజుకు 10, 15రూ. ల జీతం ఇవ్వగలుగుతాడు. ఎప్పుడైతే వారికి గిట్టుబాటు ధరలు లభింపజేస్తారో అప్పుడు వాళ్ళు సంవత్సరానికి 1500 కోట్లే కాదు, 3000 కోట్లు అయినా సమకూర్చడానికి అవకాశం వస్తుంది కాబట్టి ఆర్థిక విధానంలో అంతర్గతమైన మార్పు వస్తేనే ఈ దేశం బాగుపడుతుంది, వారి పరిస్థితిలో మార్పు వస్తుంది తప్ప ఏదో పై పై పనులుగా వాళ్లకు ఎద్దులు, గొర్రెలు ఇస్తామంటే సమస్య పరిష్కారం కాదు. రైతాంగానికి రావలసిన డబ్బు సంవత్సరానికి 1500 కోట్లు గుత్తపెట్టుబడిదారుల, మధ్య దళారుల చేతుల్లోకి పోతుంది. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో, ధరల విధానంలో మౌలికమైన మార్పులు రావాలి. అందుకే ఎగ్రికల్చర్ ప్రైస్ కమిషన్‌లో రైతు ప్రతినిధులు కూడా వుండవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. దాని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో కూడా మార్పు రావాలి. అన్ని రాష్ట్రాలలో వున్నటువంటి అన్ని రకాల పంటలు పండిస్తున్నటువంటి రైతు ప్రతినిధులూ శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయ ఖర్చులను అంచనా వేయగలిగితే ఆర్థిక శాస్త్రవేత్తలూ, రాజకీయ నాయకులూ—వీళ్ళందరూ కూడా అందులో ఉంటే తప్ప లాభం లేదు. ఇకపోతే మన రాష్ట్రంలోనూ ఒక వ్యవసాయ ధరల సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలోనే కాదు, ప్రతి రాష్ట్రంలోనూ వ్యవసాయ ధరల సంఘాలు ఏర్పాటు చేయవచ్చు. కేంద్రం యొక్క మార్గదర్శక సూత్రాల వెలుగుబాటలో, కేంద్రంలోని మాదిరిగానే ప్రత్యేకంగా వ్యవసాయోత్పత్తుల ఖర్చులను పరిశీలించి,

ధరలను నిర్ణయం చేయడానికి, ఒక్కడ కూడా కొనుగోలు చేయడానికి మనం
వ్యవసాయ ధరల సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఇది ఏర్పాటు చేయడమంటే
కేంద్రంలో రాష్ట్రాలు పోటీ పడటం అని కాదు. ఉభయులు సమన్వయం చేసు
1-50 p.m. కొనడానికి, స్వాతంత్ర్యత పరిరక్షించడానికి వ్యవసాయ ధరల సంఘాన్ని ఏర్పాటు
చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. గిట్టుబాటు ధరల విధానాన్ని అర్థం
చేసుకొని దానిని సాధించడానికి నిర్ణయాలు తీసుకోవడానికి దానిని ఏర్పాటు
చేయాలి ఎందువల్లనంటే మన ఆర్థిక విధానాన్ని చూస్తే కేంద్ర, రాష్ట్ర
ప్రభుత్వాలు ఇన్ని పంచవర్ష ప్రణాళికలు రూపొందించినా జరిగేది మనం
చూస్తున్నాం. ఇప్పుడు ఆరవ ప్రణాళిక ప్రారంభం కాబోతున్నా ప్రణాళికా
లక్ష్యాలేమిటో ఆ అంకెలు ఏమిటో తెలుసుకోలేని పరిస్థితిలో మనం ఈనాడు
వున్నాం. దానికి మౌలికమైన ఆర్థిక వనరులు లేవు. అందువల్ల మన ప్రణాళి
కలకు పెద్ద ఎత్తున ఖర్చు పెట్టగలిగే శక్తి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. వనరులు
లేవని అనడంకన్నా గిట్టుబాటు ధరల సిద్ధాంతాన్ని అంగీకరించి, వ్యవసాయోత్ప
త్తులకు సరైన గిట్టుబాటు ధరలు ఇచ్చినట్లయితే వనరులను తప్పకుండా సమకూర్చు
కోగలుగుతారు. అప్పుడు కావాలంటే గ్రామ సీమల్లో కూడా వనరులు సమ
కూర్చుకోవచ్చు. అందుకు భూస్వాములపై అదనంగా వారికి ఆదాయం వస్తే
ఇన్‌కం టాక్స్, లాండ్ టాక్స్ వంటివి వేయవచ్చు. గ్రామ సీమల్లోని సామన్య
రైతాంగం, తమ అవసరాలను తీర్చుకొనడానికి కావలసిన వస్తువులను కొనుగోలు
చేయగల శక్తి వుండగలుగుతారు గిట్టుబాటు ధరలు ఇచ్చినట్లయితే, అప్పుడు
పారిశ్రామికోత్పత్తుల కొనుగోలుకూడా పెరుగుతుంది గ్రామసీమల్లో వ్యవహార
సరళి, ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుంది, పరిశ్రమలకు కూడా లాభం వస్తుంది.
గ్రామాలు మూల కేంద్రాలు కాబట్టి ఇది అవసరం. రైతులకు రావలసిన డబ్బు
వాళ్లకు రాకుండా ఏ విధంగా పోతుందో ఒక ఉదహరణ చెపుతాను. సువిన్
ప్రత్తి గురించి మంత్రిగారు చాలా బాగా చెప్పారు. కాని అంగీకరించిన ధర
475 రూ. లు ప్రత్తిని కొనేవారు లేరు. ఇకపోతే వరలక్ష్మిగాని, ఈజాగాని
వుంది. ఈవేళ 3 క్వింటాళ్ల ప్రత్తిని పరిశ్రమలో పెట్టి దారం తయారు చేసి
బ్లీచింగ్ చేసి 5 వేల రూపాయల విలువగల గుడ్డను అమ్ముకొంటున్నారు. అంటే
మూడు క్వింటాళ్ల ప్రత్తితో 500 రూ.ల విలువగలిగిన గుడ్డ అమ్ముకొంటున్నారు
అంటే ఒక క్వింటాలు దూది ఆ 5 వేల రూపాయలలో సగం వాటా పారిశ్రామి
కవేత్తలది అయితే మిగతా సగం అంటే 2500 రూపాయలు రైతు పండించిన
ముడి సరకు విలువ అన్నమాట. ఆ విధంగా లెక్కవేస్తే 3 క్వింటాళ్ల ప్రత్తి
ఒక క్వింటాలు దూది అవుతుంది కాబట్టి 2400 రూ. లలో మూడవవంతు అంటే
800 రూపాయలు ఒక క్వింటాలుకు రావాలి. రైతుకు 800 రూపాయలకంటే
తక్కువ ఇస్తున్నారు అంటే రైతు పండించిన పంటను దోపిడి చేస్తున్నారన్నమాట
రైతు పడిన శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా మధ్యదళారులు ఎత్తుకు పోతు
న్నారన్న మాట ఇంతకంటే ఎక్స్‌ప్లాయిటేషన్ ఎక్కడైనా వుందా? పారిశ్రా
మిక వేత్తలకు మన దేశంలో వున్నంతగా రేట్ అఫ్ ప్రాఫిట్స్ ఇంకెక్కడాలేవు
5 పర్సెంటు 10 పర్సెంట్ వుండవచ్చు 25 పర్సెంట్ ప్రాఫిట్స్ వున్నట్లయితే

ఆ పారిశ్రామిక వేత్తలు కోటికి పడగలెత్తుతున్నారు. అటువంటిది మన పెట్టుబడి దారులకు సెంట్ పర్ సెంట్ ప్రాఫిట్ వుంది. ఒనపనార నుండి వస్తువులు తయారు చేసేవారుగాని, చెరుకునుండి బెల్లంతయారుచేసే వారుగాని, వడ్ల నుండి బియ్యం తయారుచేసేవారుగాని—ఈ పారిశ్రామిక వేత్తలు ఎవరైతే వున్నారో వాళ్లంతా రైతులపై ఆధారపడి, వాళ్ళు పండించే పంటలపై ఆధారపడి నూటికి నూరుపాళ్ళు లాభాలు సంపాదించుకొంటూ వీళ్లంతా రైతులను దోపిడీచేసే ఒక వర్గంగా తయారైనారు. వాళ్లపై పన్నులు వేయండి. వాళ్ల వద్ద వసూలు చేయండి. అవసరమైతే ఈ మధ్య దళారులను తొలగించి ప్రభుత్వమే ఎగుమతులు, ప్రాసెసింగ్ మొదలైనవి ప్రభుత్వమే చేస్తే మధ్యదళారులకు కోట్లాది డబ్బు పోకుండా ప్రభుత్వానికే వస్తుంది కదా ? అయితే ఇప్పుడు ఇవన్నీ అయ్యేవి కావు, ఈ ప్రభుత్వం చేసేది కాదు. మంత్రులు అంటారు. నేను వారికంటే ముందే అంగీకరిస్తాను. ఎందుకొరకు పెట్టుబడిదారీ వర్గంతో గుత్త పెట్టుబడిదారులతో, అసలు ఈ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ క్రింద నుంచి పై వరకు యిట్లా తయారై కూర్చున్నది? సామ్రాజ్య వాదుల కాలం, భూస్వామ్య వాదుల కాలానికి మౌలికమైన మార్పులు, వ్యవస్థాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ఈ ప్రభుత్వం తయారుగా లేదు. ఆ మార్పు ఈ ప్రభుత్వంతో ఆశించకున్నాను. ఈ శాసనసభ ద్వారా ఆశిస్తున్నాను. శాసనసభలో వున్న వేలాది మిత్రులు, వారి తెలివితేటలు, వారి విజ్ఞత ప్రభుత్వానికి అర్థం కావలసిన సమస్య వున్నది. సమస్య యొక్క లోటుపాటులు ఈ విధంగా ఉన్నాయి. వాటిని పరిష్కారం చేసుకోడానికి రాష్ట్రప్రభుత్వం గాని, కేంద్రప్రభుత్వం గాని అది ఇవ్వాళ కాకపోతే రేపు అయినా పరిష్కార మార్గం చేసుకోవడం తప్ప మరొకటి లేదు. ఈ విధంగా నిలువు దోపిడి చేయబడుతున్న వ్యవసాయరంగానికి మూలకారణం గిట్టుబాటు ధరలు యివ్వకపోవడం. దారిద్ర్యం పెరిగిపోవడం, దరిద్రుల యొక్క శాతం పెరిగిపోవడానికి పారిశ్రామికాభివృద్ధి మందకొడిగా సాగడానికి పారిశ్రామిక వస్తువులు కొనకుండా నిలవ వుండడానికి, అన్ని దౌష్ట్యాలకు మూలకారణం గ్రామీణ వ్యవసాయ వస్తువుల కొనుగోలు తగ్గిపోవడం. దానిని తొలగించడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. అందుకు ఎంతముందుకు వస్తే అంత మంచిది. ప్రభుత్వం ఈ విషయంలో సాచివేత వేయకుండా—ఇవ్వాళే తేల్చుకుంటామని కాదు. ఈ సమస్య మీద వెలుతురు ప్రసారం చేసి దేశం అంతా వ్యవసాయ సరుకులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని ఇంకా అవిషయం హైలైట్ చేసి దేశమంతా ఈ విధంగా వ్యవసాయ వస్తువులకు గిట్టుబాటు ధరలు వచ్చేటట్లు చేయాలని కోరుతూ ఈ తీర్మానం ప్రవేశ పెట్టాము. దీనికి రాజకీయాలతో సంబంధం లేదు కాబట్టి సామాన్యమైన ఈ తీర్మానాన్ని పాస్ చేసి పంపాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, కామ్రేడ్ రాజేశ్వరరావుగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని మేము పూర్తిగా బలపరుస్తున్నాము. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మనవి చేయవలసి వున్నది. మన రాజ్యాంగ చట్టంలో వ్యవసాయం స్టేట్ లిస్ట్‌లో వున్నది, అదే సమయంలో ప్రైస్ కంట్రోల్ కంకరెంట్

I

లిస్ట్ వున్నది. వ్యవసాయానికి సంబంధించిన Food stuffs-Catile feed, raw cotton whether ginned or unginned, cotton seed, tobbocco, etc. ఇట్లా పెట్టారు. ధరలు నిర్ణయించే విషయం కేవలం కేంద్రప్రభుత్వానికి సంబంధించిన ఒక అంశం మాత్రమే కాదు. ఇది రాష్ట్రప్రభుత్వం మీద కూడ సమాన బాధ్యత వున్నది. అందుకని సెంటర్ స్టేట్ రిలేషన్స్‌ను చూసుకొన్నప్పుడు యిక్కడున్నటువంటి మంత్రివర్గం ఆలోచించవలసి వున్నది. పార్టీ దృష్టితో కాదు. పార్టీగనే మీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికి వివిధ రాష్ట్రాలు సమాన హోదాలో అక్కడ ఒక ఫెడరేషన్‌లో ఉన్నాయి, మన వ్యవసాయంలో వ్యవసాయక ఉత్పత్తులకు అవసరమైన ధరలు నిర్ణయించడంలో కేంద్రానికి ఎంత పాత్ర వున్నదో రాష్ట్రానికి అంత పాత్ర వున్నది. దుర దృష్టవశాత్తు మన రాష్ట్రప్రభుత్వం మొద్దబ్బాయి మాదిరిగా తయారై ఢిల్లీలో వారు ఏమి చెపితే అదే కిం అనే పద్దతికి వెళ్లి కేంద్రప్రభుత్వం ఏదిచెపితే అది చేయవలసిందే తప్ప మరొకటి కాదు. మీ పార్టి డిసిప్లిన్, మీ నాయకుల గౌరవాన్ని కాపాడుకుంటూ రాష్ట్రపరిస్థితులను పరిష్కరించుకోవలసిన బాధ్యత రాష్ట్రానికి వున్నది. అధికారాలను వినియోగించండి అని మనవి చేస్తున్నాను ఈ నాడు మన వ్యవసాయవస్తువుల మీద ధరలను నిర్ణయించే అధికారమును రాష్ట్రప్రభుత్వం ఏ మాత్రం ఉపయోగించడం లేదు. పూర్తిగా. కేంద్రప్రభుత్వ యొక్క దయాదాక్షిణ్యాలకు వదలిపెట్టడం జరుగుతున్నది. కేంద్రం చేస్తున్న పని ఏమిటి? అక్కడ కూడ రెండు రకాలు వున్నాయి, కొన్ని రాష్ట్రాలకు ఒక తీరు, కొన్ని రాష్ట్రాలకు ఒక తీరు ఉండడం, చక్కెర తీసుకోండి జొన్నలు తీసుకోండి ఏదైన సరే కేంద్రంలో ఎవరికి పలుకుబడి ఉంటే ఎవరు కొద్దిగా నోరు తెరుచుకొని అరవగలిగితే, ఎవరు ఎన్నికలలో క్రింద మీద చేయగలము అని బెదరిస్తే వారికి సదుపాయం వున్నది. అది కూడ గిట్టుబాటు ధర అనడం లేదు, వ్యవసాయంలో పండుతున్న సరుకులకు, పరిశ్రమలలో తయారు అవుతున్న సరుకులకు ఈ రెండింటికి ధరలు నిర్ణయించడానికి ఒకటే సూత్రం ఉండాలి పరిశ్రమలలో బట్టలకు గాని, ఉక్కు ఇంకా ఏ సరుకు అయినా ఉత్పత్తి చేసేముందు కిలోకు ఇంత అని, బట్టలు అయితే గజానికి యింత అని ధర నిర్ణయిస్తారు. ఆ నిర్ణయించిన ధర పెరగడమేగాని తగ్గినట్లు చూడడం లేదు. ఏ సరుకుకు నిర్ణయించన ధర అయినా పెరుగుతూ వచ్చినది గాని తరగడం జరగలేదు. వ్యవసాయానికి విత్తనం వేయక ముందు క్వింటాల్‌కు ఫలాని సరుకు యింత అని వేరుశెనగ యింత, ఆముదము యింత అని నిర్ణయం జరిగిందా? దానికి ఆ సూత్ర ఏమిటి? దీనికి ఈ సూత్రం ఏమిటి? అగ్రికల్చర్ ప్రైస్ కమీషన్ వారు సామాన్య రైతాంగం చేతులలో నుంచి పంటలు వెళ్ళిపోయిన తరువాత షాహుకారు దగ్గర నిలవ ఉన్న తరువాత భూస్వాములు నిలువ చేసుకోగలిగిన వారు చేసుకొన్న తరువాత అప్పుడు వారు నిర్ణయించిన ధరలు అమలులోకి వస్తాయి అవి కూడా పక్షపాతంతో కూడి ఉన్నాయి. అవి కూడా ఏ విధంగా ఉన్నాయో కామ్రేడ్ రాజేశ్వరరావు గారు సోదాహరణంగా ఉదహరించారు ఈ నాడు మన భారత దేశంలో గుత్త పెట్టుబడి దారుల చేతులలో ఈ ప్రభుత్వ

నడుస్తున్నది. ఈ పెట్టుబడి దారులు వ్యవసాయాన్ని నష్టపరిచి తమ పరిశ్రమలు పెంచుకుంటున్నారు. వ్యవసాయానికి కూడా పరిశ్రమలతో పాటు విలువ యిచ్చేటట్టయితే దాని లాభాలు కూడా శత కోట్ల లోపల కాకపోయినా కోట్లలో నైనా ఉండేది. వ్యవసాయ సంపదను తెచ్చుకొని గుత్త పెట్టుబడిదార్లు బలపడుతున్నారు. ఈ సమయంలో మరికొన్ని విషయాలు గమనించవలసి ఉంటుంది. వ్యవసాయానికి ఈ రోజున గిట్టుబాటు ధరలు అన్నప్పుడు దేనిని ప్రాతిపదికగా చేసుకొని గిట్టుబాటు ధర నిర్ణయించాలి. కార్మికులకు కనీస వేతనాలు అంటున్నాము. ఏ ప్రాతిపదిక పైన చేసుకుంటున్నారు? అతనికి రెండుపూటల భోజనం; మామూలు కూరగాయలతో తినడానికి రెండు పూటల భోజనం, కట్టుకోడానికి సంవత్సరానికి అవసరమైన గుడ్డలు అతనిపై ఆధారపడిన పిల్లలు, ముసలివారికి-మొత్తం రు. 500 కావాలి. రు. 300 వారు యిస్తున్నారు. దానిని కూడా ప్రైస్ యిండెక్స్ ననుసరించి పెరుగుతూ ఉండేటటువంటి ప్రతి పాయింట్‌కు నిష్పత్తిలో పెంచుకుటూ పోతున్నారు. గ్రామసీమలలో అదే నిర్ణయించండి. ఈనాడు ఐదు ఎకరాలు మాగాణి, 10 ఎకరాలు మెట్ట కలిగిన ఒక రైతు యిక్కడ మామూలుగా ఒక ప్యూన్ సంపాదించే జీతంలో సగం కూడా అతనికి రావడం లేదు. ఇది వాస్తవం. 10 ఎకరాలు మాగాణి, 20 ఎకరాల మెట్ట ఉన్నటువంటి రైతు, మామూలుగా సెక్రెటేరియట్‌లో ప్యూన్ సంపాదించుకొనే ఆదాయాన్ని సంపాదించుకోవడంలేదు. అది పల్లెటూరు కనుక కారులు వాహనాలు అవసరం లేదు. సినిమాలు అవసరం లేదు. లోకల్‌గా కాళ్ళతో తిరిగేది కనుక కార్లకు బస్సులకు అవసరం ఉండదు.

Chairman:—You can continue on the next non-official day. The House now stands adjourned till 9.00 a.m. on Monday, the 9th March, 1981. 2-00 p.m.

(The House, then adjourned to meet again at 9.00 a.m. on Monday, the 9th March, 1981).